

రాజశేఖర చరిత్రము
రూ॥ 180/-
పేజీలు: 190
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★


మీడియాపై భౌతిక దాడులు పత్రికా స్వేచ్ఛకు భంగం

భారతీయ నర్సును ఉరిశిక్ష నుంచి కాపాడేందుకు సాధ్యమైనంత చేస్తున్నాం

లోపలి పేజీల్లో

నేడు శుక్లా బృందం భూమికి రాక


సంపుటి 08, సంచిక: 225 | మంగళవారం | 15-07-2025 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదం

# చర్చిద్దాం రండి

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పిలుపు

**ఈనెల 16న ఢిల్లీలో కేంద్రమంత్రి సిఆర్ పాటిల్ ఆధ్వర్యంలో సమావేశం**




ప్రజాపక్షం/హైదరాబాద్

ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి నెల కొన్న వివాదాల నేపథ్యంలో కేంద్ర జల శక్తి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 16 వతేదీన ఢిల్లీలో జలశక్తి శాఖ మంత్రి సిఆర్.పాటిల్ నేతృత్వంలో నిర్వహించనున్న సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తూ సోమవారం సర్కులర్‌ను జారీ చేసింది. కృష్ణా , గోదావరి నదీ జలాలను ఆంధ్రప్రదేశ్ నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంపిలు, ఎంఎల్‌సిలు, ఎంఎల్‌లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లకు రెండు దఫాలుగా పవర్ ఫాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించింది. ప్రధానంగా బెసిన్ కాని బెసిన్‌కు పోలవరం ద్వారా బనకచర్లకు నీటి తరలింపునకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు, కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకం చేసేందుకు సమావేశాలను నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర పర్యావరణ శాఖ బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమంటూ ఈ ప్రతిపాదనలను వెనక్కి పంపింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా , గోదావరి

తరువాయి 2లో

## న్యాయమైన వాటా సాధించడమే లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం
- తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని కేంద్ర సర్కార్‌ను కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం
- సిఎం సూచన మేరకు కేంద్ర జలవనరుల శాఖకు మంత్రి ఉత్తమ్ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్



కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులతో పాటు ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నారు. కృష్ణాతో పాటు గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటంతో పాటు, ఇంతకాలం జరిగిన అన్యాయానికి శాశ్వతమైన పరిష్కారాలను సాధించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచనల మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్ కు సోమవారం లేఖ రాశారు.అదేవిధంగా ఈనెల 16న ఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రితో సమావేశమై తెలంగాణ నీటి

తరువాయి 2లో




# రేషన్ కార్డు.. పేదవాడి ఆత్మగౌరవం

**గుర్తింపు, ఆకలి తీర్చే ఆయుధం**

- బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచనే రాలే
- గత పాలకులు ఊళ్లల్లో బెల్టు షాపులు తెరిస్తే...మేము రేషన్ దుకాణాలు తెరుస్తున్నాం
- పదేళ్ళ పాలనలో తుంగతుర్తికి గోదావరి నీళ్లు ఎందుకు తేలేదు?
- ప్రజాపభుత్వంలో దేవాదుల ద్వారా సాగునీరు అందిస్తాం
- 'నూతన రేషన్‌కార్డుల పంపిణీ'లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి

రేషన్ కార్డు పేదవాడి ఆత్మ గౌరవం... గుర్తింపు... ఆకలి తీర్చే ఆయుధమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సోమవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బిఆర్‌ఎస్ నేతలు పదేళ్ళ పాలనలో పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎన్నడు రాలేదన్నారు. ఊర్లలో వారు బెల్టు షాపులను తెరిస్తే మా ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాలు తెరిచి నూతనంగా 5.61లక్షల కార్డులు ఇచ్చి 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తుంటే దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్నారని అన్నారు. ఆ నాడు వ్యవసాయం దండగ అని వారు అంటే తాము అధికారంలో వచ్చిన తరువాత పండుగలా చేసి చూపించామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి

తరువాయి 2లో



### తుంగతుర్తికి దేవాదుల నీరు

'తమకు అవకాశం ఇస్తే మూడు రోజుల్లో తుంగతుర్తికి గోదావరి జలాలు తెస్తామని చెబుతున్న బిఆర్‌ఎస్ నేతలు పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదు. పదేళ్ళ బిఆర్‌ఎస్ పాలనలో దేవాదుల ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను ఎందుకు ఇవ్వలేదు. మా ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకవచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుంది.'

– ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లుకు, ఆర్డినెన్స్‌కు సంబంధం లేదు

- బిసి రిజర్వేషన్ బిల్లుపై బిజెపి నేతలు న్యాయపరమైన చిక్కులు తెచ్చే యత్నం
- శాసనసభ సమావేశాలు జరగనప్పుడు ఆర్డినెన్స్ తెచ్చే హక్కు ప్రభుత్వాలకు ఉంది
- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/హైదరాబాద్



శాసనసభ సమావేశాలు జరగనప్పుడు ప్రజా ఆర్డినెన్స్ తెచ్చే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసి బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ఎలా తెస్తుందని బిజెపి ఇబిసి నేషనల్ చైర్మన్ లక్ష్మణ్ ఆరోపణలపై గాంధీభవన్‌లో సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో స్పందించారు. రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లుకు, ఆర్డినెన్స్‌కు సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేస్తున్నామని తెలిపారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లు ఢిల్లీలో దోస్తీ

తరువాయి 2లో

## కృష్ణా జలాలను వినియోగించుకుందాం



- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం :డిసిఎం భట్టి విక్రమార్క
- సాగర్ ఎడమ కాలువ రెండవ జోన్‌కు నీటిని విడుదల చేసిన మంత్రులు భట్టి, పొంగులేటి

ప్రజాపక్షం/ ఖమ్మం

కృష్ణా జలాలను ఒడిసిపట్టి సక్రమంగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాలను పూర్తి స్థాయిలో వినియోగించుకునే లక్ష్యంతో కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. సోమవారం పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి సాగర్ ఎడమ కాలువ రెండవ జోన్‌కు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి సాగు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ సాగు నీటితోనే వ్యవసాయ

తరువాయి 2లో



## అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

- పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే
- ప్రశ్నించినందుకే మావోయిస్టులను చంపుతారా?
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి

దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారని, అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టు లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని సందర్భంగా కేటీకే ఫైవ్ ఇంక్లైన్ ఆర్చి నుండి జయశంకర్ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బహిరంగ సభలో సాంబశివరావు మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో అత్యంత పెద్ద పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటారని, ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, నాడు నేడు ఎప్పటికీ పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆకలి కోసం దొంగతనాలు చేసే వాడు దొంగ కాదని చట్టపరిధిలో రూ.వేల కోట్లు కొల్లగొట్టే వారు నిజమైన దొంగలు ఇతర పార్టీలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి ప్రైవేట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. దోపిడిని ప్రశ్నించేవాడు కమ్యూనిస్టులైన

తరువాయి 12లో



## ఆగస్టులో అసెంబ్లీ సమావేశాలు

**అసెంబ్లీ ప్రాంగణంలో శాసనమండలి పునర్నిర్మాణం**

- ఆగస్టు 15లోపు పనులు పూర్తి చేయాలి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశం
- అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో కలిసి పనుల పరిశీలన


ప్రజాపక్షం/హైదరాబాద్

శాసనసభ ప్రాంగణంలో శాసనమండలి పునర్నిర్మాణ పనులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

తరువాయి 12లో

## పౌరులు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ విలువ తెలుసుకోవాలి

- స్వీయ నియంత్రణ పాటించాలి
- సుప్రీంకోర్టు సూచన



**న్యూఢిల్లీ :** సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను నియంత్రించడానికి మార్గదర్శకాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో పౌరులు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువను తెలుసుకోవాలని, స్వీయ నియంత్రణను పాటించాలని సుప్రీం కోర్టు సూచించింది. వజహత్‌ఖాన్ అనే ఒకే వ్యక్తి పశ్చిమబెంగాల్ సహా అనేక రాష్ట్రాలలో ఎఫ్‌ఐఆర్ నమోదైన కేసులో పిటిషన్ విచారణను సోమవారం న్యాయమూర్తులు జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ కెవి.విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం చేపట్టిన సందర్భంగా ఈ సూచనలు చేసింది.జూన్ 23న సుప్రీం కోర్టు అతనికి జులై 14వరకూ బలవంతపు చర్యల నుండి మధ్యంతర రక్షణ కల్పించింది.అయితే వజహత్ ఖాన్ మరో సోషల్ మీడియా ప్రభావశీలి షర్మిష్ఠ పనోలీ ఒక వీడియోలో మతపరమైన వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తూ ఓక ఫిర్యాదు దాఖలు చేశారు. అదేతరహా పోస్టులకు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకూడదని అతని న్యాయవాది కోర్టులో చెప్పారు. 'పౌరులు ప్రాథమిక హక్కు అయిన వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువను తెలుసుకోవాలి. ఉల్లంఘనల విషయంలో రాష్ట్రం జోక్యం చేసుకోవచ్చు. ఎవ్వరూ రాష్ట్రం జోక్యం చేసుకోవాలని కోరుకోరు'

తరువాయి 12లో

## మహిళా డాక్టర్ ఆత్మహత్య

- దంపతుల మధ్య రీల్స్ చిచ్చు
- భర్త తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని మనస్తాపంతో బలవన్మరణం
- హనుమకొండ జిల్లాలో విషాద ఘటన



ప్రజాపక్షం/హనుమకొండ

ఇద్దరు యువ డాక్టర్ దంపతుల మధ్య సోషల్ మీడియాలో రీల్స్ చేసే అమ్మాయి ప్రవేశించడంతో తనను నిర్లక్ష్యం చేస్తున్నాడని దంపతులలో మహిళా డాక్టర్ ఆత్మహత్యకు పాల్పడింది. హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో సోమవారం ఈ విషాద ఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే నగరంలోని వేర్వేరు ప్రైవేటు ఆసుపత్రులలో యువ దంపతులైన వైద్యులు డాక్టర్ సృజన్, డాక్టర్ ప్రత్యూష పనిచేస్తున్నారు.వారికి ఇద్దరు పాపలు కూడా జన్మించారు. ఈ క్రమంలో ఇటీవల బుట్టబొమ్మ అనే ఐడితో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేసే అమ్మాయి డాక్టర్ సృజన్ పనిచేస్తున్న మెడికవర్ హాస్పిటల్ ప్రమోషన్ కోసం రాగా ఆ అమ్మాయితో డాక్టర్ ప్రేమాయణం మొదలు పెట్టాడు. డాక్టర్ సృజన్ వ్యవహార శైలి గురించిన సమాచారం

తరువాయి 12లో

## వివాదాలు.. ఘర్షణలు వద్దు

- తొమ్మిదినెలల ద్వైపాక్షిక సంబంధాల్లో మంచి ప్రగతి
- కీలక ఖనిజాల ఎగుమతుల్లో నిర్బంధాలు తొలగించాలి
- చైనా పర్యటనలో వాంగ్‌యీతో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్




**బీజింగ్ :** వాణిజ్యంలో పరిమితులతో కూడిన నిర్బంధ చర్యలను తొలగించాల్సిన అవసరం ఉందని చైనా పర్యటనలో ఉన్న విదేశాంగమంత్రి డా. జైశంకర్ అన్నారు. చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో సోమవారం నాడు చర్చలు ప్రారంభిస్తూ, పైవిధంగా పేర్కొన్నారు. గడచిన తొమ్మిది నెలలుగా భారత్–చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాల సాధారణీకరణలో మంచి ప్రగతి సాధించిన తర్వాత ఇక వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న ఇతర సమస్యలను పరిష్కరించే మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని చైనా మంత్రి వాంగ్ యీకి జైశంకర్ తన తొలిపలుకుల్లో చెప్పారు. రెండు దేశాలమధ్యా విభేదాలు వివాదాలుగా మారకూడదని, వ్యాపార వాణిజ్యాలలో పోటీ అనేది సంఘర్షణగా మారకూడదని స్పష్టం చేశారు. ఇరుగు పొరుగు సంబంధాలలో అభివృద్ధి కేంద్రంగా సానుకూల మార్గంలో ప్రయాణిద్దామని చెప్పారు. అదేవిధంగా కీలకమైన ఖనిజ వనరుల ఎగుమతులను చైనా ఆపేయడాన్ని కూడా స్పష్టంగా తెలిసేవిధంగా జైశంకర్ ప్రధానంగా ప్రస్తావించారు. ఈ విషయంలో నిర్బంధాలు, పరిమితులను అమలుచేసే

తరువాయి 12లో

## కొత్త చీఫ్ జస్టిస్ ఎ.కె. సింగ్


రాష్ట్రపతి ఆమోదముద్ర

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఎకె సింగ్) నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ గెజిట్‌ను సోమవారం పబ్లిష్ చేసింది. సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం జస్టిస్ ఎకె సింగ్‌ను తెలంగాణ హైకోర్టు సిజెగా బదిలీ చేయాలన్న సిఫార్సులను కేంద్రం సమ్మతించి

తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## ఇండోనేసియాలో భూకంపం

**జకర్తా :** ఇండోనేసియాలో సోమవారంనాడు ఉదయం 11.20 గం టలకు తీవ్ర భూకంపం సంభవించింది. పెద్దసంఖ్యలో ఎవరూ గా యపడినట్లు నివేదికలు అందలేదు. ఐతే దీనివల్ల సముద్రంలో సునామీ ప్రమాదం ఏమీ లేదని భూభౌతిక శాస్త్రవేత్తలు చెప్పారు. ఇండోనేసియా తూర్పు మలుకు రాష్ట్రంలోని తయలీకు పశ్చిమంగా 177 కి.మీ దూరంలో 80 కి.మీ లోతున భూకంపం సంభవించిన కేంద్రాన్ని గుర్తించినట్లు అమెరికా జియ లాజికల్ సర్వే, పసిఫిక్ సునామీ వార్నింగ్ కేంద్రాలు తెలియజేశాయి. ఈస్టర్న్ ఇండోనేసియాలోని తనింబార్ ఐలాండ్స్‌లో ఈ భూకంపం సంభ వించింది. రిచ్టర్ స్కేలుపై 6.9 భూకంప తీవ్రత నమోదైంది. నిజానికి ఇది చాలా తీవ్రమైన భూకంపం. ఇంకా భూమి లోతుల్లో 110 లేదా 200 కి.మీ లోతున కూడా భూకంపాలు సంభవిస్తూ ఉంటాయి. కానీ తక్కువ ఎత్తులో సంభవించే షా లో ప్రకంపనలు అత్యంత ప్రమాదకరమైనవని, ఈ ప్రకంపనలు భూమి ఉపరితలంపైకి విపరీతమైన శక్తిని విడుదల చేస్తాయని, ఈ శక్తి ప్రభావం వల్ల ఇళ్ళు, బలమైన నిర్మాణాలు ధ్వంసమయ్యే అవకా శాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెప్పారు. ఈ దేశం 120కి పైగా క్రియాశీల వాల్కనో లావాదేవీల కార్యకలాపాలకు నిలయంగా ఉంది.

## దక్షిణ సిరియా ఘర్షణల్లో 30 మంది మృతి

**డమాస్కస్:** దక్షిణ సిరియాలో రెండు తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో 30 మంది మరణిం చారు. సువైదా రాష్ట్రంలో సున్నీ బెడౌయిన్ గిరిజన తెగ యోధులకు, ద్రూజ్ మిలిషి యాకు మధ్య ఘర్షణ చెలరేగిందని సిరియా దేశీయాంగమంత్రి తెలియజేశారు. ద్రూజ్ వ్యాపారిని డమాస్కస్ జాతీయ రహదారిపై కిడ్నాప్ చేసిన రెండు రోజుల తర్వాత ఈ ఘర్షణ చెలరేగింది. పరిస్థితిని చక్కదిద్దేం దుకు, శాంతిని కాపాడేందుకు సైన్యాలను ఆ ప్రాంతానికి తరలించినట్లు హోంమంత్రి చెప్పారు. గతేడాది డిసెంబరులో ఇస్లామిస్ట్ తిరుగుబాటుదారులు సిరియాలో అల్ బషీర్ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత జరిగిన మొట్టమొదటి అతిపెద్ద అంతర్గత సంఘర్షణ ఇదే. దీనిని అత్యంత ప్రమాదకరమైన పరిణా మంగా హోం మంత్రిత్వశాఖ పేర్కొంది. ముస్లింమతంలోని షియా వర్గంలో పురాతన మూలాలు గల విభిన్న సంస్కృతులు, సంప్ర దాయాలను పాటించే అనేక తెగలు సిరి యాలో ఉన్నాయి. ఈ ఏడాది మే నెలలో కూడా డమాస్కస్ సమీపంలో ద్రూజ్ మైనా రిటీ మతస్థులకు, ఇస్లామిస్ట్ తెగల గ్రూపు లకు, భద్రతా బలగాలకుమధ్య తీవ్ర హింసా త్మక ఘర్షణ చెలరేగింది. ద్రూజ్ తెగల ప్రజ లను కాపాడేందుకు తాము దాడులు చేశా మని ఇజ్రాయెల్ కూడా ప్రకటించింది.

# పగలు తియ్యని మాటలు రాత్రిళ్ళు బాంబు దాడులు

## పుతిన్‌పై ట్రంప్ విమర్శలు
### ఉక్రేన్‌కు అత్యాధునిక ఆయుధాలు పంపుతాం





**వాషింగ్టన్ :** రష్యా అధ్యక్షుడు పుతిన్ పగటిపూట తియ్య ని మాటలు మాట్లాడతారని, రాత్రిపూట మాత్రం ఉక్రే న్‌పై బాంబుదాడులతో, క్షిపణి దాడులతో విరుచుకుప డుతూ ఉంటారని ట్రంప్ తాజాగా తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ క్రమంగా ఉక్రేన్‌కు మద్దతు ఇచ్చే ప్రకటనలు చేస్తు న్నారు. రష్యాకు వ్యతిరేకంగా భారీ సుంకాలను ట్రంప్ విధి స్తారన్న వార్తలు వచ్చాయి. దాదాపు 500 శాతం మేరకు సుంకాలు వేస్తారన్న వార్తల్లో నిజానిజాలు తేలాలంటే ట్రంప్ నుండి మరో ప్రకటన రావాల్సి ఉంది. నాటో సెక్ర టరీ జనరల్ మార్క్ రట్టేతో సమావేశం తర్వాత ఉక్రేన్‌పై ఆయన ఒక ప్రధాన ప్రకటన చేస్తారన్నది ఇప్పుడు చర్చనీ యాంశం. ఉక్రేన్–రష్యా మధ్య యుద్ధాన్ని ఆపేందుకు మొన్న మొన్న టివరకూ జరిగిన ప్రయత్నాల గురించి ట్రంప్ పూర్తిగా మాట్లాడటం మానేశారు. ఉక్రేన్‌కు పేట్రియాటిక్ గగనతల రక్షణ వ్యవస్థలను సరఫరా చేస్తామని ప్రకటించినప్పటి నుండీ ట్రంప్ వైఖరిలో పూర్తిగా మార్పు వచ్చింది. ఉక్రేన్‌కు అత్యాధునిక ఆయుధాలు పంపుతామని ట్రంప్ చెప్పారు. ఈ ఆయుధాలను ఊరికే పంపడంలేదని, తాము వ్యాపారం చేస్తున్నామని, ఈ ఆయుధాలు పంపినందుకు యూరోపి యన్ యూనియన్ నాటోకి నూరుశాతం డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు.పుతిన్‌పై ట్రంప్ విమర్శలకు ముందుగా ఉక్రేన్ అధ్యక్షుడు జెలె న్స్కీ ఒక ప్రకటన చేస్తూ, అమెరికా దౌత్యవేత్త కెత్ కెల్లాగ్‌తో కీవ్‌లో జరిపిన చర్చలు ఎంతో ఫల వంతమయ్యాయని పేర్కొన్నారు. ఉక్రేన్‌కు అత్యాధునిక ఆయుధాలు సరఫరా చేస్తారన్న అమెరికా ప్రకటనకు లాంఛనంగా హర్షం ప్రకటించారు. ఉక్రేన్‌కు అమెరికా అన్ని రకాల ఆయుధాల సరఫరాలను పెంటగాన్ నిలిపివే సిందని ఈనెల రెండో తేదీన న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రక టించింది. కానీ ఆ మరునాడే ఆయుధ సరఫరా కొనసాగి స్తామని ట్రంప్ ప్రకటించారు. ఇటీవలి నెలరోజులుగా ఉక్రేన్‌పై రష్యా చాలా ఉధృతంగా యుద్ధం చేస్తోంది. వందలాది డ్రోన్లు, క్షిపణి దాడులు చేస్తున్నది. కాల్పుల విరమణ చర్చలను పుతిన్ తిరస్కరించారు. ఒక వైపు ఉక్రేన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ,శాంతి ప్రయ త్నాలు చేయడాన్ని పుతిన్ మొదటినుండీ తప్పుపడుతు న్నారు. రెండు దేశాలమధ్య యుద్ధం చెలరేగడానికిగల మూల కారణాలను పరిష్కరించడానికి వీలుగా చర్చలు జర గాలని, అప్పుడే జెలెన్స్కీతో ముఖాముఖీ చర్చలకు సుము ఖంగా ఉంటానని ప్రకటించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. జెలెన్స్కీని ట్రంప్ తప్పుపట్టడం మానేశారు. మరిన్ని ఆయుధాలిస్తామని ప్రకటించారు. పేట్రియాట్ గగనతల రక్షణవ్యవస్థల సరఫరా ద్వారా ఉక్రేన్ అత్యర్థనకు అండగా ఉంటామని ట్రంప్ ప్రకటించినప్పటినుండీ పుతిన్– ట్రంప్ మధ్య టెలిఫోన్ సంభాషణల ప్రస్తావన ఆగిపోయింది.

**ఉక్రేన్ కిరాయి సైనికులను బంధించిన రష్యా స్పాట్స్ దళాలు**

ఉక్రేన్–రష్యా మధ్య 97 చోట్ల భీకర పోరు జరిగిందని సోమవారంనాడు వార్తలు వెలువడ్డాయి. ఈ విషయాన్ని ఉక్రేన్ కూడా ధ్రువీకరించింది. ఉక్రేన్‌కు పేట్రియాట్ వ్యవ స్థను సరఫరా చేస్తామని ట్రంప్ ప్రకటన వచ్చిన తర్వాత రెండు పేట్రియాట్ రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసినట్లు రష్యారక్షణ వర్గాల నుండి ఒక ప్రకటన వెలువడింది. దొనె ట్స్క్‌లో రెండు ప్రాంతాలను రష్యా స్వాధీనం చేసుకుంది. ఒక రాడార్ స్టేషన్‌ను కూడా రష్యా దళాలు ధ్వంసం చేశాయి. ముందురోజు ఆదివారం ఉదయం నికోలాయెవ్‌కా ప్రాంతాన్ని రష్యా దళాలు విముక్తి చేశాయి. కాగా దొనెట్స్క్ రిపబ్లిక్ ప్రాంతంలోని కర్లా మార్క్స్ సెటిల్‌మెంట్ స్థావ రంకోసం జరుగుతున్న పోరాటంలో విదేశీ కిరాయి సైనిక లను బంధించినట్లు రష్యా స్పాట్స్ బెటాలియన్ గ్రూపు ప్రక టించింది. కాన్సాంటనోవ్కా, వెలికాయా నోవోస్యోల్కా ప్రాంతాలలో ముందుకు వెళుతున్న రష్యా దళాలు క్రాస్నో ర్మీస్క్ నగర సమీపానికి చేరుకున్నాయని రష్యా సైనిక వర్గాలు తెలిపాయి.



## ఇమ్రాన్‌ఖాన్ విడుదల కోసం దేశవ్యాప్త ఉద్యమానికి పిటిఐ ప్రణాళిక

**ఇస్లామాబాద్ :** పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ జైలుకు వెళ్ళి వచ్చే ఆగస్టు ఐదో తేదీ నాటికి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భం గా ఆయనను విడుదల చేసేందుకు పిటిఐ పార్టీ దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టేందుకు ప్రణాళిక చేస్తున్నది. కానీ ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేసేం దుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలను ప్రారంభించింది. గత ఏడాది పిటిఐ పార్టీ అనేక ఉద్యమాలు చేసింది. కానీ ప్రభుత్వం ఈ ఉద్యమాలను తీవ్రంగా అణిచివేసింది.ఖైబర్‌పఖ్తూన్ఖ్వా రాష్ట్ర ముఖ్యమంత్రి అలీ అమీన్ గండాపూర్, ఇతర నాయకులు లాహోర్ వెళ్ళి పిటిఐ పార్టీతో చర్చలు జరపాలని ప్రభుత్వ వ్యవస్థలను కోరారు. గండాపూర్ పాక్‌సైన్యంతో మాట్లాడుతూ, వ్యవస్థాగ తంగా పిటిఐ పార్టీ తన తప్పులు సరిదిద్దుకుని ముందుకు వెళ్ళేందుకు సిద్ధంగా ఉందని, అదేసమయంలో ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు. తన భార్యకూడా జైలులో ఉన్నప్పటికీ ఇమ్రాన్‌ఖాన్ దేశ ప్రయోజ నాలు ఆశించి ప్రభుత్వంతో చర్చలకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. 190 మిలియన్ డాలర్ల అవినీతి కేసులో అడియాలా జైలులో ఇమ్రాన్‌ఖాన్ శిక్ష అనుభవిస్తున్నారు. 2023 మే నెలలో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులు కూడా ఇంకా విచారణ లేకుండా ఆయనపై పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రధానమంత్రి సలహాదారు రాణా సనావుల్లా సోమవారం ఒక ప్రక టన చేస్తూ దేశాన్ని బలహీనపరచి అస్థిరత్వానికి గురిచేసేందుకే పిటిఐ పార్టీ నిరసన ప్రదర్శనకు ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు.

## దక్షిణాఫ్రికా పోలీసు మంత్రిపై వేటు



**ప్రిటోరియా:** వ్యవస్థీకృత నేరముఠాలతో సంబంధాలు న్నాయన్న ఆరోపణలు రావడంతో దక్షిణాఫ్రికా పోలీసు మంత్రి సెంజో మచునుపై దేశాధ్యక్షుడు రామఫోసా తక్షణ క్రమశిక్షణా చర్యలు తీసుకు న్నారు. సంబంధిత మంత్రి మచునుపై సస్పెన్షన్ వేటు వేశారు. న్యాయవిభాగంలో పనిచేస్తున్న ప్రొఫె సర్ కచాలియాను తాత్కాలిక పోలీసు మంత్రిగా నియ మించారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తు చేస్తుందని ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ద్వారా ప్రజలకు రామఫోసా వివరణ ఇచ్చారు. రాజకీయ హత్యలు చట్టాన్ని అమలు చేసే వ్యవస్థలో జరిగే అవినీతి కేసులో జరుగుతున్న దర్యాప్తులలో ఆయన జోక్యం మీద కూడా దర్యాప్తు జరుగుతుం దని చెప్పారు. అదేసమయంలో, తాను ఎలాంటి నేరం చేయలేదనీ, నేరం రుజువు చేసుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నాననీ సెంజో మచును వివరణ ఇచ్చారు. తనపై వచ్చిన నేరారోపణలను ఖండించారు.

## బంగ్లాదేశ్ స్క్రాప్ వ్యాపారి హత్యపై నిజనిర్ధారణ కమిటీ

**ఢాకా:** బంగ్లాదేశ్ ఓల్డ్ ఢాకాలోని మింట్‌ఫోర్డ్‌లో ఈనెల తొమ్మిదోతేదీన అత్యంత్య క్రూరంగా హిందూ మైనారిటీ వర్గానికి చెందిన సోహాంగ్‌ను పట్టపగలే హత్యచేసిన ఘటనపై బిఎన్‌పి పార్టీ ఒక నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. దేశంలో ఈ ఏడాది డిసెం బరులో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయకు ట్రగా ఈ హత్యను బిఎన్‌పి పరిగణిస్తున్నది. ఈ హత్య ఘటనపై వాస్తవాలు వెలికితీసేందుకు ఒక నిజనిర్ధా రణ కమిటీ ఏర్పాటు చేసినట్టు బిఎన్‌పి ప్రధాన కార్య దర్శి మీర్జా ఫక్రుల్ అలంఘీర్ సోమవారంనాడు ప్రక టించారు. దేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావ రణాన్ని చెడగొట్టి ఫాసిస్టుశక్తులు తలెత్తేందుకు, దేవ్యా ప్తంగా అశాంతి సృష్టికి ఒక అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు ఒక వర్గం ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందన్నారు. సోహాంగ్ హత్యకేసులో ప్రత్యక్షంగా పాల్గొన్న నిందితులను ఇంకా పోలీసులు గుర్తుప ట్టాల్సి ఉందన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన హిందూ మైనారిటీకి చెందిన స్క్రాప్ వ్యాపారి లా ల్‌చంద్ అలి యాస్ సోహాంగ్ (39)ను పదిమంది వ్యక్తులు పట్టప గలే అ తడి దుకాణం నుండి బయటకు ఈడ్చుకువచ్చి బలమైన రాళ్ళతో కొట్టి చంపారు. అతడు చనిపోయా డని నిర్ధారించుకున్న తర్వాత అతడి శరీరంపైన ఎక్కి నృత్యాలు చేశారు. దీనికి సంబంధించి న వీడియోలు సోషల్ మీడియాలో విస్తారంగా అందుబాటులోకి వచ్చాయి. వ్యాపారాన్ని చేసుకోవాలంటే రెండు లక్షల బంగ్లాదేశ్ టాకాలను చె ల్లించాలని మహ్మదుల్ హసన్ మొహిన్ అనే వ్యక్తి పట్టుపట్టాడని, ఆ సొమ్ము ఇవ్వనం దుకే అతడు ఇదంతా చేశాడని హతుడి భార్య చెబుతు న్నది. అతడితోసహా ఇప్పటివరకూ పోలీసులు మరో న లుగురిని అరెస్టు చేశారు. రాజకీయాలకు, నేరస్తులకు మధ్య సంబంధాలను ఈ ఘటన తెలియజేస్తోందని ఆమె అన్నారు. బిఎన్‌పి తాత్కాలిక అధ్యక్షుడు తారిక్ రహ్మాన్‌ను లక్ష్యంగా చేసుకునే ఇ దంతా చేస్తున్నారని మీర్జా ఫక్రుల్ అలంఘీర్ అన్నారు.



## నైజీరియా మాజీ అధ్యక్షుడు బుహారీ మృతి

**అబుజా:** నైజీరియా మాజీ అధ్యక్షుడు ముహమ్మదూ బుహారీ మరణించారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. మొదట దేశాన్ని సైన్యాధికారిగా కుట్రచేసి అధికారం చేసుకుని బల మైన నాయకుడుగా ఎదిగారు బుహారీ. తర్వాత ఆయన ప్రజా స్వామ్యపంథాలో నడిచి ప్రజానాయకుడుగా మారారు. 2015 నుండి 2023 వరకూ రెండు సార్లు దేశనాయకుడుగా ప్రజలతో ఎన్నికై పరిపాలన చేశారు. బుహారీ అధికారంలో ఉండగా ఆయన సహాయకుడుగా పనిచేసిన గర్బా శేహు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేస్తూ లండన్‌లోని ఒక క్లినిక్‌లో ఆయన మరణించారని పేర్కొన్నారు. నైజీరియా ప్రస్తుత దేశాధ్యక్షుడు బోలా టినుబు వెంటనే స్పందించి బుహారీ సతీమణితో మాట్లాడారు. లండన్ వెళ్ళి బుహారీ మృత దేహాన్ని నైజీరియాకు తీసుకురావాలని దేశ ఉపాధ్యక్షుడు కాషిం శెట్టిమాకు ఆదేశించారు.

## వినియోగించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

రంగం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటిని విడుదల చేస్తున్నామన్నారు. గతేడాది సెప్టెంబర్ మాసంలో వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు ప్రాజెక్టు దిగువన సాగర్ కాలువ కొట్టుకు పోయింది. అప్పట్లో తాత్కాలిక మరమ్మతులు చేసి సాగునీటిని అందించిన ఆ తర్వాత ఇప్పుడు శాశ్వత మరమ్మతులు చేసి దాదాపు 14.20 లక్షల రూపాయలతో అండర్ టన్నెల్ సహా కాలువ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా పరివాహక ప్రాంతంలోని కల్వకుర్తి, నెట్టెం పాడు, బీమా, కోయిల్ సాగర్, పాలమూరు, రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నారాయణపేట, కొడంగల్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టామన్నారు. రైతులకు సాగునీటిని అందించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని కూడా అందిస్తుందని ఆయన తెలిపారు. రైతులకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భాండాగారంగా మారిందని భట్టి విక్ర మార్క తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువ పరిధి రెండవ జోన్‌లోని రెండు న్నర లక్షల ఎకరాలకు నాగార్జున సాగర్ నీటిని విడుదల చేయడం జరిగిం దన్నారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని క్రమ పద్ధ తిలో పెంచుతూ ఐదారు రోజుల్లో పూర్తి స్థాయిలో నీటిని కాలువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ క్రమంలోనే తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సన్న వడ్లకు కూడా బోనస్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, పాలేరు నియోజక వర్గ ప్రత్యేకాధికారి రమేష్ పాల్గొన్నారు.

## కొత్త చీఫ్ జస్టిస్ ఎ.కె.సింగ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతికి పంపింది. సోమవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఆమోదముద్ర వేశారు. త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఎకె సింగ్ చేస్తున్నారు. 1965, జూలై 7న ఆయన జన్మించారు. 1990లో పాట్నా హైకోర్టులో లాయర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. 2001లో జార్ఖండ్ హైకోర్టుకు ప్రాక్టీస్ మార్చారు. 2012లో జార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2022, డిసెంబర్ నుంచి 2023, ఫిబ్రవరి వరకు జార్ఖండ్ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా చేశారు. 2023, ఏప్రిల్ 17న పదోన్నతి లభించడంతో త్రిపుర హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే బాంబే హైకోర్టుకు బదిలీ అయిన ఈ ఏడాది జనవరి 21వ తేదీ నుంచి యాక్టింగ్ చీఫ్ జస్టిస్‌గా చేస్తున్న సుజోయ్ పాల్ కోల్‌కతా హైకో ర్టుకు బదిలీ అయ్యారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తడకమళ్ల వినోద్ కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరోవైపు ఎపికి చెందిన జస్టిస్ భట్టు దేవానంద్ ప్రస్తుతం మద్రాస్ హైకోర్టు నుంచి తిరిగి ఎపి హైకో ర్టుకు బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా, తెలంగాణ క్యాడర్‌కు చెందిన జార్ఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా చేస్తున్న ఎం.ఎస్. రామచందర్‌రావు త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. మద్రాస్, రాజస్థాన్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు కూడా బదిలీ అయ్యారు. తెలంగాణ నుంచి బదిలీపై వెళ్లిన న్యాయమూర్తులు (కర్నాటక నుంచి జస్టిస్ సి. సుమలత, జస్టిస్ కన్నె గంటి లలిత, పట్నా హైకోర్టు నుంచి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి) తిరిగి తెలంగాణకు బదిలీ చేయాలన్న సిఫార్సులకు ఆమోదం లభించాల్సివుంది. ఇదిలా ఉండగా, తెలంగాణ హైకోర్టులో అడ్వొకేట్స్ కోటా నుంచి నలుగురిని న్యాయమూర్తులుగా నియమించాలన్న కొలీజియం సిఫార్సులు కూడా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. న్యాయవాదులు గౌస్ మీరా మొహియు ద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్ నియామకాల అంశం పెండింగ్‌లో ఉంది.

## పేదవాడి ఆత్మగౌరవం

(మొదటి పేజీ తరువాయి)

చేసి తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ 1గా నిలిపామన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులను ఆదుకునేం దుకు తమ ఆరు నెలల పాలనలో రూ.21వేల కోట్లతో రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేసిన ఘతన తమ ప్రభుత్వానిదే అన్నారు. 9రోజుల్లోనే రూ.9వేల కోట్లు రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేశామని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొను గోలు చేసి బోనస్ క్వింటాకు రూ.500 ఇచ్చామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కట్టింది వాళ్ళ హాయాంలోనే.. కూలింది కూడా వారి హాయాంలోనే అని చెప్పారు. తమకు అవకాశం ఇస్తే మూడు రోజుల్లో తుంగతుర్తికి గోదావరి జలాలు తేస్తామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో దేవాదుల ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గా నికి గోదావరి జలాలను ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిం చారు. తమ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకవచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యా మలం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బూనాదిగానీ కాల్వలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మహిళ సాధికారతలో భాగంగా మహిళ సంఘాల్లోని ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు ఇవ్వ బోతున్నామని వారికి బ్యాంకుల ద్వారా రూ. 21వేల కోట్లను జీరో వడ్డితో ఇస్తున్నామని చెప్పారు. జిల్లా కేంద్రాల్లో స్వయం సహాయక మహిళ సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు నడిపించి రిలయన్స్ అంబానీలతో పోడిపడేలా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, హాస్టల్ లలో కూరగాయలు, వంట సరకులు అందించే పను లను, విద్యార్థులకు దుస్తుల కుట్టే పనిని కూడా వారికే అప్పగించామన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తి అయ్యే లోపు లక్ష మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణను దేశంలోనే అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. వందేళ్ళ తరువాత జన గణనలలో కుల గణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని స్పష్టం చేశారు.

### 80శాతం జనాభాకు సన్నబియ్యం పంపిణీ : ఉత్తమ్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలోని 80 శాతం జనాభాకు రేషన్ దుకాణాల ద్వారా ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేసి కడుపు నిండ అన్నం పెడుతుందని రాష్ట్ర పౌర సరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లానో ప్రతిష్టాత్మకమైన సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషకమన్నారు. గత పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వారు కూడా తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యస్పదంగా ఉంద న్నారు. దేవాదుల ప్యాకేజీ 6పనులు ఆగిపోవడంతో తుంగతుర్తి, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పుర్, వర్ధనపేట ని యోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు రూ. 200 కోట్లు మంజూరు చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.నీటిపారుదల విషయంలో తుంగతుర్తి నియోజ కవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కట్టుపడి ఉన్నామన్నారు.

### బిక్కేరు వాగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

తుంగతుర్తి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినీఫోటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. అడ్డగూడూరు, బొల్లొనిగూడెం రహదారి మంజూరు కూడా చేశామని తెలిపారు. రూ. 12వేల కోట్లతో హ్యామ్ రోడ్లు, రూ. 17వేల కోట్లతో పంచాయతీరాజ్ రహదారులను మండల కేంద్రానికి అనుసందానం చేస్తూ నిర్మించను న్నామన్నారు. వీరికి ముందు శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ చౌహాన్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ సభను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం 11 మంది లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే రూ. 49కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను మహిళ లకు అందజేశారు. దీనికి ముందు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రూ. 117.00లక్షలతో 10లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న గోడంకు, నాగారం మండల కేంద్రంలో రూ. 11.25కోట్లతో నిర్మి స్తున్న తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్ స్టేషన్ భవ నాల నిర్మాణాలకు, అడ్డగూడూరు మండల కేంద్రంలో రూ. 11.25కోట్లతో నిర్మిస్తున్నతహసీల్దార్, మండల పరి షత్, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలకు, రూ. 5.30కోట్లు విద్యాశాఖ నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి సిఎం రేవంత్ రెడ్డి శంకు స్థాపనలు చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, డిప్యూటి స్పీకర్ రామచంద్రు నాయక్, మహబూ బాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్, భువనగిరి, పాలకుర్తి, దేవరకొండ, మిర్యాలగూడ, నాగా ర్జునసాగర్, మహబూబాద్, శాసనసభ్యులు వేముల వీరే శం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యశశ్వినిరెడ్డి, బాలు నాయక్,బత్తులలక్ష్మారెడ్డి,జయవీర్‌రెడ్డి, డాక్టర్ మురళి నాయక్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, రైతు కమి షన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,ఎఐసిసిసభ్యులురాంరెడ్డి సర్వోత్తంరెడ్డిఉన్నారు.

## సాధించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వాటాల సాధనతో పాటు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల అను మతులు, నీటి కేటాయింపులు, కొత్త ప్రాజెక్టులకు పట్టుబట్టా లని నిర్ణయించారు.

**లేఖలోని ప్రధానాంశాలు :**

తెలంగాణకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజె క్టులు, నీటి కేటాయింపులు, అనుమతులు, కృష్ణా, గోదావరి నదీ బేసిన్‌లలో సమస్యలపై కేంద్రం వెంటనే చొరవ చూపాలని లేఖ ద్వారా ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు ఇప్ప టికీ క్లియరెన్స్ ఇవ్వాలని, గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యు నల్ (జిడబ్ల్యూడిటి) అవార్డు ప్రకారం 45 టిఎంసిల కృష్ణా నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పైన వాడుకునే వీలుందని, ఆ నీటినే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించిందని లేఖలో పేర్కొన్నారు. పాలమూరు, డిండి ప్రాజెక్టుల డీపీఆర్లను కేంద్ర జల సంఘం ఆమోదించాలని ఆ తర్వాత పర్యావరణ శాఖ, సిసికు ఇసి జారీ చేయమని సిఫార్సు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే 2007లోనే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఆమోదం పొందిందని, దీనిని జాతీయ ప్రాజెక్టుగా పరిగణించాలనిప్రధానమంత్రి కార్యాలయం 2010 డిసెంబర్ 10న ప్రతిపాదించిందన్నారు. 2021 సెప్టెంబర్ 21న కేంద్ర జలసంఘానికి సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ (తుపాకుల గూడెంబ్యారేజ్) డిపిఆర్ సమర్పించినట్లు లేఖలో పేర్కొన్నారు.

**కృష్ణా బేసిన్‌లో ఎపి జలదోపిడి :**

కృష్ణా బేసిన్‌లో శ్రీశైలం నుంచి ఇతర బేసిన్లకు ఎపి అక్రమంగా నీటిని మళ్లిస్తోందని, 880 అడుగుల వరకు వద్ద 1.5 లక్షల క్యూసెక్స్‌లు, 841 అడుగుల నుంచి రోజుకు 8 టీఎంసీల నీటిని మళ్లించేలా ఎపి కాల్వల నిర్మాణాలు చేపట్టిందని లేఖల పేర్కొన్నారు. 797 అడుగుల వద్ద రోజుకు 3 టీఎంసీలు తీసు కెళ్లే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తో పాటు ముచ్చుమర్రి, మలయాల, గురు రాఘవేంద్ర ప్రాజెక్టులు నిర్మించిందని, తద్వారా కృష్ణా నది నుంచి వరద నీటిని బేసిన్ వెలుపలప్రాంతా లకుమళ్లిస్తోందనిలేఖలో పొందుపర్చారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందే కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో 287.06 టిఎంసిల సామర్థ్యంతో వివిధ ప్రాజెక్టులు నిర్మా ణంలో ఉన్నాయని, 1979లో ఎస్ఎల్‌బిసి, 1984లో మొదలైన కల్వకుర్తి, 1997లో నెట్టెంపాడు,2013లో పాలమూరు రంగా రెడ్డి, 2007 లో డిండి, 2005లో కొల్లాపూర్, 2014లో నారా యణపేట కొడంగల్ ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని, కెడ బ్ల్యూడిటిఐ అవార్డు ప్రకారం చేపట్టిన ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం అనుమతులు ఇవ్వాలని కోరారు.నిబంధనలకు విరు ద్ధంగా ఇతర బేసిన్లకు నీటిని మళ్లించడాన్ని ఎఆర్ఎంబి అడ్డుకో వాలన్నారు.

**బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత – చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్ట్‌కు 30 టిఎంసిలు నీటిని కేటాయించాలి :**

గోదావరి నది జలాలకు సంబంధించి 2007 లో కేంద్ర ప్రభుత్వం ఎఐబిపి సాయంతో తెలంగాణకు జీవనాడిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్ట్ చేపట్టిందని, ఆదిలాబాద్‌లో తుమ్మిడిహట్టి నుంచి 160 టిఎం సిల నీటిని 7 ఉమ్మడి జిల్లాలలో 16.40 లక్షల ఎకరాల ఆయ కట్టుతో పాటు తాగునీటిని అందించేందుకు ప్రతిపాదించింద న్నారు. ఈ ప్రాజెక్టుకు 2010లోనే కేంద్ర జలసంఘం అనుమ తించిందని, 2016లో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు.. ఇప్పుడున్న 20 టిఎంసిల కేటాయింపు లను 80 టిఎంసిలకు పెంచాలని కోరారు. గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు ఉన్న 968 టిఎంసిల వాటాలో నుంచి 80 టిఎంసిలు ఈ ప్రాజెక్టుకు సర్దుబాటు చేయాలన్నారు.. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని,ప్రాజెక్టునిర్మాణానికిఎఐబిపికిందఆర్థిక సాయం అందించాలనిలేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. జాతీయ నదుల అను సంధాన ప్రణాళికలో భాగంగా ఇచ్చంపల్లి కావేరి లింక్ కెనాల్ ప్రతిపాదనలున్నాయని, ఇచ్ఛంపల్లి నుంచి కావేరికి 148 టిఎం సిల నీటి బదిలీలో 50 శాతం తెలంగాణకు ఇవ్వాలని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటీ 2024 మార్చిలో లేఖ రాసిం దని తెలిపారు. గోదావరి బేసిన్ నుండి ఇతర బేసిన్‌లకు నీటిని బదిలీ చేసే విషయంపై చర్చలు జరగాల్సినఅవసరముందని లేఖలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## చర్చిద్దాం రండి (మొదటి పేజీ తరువాయి)

నదీజల్లాలో రాష్ట్రానికి న్యాయపరంగా రావాల్సిన ప్రతి చుక్క నీటిని కూడా వదులుకోబోమని, ఇందుకు కేంద్రంలోని అన్ని సంబంధిత సంస్థలతో సంప్రదింపుల ద్వారా సాధించుకోవాలని నిర్ణయించింది .ఇది సాధ్యం కాకపోతే రాజకీయంగా అది కూడా సాధ్యం కాని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా నీటి హక్కలను పొందాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉన్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటీకే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర జల శక్తి శాఖ ఈనెల 16న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు ప్రకటించడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సోమవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు మార్ రెడ్డి కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు ముందు నుంచి జరుగుతున్న అన్యాయాలను ఎత్తి చూపుతూ కేంద్ర జల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలు, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కూడా గడిచిన పదేళ్లుగా రాష్ట్రానికి జరిగిన అన్యాయా లను వివరించారు. తద్వారా కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వి నియోగం చేసుకోవడం, న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. అయితే ఈ సమావేశానికి రావడానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రు లకు వీలు కలుగుతుందో లేదో తెలియజేయాలని కేంద్రం లేఖలో పేర్కొంది. దీంతో ముఖ్యమంత్రి ఈ సమావేశానికి హాజరు అవుతారా లేదా అనేది మంగళవారం నాటికి స్పష్టత రానుంది.

## సంబంధం లేదు (మొదటి పేజీ తరువాయి)

గల్లిలో కుస్తీ మాదిరిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల బిల్లు విషయంలో బిజెపి నేతలు న్యాయపరమైన చిక్కులు తెచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్ని కల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి నేతలు పెరుగుతారని తెలి పారు. ''బిజెపిలో బిసి నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలి కాబట్టి లక్ష్మణ్‌కు పదవులు వస్తున్నాయి. బిసిలకు అన్యాయం చేయడానికి జాతీయ అధ్యక్ష పదవి ఇస్తామంటే లక్ష్మ ణ్ వెళ్లొద్దు'' అని అన్నారు. ఇక్కడ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయితే అన్ని రాష్ట్రాల్లో అమలవుతాయన్నారు. తెలంగాణ కుల గణన విప్లవాత్మక నిర్ణయమని బిజెపిలోని స్వయం సేవక్ సంఘ్ విశ్వహిందూ పరిషత్ వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దానిని స్వాగతిస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, ఆర్.కృష్ణయ్య, లక్ష్మ ణ్ బిసి బిడ్డలని, బిసిలకు అన్యాయం చేయకుండా చూడాలని మంత్రి కోరారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడానికి ప్రధానమంత్రిని కలవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ల కోసం ఎవరు అడ్డం పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఒక వేళ బలహీన వర్గాలకు ఎవరు అన్యాయం చేసినా చూస్తూ ఊరుకోమన్నారు. **మహిళల పట్ల కాంగ్రెస్‌కు గౌరవం ఉంది..** మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి అపార మైన గౌరవం ఉందని, మహిళల పట్ల ఎంఎల్‌సి మల్లన్న అలా మాట్లాడడం సరైంది కాదని,కాంగ్రెస్ పార్టీ, ప్రజాస్వామ్యవాదులు ఆయన వ్యాఖలను ఖండిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## నేటి నుంచి బెంగుళూరులో ఎఐసిసి బిసి సలహా మండలి సమావేశాలు

ప్రజాపక్షం/హైదరాబాద్: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) వెనుక బడిన తరగతుల (బిసి) సలహా మండలి సమావేశాలు ఈ నెల 15వ తేదీ నుంచి రెండు రోజుల పాటు బెంగుళూరులో జరగనున్నాయి. ఈ సమావే శాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడుగురు కాంగ్రెస్ నేతలకు ఆహ్వానం అందింది. టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఏడు గురు ప్రతినిధి బృందం సమావేశాలకు హాజరుకానుంది. మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు వి.హను మంతరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్న మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపి ఎం.అనిల్‌యాదవ్, మాజీ ఎంపి మధు యాష్కీ గౌడ్ పాల్గొననున్నారు. తెలంగాణలో అమలు చేసిన బిసి కుల గణన, స్థానిక ఎన్నికలలో సంస్థలలో 42 శాతం బిసి రిజర్వేషన్ల తదితర అంశాలపై చర్చించనున్నట్లు టిపిసిసి ఒక ప్రకటనలో తెలిపింది.

## గ్రామీణ స్థాయి నుండి విద్యా వ్యవస్థ బలోపేతం

### నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్
### రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




ప్రజాపక్షం/మహాదేవపూర్: గ్రామీణ స్థాయి నుండి విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో నియోజకవర్గానికి ఒక ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్ నిర్మి ంచటానికి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజ న్యంతో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమ హోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనం తరం 650 మంది విద్యార్థులకు పాఠశాల, స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేసారు. అనంతరం ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేం దుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు 'అమ్మ ఆదర్శ పాఠశాల' కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతీ నియోజకవర్గా నికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నామని టీచర్ల కొరత లేకుం డా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులను భర్తీ చేసా మని అన్నారు. విద్యార్థులకు ఉచితంగా యూని ఫాం, పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూను తీసు కు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పాఠశాల లకు డ్యూయల్ డెస్క్‌లను పంపిణీ చేసామని అన్నారు. చరిత్ర కలిగిన మహాదేవపూర్ పాఠశా లకు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సిఎస్ఆర్ నిధులు సుమారు 15 కోట్ల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. త్వరలోనే శంకుస్థా పన చేస్తామని అన్నారు. మహాదేవపూర్ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యా ర్థులను స్వంత పిల్లలుగా భావించి మెరుగైన విద్య నందిస్తున్నారని అభినందించారు.

ఇప్పటికే ప్రయివేటు పాఠశాలల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠా శాలల్లో చేరడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులు ప్రభుత్వం చేస్తున్న అభివృ ద్ధిని గమనించి రాబోవు రోజుల్లో ప్రభుత్వానికి, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చాల చురుకుగా విద్యన భ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యనం దించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యా ర్థుల సౌకర్యార్థం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు. అంతే కాకుండా బాలికల కోసం మొట్టమొదటిసారి పాఠశాలలో నాప్కిన్ వెండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశా లను అందిపుచ్చుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్, గివ్ ఫౌండే షన్ ప్రతినిధులు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్ మహాభాగవతం సినీ ప్రాజెక్టు ప్రారంభం

### రామోజీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: 40 సంవత్స రాల క్రితం దూరదర్శన్ లో రామాయణ వస్తుం దంటే రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉండేవని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.

సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలో "శ్రీమద్ మహాభాగవతం పార్ట్–1" చిత్రీకరణ ప్రారంభోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, శాసన సభ అధ్యక్షులు గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రోడ్లు రవాణా, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి చలమే శ్వర్, ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రూపొందిస్తున్న షార్ట్ ఫిలింను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీమద్ మహాభా గవతం పార్ట్1(మొదటి భాగం) రామోజీ ఫిల్మ్ సిటీలో మీటింగ్ జరగడం గర్వంగా ఉందన్నారు. రామోజీ ఫిలిం సిటీ తెలంగాణ రాష్ట్రంలోని హైద రాబాదులో ఉండటం అంటే నేను గర్వపడుతున్నా నని చెప్పారు. రామాయణం, భాగవతం, మహాభా రతం మన జీవితంలో, సంస్కృతి సంప్రదాయాల్లో భాగమన్నారు. నేడు తరం మారుతున్న సందర్భం గా ఇలాంటి గొప్ప దృశ్య కావ్యాన్ని తీసి తిరిగి ప్రజలలో ఒక గొప్ప ప్రేరణ కలిగించిన సుధాకర్ కుటుంబం గూర్చి మనందరికి ఒక భావన కల్పిం చాలనేది, సినిమా తీయాలనే ఒక గొప్ప ఆలోచన వచ్చిన ప్రొడ్యూసర్‌ని సిఎం రేవంత్ రెడ్డి అభినం దించారు. 40 సంవత్సరాల క్రితం రోడ్లు నిర్మాను ష్యంగా ఉన్నాయంటే ఒకటి టివిలో రామాయణం వస్తుందని, మరొకటి కర్ఫ్యూ జరుగుతున్నప్పుడే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దూరద ర్శన్‌కు గుర్తింపు తెచ్చింది కూడా రామాయణమే నని, కొవిడ్ సమయంలో రామాయణం, మహాభా రతం,పెద్ద మొత్తంలో చూశారని తెలిపారు.

**రామోజీరావు ఫిల్మ్ సిటీ ఒక అద్భుతం**

రామోజీ ఫిలిం సిటీని అద్భుతంగా నిర్మించా రని, దేశానికే కాదు.. ప్రపంచానికే ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్ సిటీ..దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందు కు గర్విస్తున్నాం అని తెలిపారు. ఇక్కడ శ్రీమద్ మహాభాగవతం పార్ట్–1 సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినంది స్తున్నామన్నారు. తెలంగాణని 2035 లోపు తెలం గాణను ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పమని, 2047 నాటి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటున్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో అదేవిధంగా "శ్రీమద్ భాగవతం పార్ట్–1" సైతం అంత హిట్ కావాలని కోరుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి . నారాయణ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, భగవత్ ఫిలిం ప్రొడక్షన్స్ మోతి సాగర్ అమృత్ సాగర్ చోప్రా, ఆకాష్ సాగర్, రామోజీ ఫిలిం సిటీ ఎండి కిరణ్, శైలజ,రామోజీ ఫిలిం సిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బంతి పడిందని పాడుబడ్డ ఇంట్లోకి బాలుడు.. షాకింగ్

ప్రజాపక్షం/హైదరాబాద్: నాంపల్లి మార్కెట్ ప్రాంతంలోని ఒక యువకుడు చేసిన రీల్ సంచలనంగా మారింది. తాను చేసిన ఈ వీడియో వెనుక ఇంతటి విషయం ఉందా అని ఆ కుర్రాడు ఇప్పుడు షాక్ అయ్యే పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే, స్థానికంగా ఉండే ఒక యువ కులు క్రికెట్ ఆడుతున్నారు. ఈ క్రమంలో బాల్ పక్కన ఉన్న ఇంట్లో పడింది. లోపలకి వెళ్లి బాల్ తెచ్చుకునే ప్రయత్నంలో అతనికి ఇంట్లో ఒక వింత దృశ్యం కనిపించింది. ఆ ఇంట్లో.. మనిషి అస్తిపంజరాన్ని చూశాడా యువకుడు. దీంతో అతనికి ఒక ఐడియా వచ్చింది. దీనిని రీల్స్ చేస్తే, మంచి వ్యూస్ రావడంతోపాటు, తన స్నేహితుల్ని థ్రిల్ చేయొచ్చని ఆలోచనకు వచ్చాడు. అంతే, తన సెల్‌ఫోన్ తో షూట్ చేసు కుంటూ.. మీకు ఒక షాకింగ్ వీడియో చూపిస్తానంటూ పాడుబడ్డ ఇంట్లోకి వెళ్ళాడు యువకుడు. ఇంటి లోపలతో పాటు,అక్కడే ఉన్న మనిషి అస్తిపంజరం చూపిస్తూ వీడియో రికార్డ్ చేశాడు. ఆ వీడియోను తన ఫేస్ బుక్‌లో పెట్టాడు. అది కాస్తా వైరల్ కావడంతో సదరు రీల్ పోలీస్‌ల వరకూ వెళ్లింది. ఆ వీడియో చూసిన హబీబ్ నగర్ పోలీసులు యువకుడెవరని ఆరా తీసి, అతడ్ని స్టేషన్‌కు పిలిచి వివరాలు అడి గారు.క్రికెట్ ఆడుతుండగా బాల్ ఆ ఇంట్లో పడ



టంతో తీసుకునేందుకు వెళ్లానని, అక్కడ అస్తిపంజరం కనిపించడంతో మరుసటి రోజు వీడియో తీశానని పోలీసులకు వెల్లడించాడాయువకుడు. దీంతో హబీబ్ నగర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్లూస్ టీం సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. సదరు అస్తిపం జరం ఎవరిదని ఆరా తీస్తున్నారు. అయితే, ఏడు సంవ త్సరాలుగా ఆ ఇంట్లో ఎవరూ లేరని, ఇంటి ఓనర్ విదే శాలలో ఉన్నట్లు స్థానికులు పోలీసులకు చెప్పారు.

## ఆసుపత్రిలో రోగిపై అత్యాచార యత్నం

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళపై వార్డు బాయ్ అత్యాచారయత్నం చేశాడు. ఈ షాకింగ్ ఘటన నగరంలో ని విద్యానగర్ ఆంధ్ర మహిళా సభ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అనారోగ్య సమస్యతో ఆంధ్ర మహిళా సభ ఆస్పత్రిలో ఓ మహిళ చికిత్స పొందు తుంది. మహిళా ఒంటరిగా ఉండటం గమనిం చిన వార్డు బాయ్ ఆమెపై అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అప్రమత్తమైన మహిళ.. బిగ్గరగా తనను కాపాడాలని కేకలు వేసింది. వెంటనే ఆస్పత్రి సిబ్బంది, కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని వార్డు బాయ్‌ను పట్టుకుని అతన్ని చితకబాదారు. బాధితులు నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి నా ఫోన్ ట్యాపింగ్ చేయించాడు

### బిఎస్‌పి నేత జానయ్య

ప్రజాపక్షం/హైదరాబాద్:ఫోన్ ట్యాపింగ్ కేసు లో జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో బిఎస్‌ఇప నేత వట్టే జానయ్య యాదవ్ సోమవారం విచార ణకు హాజరయ్యారు . ఫోన్ ట్యాపింగ్ లిస్ట్ లో జానయ్య నెంబర్ ఉండటంతో విచారణకు రావా లని ఆయనకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో జానయ్య యాదవ్ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించారు. ఆ ఎన్నికలలో సూర్యాపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జానయ్య పోటీ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలను జానయ్య సిట్ అధికారలకు సమర్పించినట్లు మీడియాకు సమా చారం ఇచ్చారు. అప్పటి బిఆర్ఎస్ మంత్రి జగ దీశ్ రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేయించాడని వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలిపారు.

## పాతబస్తీలో దారుణ హత్య

ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్ పాతబ స్తీలోని చంద్రాయణగుట్టలో గంజాయి, స్టెరా యిడ్స్ అమ్మకాల్లో లాభాల తేడాలపై ఇద్దరు గ్యాంగుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.

ఈ గొడవలో అజీజ్ అనే వ్యక్తిని ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్ట ం నిమిత్తం ఉస్మా నియా మార్చురికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల అంగన్‌వాడీ కేంద్రాల్లో 'కోడిగుడ్డు' నిలిపివేత

### త్వరలోనే పోషకాహార ప్రణాళిక
### మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





ప్రజాపక్షం/హైదరాబాద్:బిజెపి పాలిత రాష్ట్రాల్లో అంగన్‌వాడిలలో అనేక పోషకాలు ఉన్న కోడిగుడ్డు సరఫరాను నిలిపివేశారని, కానీ తెలంగాణ రాష్ట్రం లో మాత్రం చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందు కు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నిపుణుల సలహా మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందని, త్వరలోనే తెలంగాణ పోషకాహార ప్రణాళికను రూపొందిస్తా మని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వా మ్యం వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి సమావేశం బేగంపే టలోని టూరిజం ప్లాజాలో సోమవారం జరిగింది.

ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహిం చగా, ఈ సమావేశంలో పోషకాహారంపై పనిచే స్తున్న నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ ఐఎన్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సిఎఫ్‌టిఆర్ఐ(మైసూర్), ఎయిమ్స్, ఇక్రి సాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వరంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభా రతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకా హారం అందించడంలో లైన్ డిపార్ట్ మెంట్లుగా వ్యవ హరిస్తున్న పలు సంక్షేమ శాఖలు, పౌరసరఫరాలు, విద్యా శాఖ, టిజి ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పిఆర్ శాఖల ఉన్నతాధికారులు హాజరై, తమ విలువైన అభిప్రాయాలు తెలియజేశారు. అంగన్‌వాడి లబ్ధి దారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకారలోపంతో పిల్లలు బాధపడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామ న్నారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలం గాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావా లని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందన్నారు. తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంట్‌కు అనుగుణంగా అంగన్‌వాడి సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. ఇక నిర్మాణ సౌకర్యంలేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్‌వాడిలను ప్రవేశపెట్టను న్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్ టియు వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నారని, హైదరా బాద్‌లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్‌వాడిలు నిర్వహిస్తా మని ఆమె తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తి తెలిపిన నేపథ్యంలో వారికి అవసరమైన ప్రోత్సాహ క చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్త నాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్క రించారు. మొదటి విడతలో 4,500 అంగన్‌వాడి కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయను న్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి. సృజన, తెలంగాణ ఫుడ్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ అడిషనల్ డైరెక్టర్ డి ఎస్ జగన్, తది తర శాఖల ఉన్నతాధికారులు, పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు గిరిజన సంఘాల నేతలు



ప్రజాపక్షం/హైదరాబాద్ : సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కరిం చాలని ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను గిరిజన సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ నాయక్ . గిరిజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నేనావత్ రూప్ సింగ్, నాయకులు ఇస్లావత్ శ్రీను నాయక్, బాలు నాయక్ బృందం సోమవారం, హైదరా బాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. గిరిజన గురుకుల విద్యాసంస్థలో మిగిలిపోయిన సీట్లను త్వరగా భర్తీ చేయాలని, రూ.154 కోట్ల బెస్ట్ అవైలబుల్ స్కీము బకాయిలను విడుదల చేయాలని,అంబేద్కర్ విద్యా నిధి పథకంలో విదేశీ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల లిస్టును తక్షణం ఆమోదించాలని ఈ సందర్భం గా గిరి జన సంఘాల నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో వివిధ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న దళిత, గిరిజన విద్యార్థు లకు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విద్యా నిధి పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్ షిప్ లను మంజూరు చేస్తుంద న్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా విద్యార్థులను ఎంపికే చేయలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు 2024 25 గాను వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అర్హత కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి ఆ లిస్టును గత ఏడాది సెప్టెంబర్‌లో అనుమతి కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లిందని తెలిపారు. రెండవ విద్యా సంవత్సరంలోకి ప్రవేశించినా అనుమతి ఇవ్వకపోవడంతో విదేశాల్లో చదువు తున్న పేద దళిత, గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి వద్ద పెండింగ్ ఉన్న అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకంలోని విద్యార్థుల లిస్టుకు త్వరగా అనుమతి వచ్చేలాగా కృషి చేయాలని మంత్రిని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ రూ.154 కోట్ల బెస్ట్ అవైలబుల్ బకాయిలను విడుదలకు సంబంధించి ఇప్పటికే ప్రైవేటు పాఠశాల యజ మానులతో మాట్లాడానని ఈ బకాయిలను విడు దల చేయించే బాధ్య త నేను తీసుకుంటానని హామీ ఇవ్వడంతో విద్యార్థులను పాఠశాలల్లో అనుమతించడానికి ప్రవేట్ యాజమాన్యాలు అంగీకరించాయని సంఘం నాయకులకు వివ రించారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వర లోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు .

## తీన్మార్ మల్లన్నపై మహిళా కమిషన్‌కు తెలంగాణ జాగృతి ఫిర్యాదు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వ కుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మహిళా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరా బాద్‌లోని తెలంగాణ మహి ళా కమిషన్ కార్యాలయం లో జాగృతి ప్రతినిధు లు సోమవారం మధ్యాహ్నం తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు సుదం లక్ష్మి, రేవ తిరావు,ఉమ, అప్రోజ్ సహీ నాకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళా జాగృతి అధ్యక్షురాలు మరిపల్లి మాధవి, సీనియర్ నాయకులు వరలక్ష్మి, పడాల మనోజ, దేశపాక సుచిత్ర, సంధ్య రెడ్డి, షాహీన్, పరమేశ్వరి, కుసుమ రజిత, రజితా రెడ్డి ఉన్నారు.



ముందుగా తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారిని కమిషన్ లోపలికి అనుమతించకపోవడం పట్ల తెలంగాణ మహిళా జాగృతి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వారు మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఆ తర్వాత కొందరు నాయకులను లోపలికి అనుమతించ డంతో వానే ఆందోళన విరమించారు.

## 17 నుంచి ఎఐ భారత్ ఉత్సవాలు

### చైర్మన్ డాక్టర్ సివి మహేష్‌కుమార్



ప్రజాపక్షం/హైదరాబాద్: భారత దేశంలో శరవేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) టెక్నాలజీ పట్ల యువతలో అవగా హన కలిగించేందుకు హైదరా బాద్‌లో ఈనెల 17 నుంచి మూడు రోజుల పాటు ఎఐ భారత్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సమావేశాల చైర్మన్ డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. 17వ తేదీ కేంద్రీయ హైదరాబాద్ విశ్వ విద్యాలయంలో, 18న డ్రాప్ అవుట్ స్టార్టప్ కేంద్రం గచ్చిబౌలిలో, 19న మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో ఎఐ భారత్ మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలు వెల్లడిం చారు. ఆధునిక భారతావనికి ఎఐ టెక్నాలజీ ఒక ఆయువు పట్టు అని, భవిష్యత్ లో ఎఐ టెక్నాలజీ అన్ని రంగాలకు వ్యాపిస్తుందని డాక్టర్ సివి మహేష్ కుమార్ తెలిపారు. ఈ మూడు రోజుల సదస్సులో ప్రముఖులు చాలా మంది పాల్గొని ఎఐ అద్భుతాల గురించి వివరిస్తారని ఆయన చెప్పారు. డిఆర్డివో పూర్వ చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డి, సిబిఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మి నారాయణ, ఫ్యూచురా ఎండి డెరిక్ జోన్, భారత మహిళా టీమ్ క్రికెటర్ అనుషా రెడ్డి పాల్గొననున్నారు. త్వరలో కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం లలో ఈ ఉత్స వాలు నిర్వహిస్తామని, దుబాయ్ లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని డాక్టర్ సివి మహేష్ కుమార్ వివరించారు. పెంటాగ్రామ్ చైర్మన్ శాస్త్ర వేత్త డా ఇ.జి.రాజన్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఎఐ టెక్నాలజీ ఏవిధంగా ఉపయుక్తం కానున్నదో అవగాహన కలిగించడమే లక్ష్యంగా ఈ సమావేశా లు జరుగుతాయని చెప్పా రు. వైస్ చైర్ పర్సన్ శిరీష ఇంటూరు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజ యకేతనంగా ఐ స్టాండ ఫర్ వారియర్స్ సంస్థతో కలసి ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 12 గంట లకు జోష్ పేరిట ప్రతిఒక్కరు వారి వారి స్థానాల్లో లేచి నిలబడి జాతీయ గీతం ఆలపించాలనే లక్ష్యంతో ఈ ఎఐ సమావేశాల్లో యువతను జాగృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎఐ భారత్ ఉత్సవాల లోగోను, జోష్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎఐ భారత్ ఉత్సవ్ లో ఉచితంగా పాల్గొనవచ్చని, అయితే ముందుగా www.gaai.biz వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ ఇ.జి. రాజన్, టాగిల్ నౌ సిఇవో రఘు బొడ్డు, సిఎంఆర్ గ్రూప్ అఫ్ ఇన్‌స్టూట్స్ వైస్ చైర్మన్ అభినవ్ చామకూర, కనుప్రియ, ఎ. ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## 'వైద్య పరికరాల దుష్పరిణామాల కమిటీ' ఏర్పాటు

### 31లోపు వివరాలు తెలపాలని ఎన్‌ఎంసి ఆదేశాలు

ప్రజాపక్షం/హైదరాబాద్:వైద్య పరికరాల వాడకంతో సంబంధం ఉన్న దుష్పరిణామాలను గుర్తించి, రోగుల భద్రతను మెరుగుపర్చేం దుకు 'వైద్య పరికరాల దుష్పరిణామాల కమిటీ' (మెడికల్ డివైస్ అడ వర్స్ ఇవెంట్ కమిటీ)ని ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అన్ని వైద్య కళాశాలలు, వైద్య సంస్థలు వెంటనే 'దుష్పరిణామాల కమిటీని' ఏర్పాటు చేస్తూ నేషనల్ మెడికల్ కమిషన్‌లో నమోదు చేసుకోవాలని ఆదేశించింది. ఈ కమి టీకి చైర్మన్‌గా వైద్య కళాశాల సూపరింటెండెంట్ వ్యవహరించాలని, కమిటీ కో ఆర్డినేటర్, ఇతర సభ్యులను నియమించి, వారి వివరా లను నేషనల్ మెడికల్ కమిషన్ లో పొందుపర్చాలని స్పష్టం చేసింది. భారతీయ ఫార్మకోపియా కమిషన్ ఆధ్వర్యంలో 2015లో ప్రారంభ మైన మెటీరియోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా (ఎంవిపిఐ) ద్వారా దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లోని వైద్య పరికరాల వాడకంలో వచ్చే సమస్యలను మెడికల్ డివైస్ అడ వర్స్ ఈవెంట్ మానిటరింగ్ సెంటర్ల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. అయితే ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా వైద్య కళా శాలలు, ఆసుపత్రులలో రోగుల భద్రతకు తోడ్పడంతో పాటు అధ్యా పకులు, విద్యార్థులకు మౌలికంగా శిక్షణ, పరిశోధనలలో చురుకైన భాగస్వామ్యం ఉంటుందని నేషనల్ మెడికల్ కమిషన్ భావిస్తుంది.

ప్రజాపక్షం
మంగళవారం, 15 జులై

# ఎన్నికల కమిషన్ మున్ముందుకే...

బిహార్‌లో భారత ఎన్నికల కమిషన్ ఆదరా బాదరా—అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక ముమ్మర రివిజన్ (ఎస్ఐఆర్)లో దాని ఉద్దేశాలను ప్రశ్నిస్తూ, పెద్ద ఎత్తున అట్టడుగు, మైనారిటీ, ఇతర పేదల ఓట్లు రద్దు చేయబడతాయనే భయాలను వ్యక్తం చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఓటర్ల గుర్తింపునకు ఆధార్, ఓటరు, రేషన్ కార్డులను ఆధారంగా స్వీకరించే విషయాన్ని పరిశీలించాలని ఇచ్చిన సలహాను గౌరవించకుండా ఎన్నికల కమిషన్ ముందుకు సాగుతున్నది. ఓటరు జాబితాల ముమ్మర రివిజన్ ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విధి అని బెంచి చేసిన వ్యాఖ్యను మాత్రం ఆధారం చేసుకుంది. ఇసికి గల రాజ్యాంగ అధికారాన్ని ఎవరూ ప్రశ్నించలేదు. అయితే తగినంత వ్యవధి లేకుండా ఏడు కోట్లకు పైగా ఉన్న ఓటర్లలో ఇసి కోరిన సులభ లభ్యం కాని డాక్యుమెంట్లలో ఏదేని జత చేసి నెలరోజుల్లో ఎన్నికల అధికారులిచ్చిన ఓటరు ఫారాలు తిరిగి సమర్పించడం సాధ్యం కాదు. తార్కాణంగా జనన సర్టిఫికెట్లు, స్కూలు సర్టిఫికెట్లు, లేకపోతే తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరి జన్మ సర్టిఫికెట్, అధికారుల నుంచి నివాస ధృవీకరణ సర్టిఫికెట్ల కోసం రెక్కాడితే గాని నాలుగు వేళ్లు నోట్లోకి పోని పేదలు పనులు మానుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు. నిరక్షరాస్యత, పేదరికం, పనుల కోసం కోట్ల మంది వలస వెళ్లటం విస్తారంగా ఉన్న బిహార్ వంటి రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఇటువంటి కఠిన పరీక్ష పెట్టిన ఎన్నికల కమిషన్ చిత్తశుద్ధిని ప్రతిపక్షం శంకిస్తోంది. తనను కోర్టు ముందు సమర్ధించుకోవడానికన్నట్లు ఈనెల 28న సుప్రీంకోర్టులో తిరిగి విచారణ దృష్ట్యా—ఆదివారం (13వ తేదీ) నాటికి 76 శాతం ఓటర్లు దరఖాస్తు ఫారాలు సమర్పించారని, నెట్‌లో అప్‌లోడ్ శరవేగంతో జరుగుతోందని ఇసి చెబుతోంది. విదేశీయులు పెద్ద సంఖ్యలో ఓటర్ల జాబితాలో ఉన్నారన్న వాదనకు సమర్ధనగా, పెద్ద సంఖ్య లో నేపాలీ, బంగ్లాదేశ్, మయన్మార్ పౌరులు ఓటర్లుగా—ఆధార్, ఓటర్, రేషన్ కార్డులతో—ఉన్నారని క్షేత్రస్థాయి అధికారులు కనుగొన్నట్లు మరో వార్తను ఇసి విడుదల చేసింది. సరిహద్దు రాష్ట్రం కాబట్టి కొందరు విదేశీయులు తమ దేశాల్లో కల్లోలాల సందర్భంలో పొట్ట చేతపట్టుకొని సరిహద్దు దాటి సక్రమంగానో, అక్రమంగానే మనదేశంలోకి వచ్చి ఉండవచ్చు. విదేశీయుల పేరుతో సరైన జన్మ, నివాస సర్టిఫికెట్లు లేని ప్రజలను విదేశీయులుగా గుర్తించి, వెనక్కి పంపే బాధ్యత కేంద్ర హోంశాఖది తప్ప ఇసిది కాదు. వారి పేర్లను తొలగిస్తూ జాతీయ పౌర జాబితాను రూపొందించే కేంద్రం ప్రయత్నానికి ముందస్తు చర్యగా ఇసి ఈ ఓట్ల రివిజన్ కార్యం చేపట్టినట్లున్నది. బిహార్ ఎన్నికల తరువాత ఓటర్ల ముమ్మర తనిఖీ ప్రక్రియను వచ్చే ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో చేపడుతామని ఇసి ఇంతకుముందే చెప్పింది. అసోంలో విదేశీయుల గుర్తింపు ప్రక్రియ పదేళ్లకు పైగా పూర్తికాలేదు. డాక్యుమెంట్లు లేని దాదాపు 16 లక్షల మంది విదేశీయులన్న ముద్రతో ఏ సౌకర్యాలకు నోచుకోక దుర్భర జీవితం గడుపుతున్నారు. బిజెపికి కొరకరాని కొయ్యగా తయారైన పశ్చిమబెంగాల్లో వేలాదిమంది బంగ్లాదేశ్ ముస్లింలు ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో ఉన్నారని ఆరోపించబడుతున్నది. తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులుగా ఉన్న ముస్లింల ఓటు హక్కు రద్దు చేసే కుట్ర చేస్తున్నారని టిఎంసి ప్రత్యారోపణ చేస్తున్నది.

ఇదిలా ఉండగా, దేశమంతటా ఈ ప్రక్రియ చేబట్టడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారులకు వర్తమానం పంపినట్లు ఆదివారం ఒక వార్త పత్రికలకు అందింది. హోంమంత్రి అమిత్ షా శనివారం నాడు 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిహార్‌లో ఎస్ఐఆర్‌ను సమర్ధిస్తూ, ''ఇదేమీ మొదటిసారి జరగడం లేదు. ఒక్క బిహార్‌లోనే జరగదు. దేశమంతటా జరుగుతుందని భావిస్తున్నాను. ఏమైనా ఈ విషయం సుప్రీంకోర్టు ముందుంది'' అన్నారు. ఆ మరునాడే ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ అయినాయి. కాబట్టి ఇదంతా ఒక పద్ధతి ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదేశంతో జరుగుతున్నట్లు అనుమానాలకు బలం చేకూర్చుతున్నది. ప్రతి ఏటా జనవరి 1వ తారీఖు కట్ ఆఫ్ డేట్‌గా ఇసి ఓటర్ల జాబితాల్లో చేర్పులు—తొలగింపులు చేస్తుంటుంది. కాని ఇప్పుడు ముమ్మర రివిజన్‌ను బిహార్‌లో ట్రయల్‌గా సంవత్సరం మధ్యలో మొదలుపెట్టడం, ఇసి ప్రభుత్వం చెప్పు చేతల్లో పనిచేస్తున్నట్లు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సందేహాలకు తావిస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఇసి నిజాయితీయే ప్రశ్నార్థకమవుతుంది. ఏమైనా, సుప్రీంకోర్టు విచారణ కోసం వేచి చూద్దాం!

## గ్రేటర్ హైదరాబాద్‌లో చెత్తను ఉచితంగా తరలించాలి



గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఖాళీ స్థలంలో నగర నాగరీకులు చెత్తను పారవేస్తుంటారు. కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్, పార్కుల వద్ద, ఇతర ఎక్కడ ఖాళీ స్థలం దొరికినా చెత్తను పారవేయడం ఒక ప్రక్రియగా కొనసాగుతున్నది. చెత్తను తరలించే వాహనదారులకు పైసలు చెల్లించలేక ఈ పని చేస్తుంటారు కొందరు, నిజంగా పైసలు లేక మరికొందరు, ఎందుకు పైసలు చెల్లించాలని ఉద్దేశంతో మరికొందరు. ప్రభుత్వమే భరించాలని ఉద్దేశంతో ఉంటున్నారు. అదేవిధంగా ఇళ్ల నిర్మాణం కోసం కూల్చివేసిన వ్యర్థాలు కూడా ఖాళీ స్థలములలో రోడ్డు ప్రక్కన దర్శనమిస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మంచినీటి సరఫరా, మహాలక్ష్మి పథకం క్రింద స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంకా ఇతర ఉచిత పథకాలు, సేవలు అందిస్తున్నారు. కార్పొరేషన్ వారు చెత్తను ఆయా స్థలంలో పారవేయకుండా నిరోధించుటకు కొన్ని స్థలాలలో సిబ్బందిని నియమిస్తున్నారు. మరికొన్ని స్థలాల్లో రికార్డ్ మైక్ రూపంలో బోర్డుల ద్వారా ప్రకటనలు చేస్తూ చెత్తను ఈ స్థలములో వేసేవారికి తగు జరిమాన విధించబడుతుందని, కెమెరాల ద్వారా గుర్తిస్తున్నామని హెచ్చరిస్తున్నారు. చెత్తను ఉచితంగా తరలించుటకు ఏర్పాటు చేసిన ఎడల ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని నేను ఆశిస్తున్నాను. తద్వారా నగరాన్ని చెత్త రహితంగా పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దుటకు వీలు ఏర్పడి ప్రకటనల వ్యయం కూడా మిగులుతుంది సిబ్బందిని కూడా ఇతర పనులకు ఉపయోగించుకొనవచ్చు.

లేఖ

— డిఆర్ఆర్
9849592958

# మీడియాపై భౌతిక దాడులు పత్రికా స్వేచ్ఛకు భంగం

భారత రాజ్యాంగ నిర్దేశాలననుసరించి శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు మన దేశ పార్ల మెంటరీ ప్రజాస్వామ్య సౌధానికి మూడు ముఖ్యమైన మూలస్తంభాలుగా కొనసాగుతున్నాయి. ఐతే నాలుగో ముఖ్యమైన మూలస్తంభం గా గుర్తించబడిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిగతా మూడు మూలస్తంభాల పనితీరుని నిరంతర నిఘా నేత్రాలతో ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ దేశంలో ప్రజాస్వామ్య పరిపుష్టికి ఊపిరులూదుతున్న నేపథ్యంలో ప్రపంచంలో రెండో అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న వైనం బహిరంగ రహస్యమే.

ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాలలో పత్రికలూ ప్రసార సాధనాలపై జరుగుతున్న దాడులూ, అక్రమ కేసుల నమోదు నేపథ్యంలో లాయర్లూ, ప్రజలూ ఐదో మూలస్తంభంగా మారినప్పుడే దేశం లో ప్రజాస్వామ్య మనుగడ సుస్థిరమౌతుందనే నల్సార్ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ లాంటి న్యాయ కోవిదుల వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. డెబ్బై ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ స్వతంత్ర పాలనలో కేంద్రం లో, రాష్ట్రంలో అధికార, విపక్ష పార్టీలకు చెందిన కొంతమంది రాజకీయ పార్టీల నేతలపై రకరకాల ఆర్థిక అవకతవకలూ, కుంభకోణాలకు సంబంధించిన ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో న్యాయ విచారణలూ, పోలీస్‌ల చేత అరెస్టులూ, కేసులూ కొనసాగినప్పుడు ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయి నేతలు సైతం ఎంతో వినమ్రంగా, గంభీరంగా తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి విచారణ సంస్థలకు సహకరించిన వైనం బహిరంగ రహస్యమే. ఐతే ఈ మధ్య కాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో సదరు సాంప్రదాయాలకు భిన్నంగా అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న నేతల్లో కొంతమంది తాము పోలీస్‌ల దర్యాప్తుకూ, న్యాయ విచారణకు అతీతమన్నట్లు వ్యవహరిస్తూ తమ అనుచర గణాన్ని పోలీసు శాఖపై ఉసిగొల్పుతూ, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మీ అంతు చూస్తామని బెదిరిస్తూ, తాము చెప్పేదే న్యాయమని వాదిస్తూ, న్యాయ విచారణకు సైతం బలప్రదర్శనతో హాజరౌతుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో పత్రికలూ, ప్రసార సాధనాలు ఎంతో నిజాయితీగా, నిష్పక్షపాతంగా నేరారోపణలకు సంబంధించిన వాస్తవాలను పాత్రికేయ విలువలకు కట్టుబడి ప్రజల ముందుంచాలనేది ప్రజల ఆకాంక్ష.

### స్వతంత్ర ప్రతిపత్తికి ఒకింత దూరమౌతున్న మీడియా?!

దేశ, రాష్ట్ర ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే రకరకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులూ, వాటికి సంబంధించిన అంచనా వ్యయాలు,ఆచరణలో పెడుతున్న ఖర్చుల్లో కోట్లాది రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తలెత్తినప్పుడు వాటికి సంబంధించిన సమాచార సేకరణ, ముద్రణ, పంపిణీలో గతంలో పత్రికలూ, ప్రసార సాధనాలు వంద శాతం నిష్పక్షపాత వైఖరిని అవలంబించేవని చెప్పక తప్పదు. కాని వర్తమాన రాజకీయాల్లో ప్రాంతీయ, జాతీయ పార్టీలనే తేడా లేకుండా ప్రతి రాజకీయ పార్టీ తమ పార్టీ రాజకీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఓ పత్రికతో పాటు ఓ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థను నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ రాజకీయ ప్రయోజనాల కోసం అవసరమైతే అర్ధ సత్యాలను, అసత్యాలను సైతం ప్రచారం చేస్తున్నారంటూ ఒక పార్టీ మరొక పార్టీపై ఆరోపణలు చేసుకుంటుండడం గమనార్హం. నిజానికి ఈ ధోరణి ఈనాటిదేమీ కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై అధిక సర్క్యులేషన్ కలిగిన ఓ తెలుగు దినపత్రికతో పాటు మరో పత్రిక తమ పార్టీపై, ప్రభుత్వంపై అసత్య ఆరోపణలతో బురద జల్లుతున్నాయని బహిరంగ వ్యాఖ్యలు చేయడంతో పాటు సదరు పత్రికలు, టెలివిజన్ ఛానల్స్‌పై ప్రభుత్వ పరంగా, న్యాయపరంగా చర్యలను తీసుకోవడం లోకవిదితమే. ఐతే ఒకటి రెండు సందర్భాల్లో సదరు మీడియా సంస్థలపై దాడులు సైతం జరిగినాయని ఆ మీడియా సంస్థలు ఆరోపణలు చేయడం తెల్సినదే. తదనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం ఓ తెలుగు దినపత్రికనూ, టెలివిజన్ ఛానెల్‌నూ ప్రారంభించడం జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో కొన్ని పత్రికలూ, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఆచరణలో ఆయా రాజకీయ పార్టీల ప్రయోజనాల పరిరక్షణ కోసం కరపత్రాలుగా, మౌత్‌పీస్‌లుగా పనిచేస్తున్నాయనే భావన ను కలిగిస్తున్నాయనే మీడియా విశ్లేషకుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ క్రమంలో సమకాలీన రాజకీయాల్లో రాజ్యాధికారం కోసం పోటీ పడుతున్న వివిధ రాజకీయ పార్టీల పై ఉప్పెన లా విరుచుకుపడుతున్న వేల కోట్ల రూపాయల ఆర్థిక అవినీతి ఆరోపణలూ, కుంభకోణాలూ, ప్రజల ప్రజాస్వామిక హక్కులకు, జీవన భద్రతకు సంబంధించి ప్రభుత్వాలు రూపొందిస్తున్న వివిధ విధానాలకు సంబంధించిన పాలసీలూ, వాటి పరిణామాలకు సంబంధించి ఆయా పత్రికల్లో కనపడుతున్న వార్తల్లో ఏవి నిజమో? ఏవి అబద్ధమో? తెలియడం లేదు. వాటికి తోడు తాము నిర్మించుకున్న సోషల్ మీడియా సైన్యం బాసటతో నిజం నిద్ర లేవకముందే అబద్ధాన్ని అరవై కిలోమీటర్లు ప్రయాణింపజేస్తున్న వైనంతో అసలు లబ్ధిదారులైన ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



### టెలిఫోన్ ట్యాపింగ్‌పై సర్వత్రా విమర్శల వెల్లువ ?

వ్యక్తిగత గోప్యత పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కు, కాగా దానికీ వారి జీవించే హక్కుకు సజీవ సంబంధమున్న నేపథ్యంలో టెలిఫోన్ ట్యాపింగ్ ఘటన ఆరోపణ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఐతే గతేడాదిన్నర కాలం నుండి తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ గత బిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిందనే ఆరోపణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటైన సిట్ నేతృత్వంలో అత్యంత లోతైన దర్యాప్తు కొనసాగుతున్నది. సదరు టెలిఫోన్ ట్యాపింగ్‌లో నిందితులుగా భావిస్తున్న పోలీస్ అధికారులు విచారణలో భాగంగా ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా బిఆర్‌యస్ పార్టీలోని కొంతమంది ముఖ్య నాయకులతో పాటు ఆనాడు ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్, బిజెపి తదితర పార్టీల ముఖ్య నాయకుల ఫోన్లతో పాటు న్యాయమూర్తులు, కొంతమంది సినీ సెలబ్రిటీల ఫోన్లు సైతం ట్యాపింగ్‌కు గురైనట్లు సమాచారం అందుతోందని పత్రికలు, ప్రసార సాధనాలు కథనాలను ప్రచారం చేస్తున్నాయి. ఐతే సదరు కథనాలలోని నిజానిజాల నిగ్గు తేలాల్సి వుంది. సిట్ సైతం ఒక్కొక్కరుగా ట్యాపింగ్‌కు గురైన వ్యక్తుల వాంగ్మూలాలను సేకరిస్తోంది. ఈ విచారణపై బిఆర్‌యస్ పార్టీ స్పందిస్తూ ఇది ఓ లొట్ట పీస్ కేసనీ, తుపేల్ కేసని ప్రభుత్వంలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలోని పోలీసు అధికారులు ప్రభుత్వ అవసరాలను బట్టి ఫోన్లపై నిఘా వుంచడం, ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని సేకరించి ఇవ్వడం, పాలనలో రొటీన్‌గా జరిగేదే తప్ప ఎవ్వరూ టెలిఫోన్ ట్యాపింగ్ చేయమని అధికారులకు ఉత్తర్వులు ఇవ్వలేదని వాదిస్తోంది. ఈ క్రమంలో ఓ తెలుగు న్యూస్ ఛానల్ బిఆర్‌యస్ పార్టీపై, ఆ పార్టీ అగ్రనేతలపై వారి శీలాన్ని హననం చేసే విధంగా వార్తలను ప్రసారం చేస్తుందనేది బిఆర్‌యస్ ప్రధాన ఆరోపణ. ఒకవేళ అదే నిజమైతే అది నిస్సందేహంగా ఖండనార్హమే కాదు శిక్షార్హం కూడాను. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనేత ల పరువుకు నష్టం కలిగించిన ఛానల్‌పై న్యాయ స్థానాల్లో చట్టప్రకారం పరువు నష్టం దావా వేయవచ్చు. తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్న ఛానల్ పై దావా వేసి సాక్ష్యాధారాలతో తాము నిరపరాధులమని రుజువు చేసుకోవచ్చు. ఛానల్ యాజమాన్యాన్ని చట్టపరంగా శిక్షించడానికి ప్రయత్నించవచ్చు కూడా. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ బద్ధంగా వివిధ రూపాల్లో నిరసనలు చేపట్టవచ్చు. అంతేకాని భౌతిక దాడులకు పాల్పడడం సహేతుకం కాదు. ఐతే వీటన్నింటిని కాదంటూ సదరు ఛానల్ ప్రధాన కార్యాలయంపై, ఆ ఛానల్ కార్యాలయం ముందు పార్క్ చేసి వున్న కార్లపై, ఆ సంస్థ ఉద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడిన వైనాన్ని బిఆర్‌యస్ పార్టీ మినహా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలు, పార్లమెంట్ సభ్యులూ, శాసనసభ్యులూ, కొంతమంది సీనియర్ పాత్రికేయులు, పత్రికా సంపాదకులు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఈ దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి గా ప్రకటిస్తూ ముక్తకంఠంతో ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇతర మం త్రులూ, శాసనసభ్యులూ ఈ దాడిని అత్యంత హేయమైనదిగా అభివర్ణిస్తూ ఈ దాడికి పాల్పడిన శక్తులపై చట్టరీత్యా తగు చర్యలను తీసుకోక తప్పదని చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు.

### బిఆర్‌యస్ పార్టీ ఏం చెబుతోంది ?

ఓ వైపు సిట్ విచారణ కొనసాగుతుండగానే ఈ విచారణ తమ పార్టీపై, పార్టీ అధినేతలపై దురుద్దేశపూర్వకంగా, కక్షసాధింపు చర్యలో భాగంగా కాంగ్రెసు పార్టీ, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న దాడిగా అభివర్ణిస్తూ సదరు దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్న తెలుగు ఛానల్‌పై అతి సాధారణ నిరసన తెలపడం జరిగిందనీ, రాష్ట్రంలో ఈ ఛానెల్‌తో పాటు మరో రెండు ఛానెల్స్ సైతం ఇదే తోవలో పయనిస్తున్నాయనీ వారు వారి ధోరణిని మార్చుకోక పోతే మూడు ఛానెళ్ళూ తీవ్ర పరిణామాల ను ఎదుర్కోవాల్సి వస్తుందని, వారిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవట్లేదనీ అందుకే వారిని ప్రజా కోర్టులో శిక్షిస్తామని ఆ పార్టీకే చెందిన మాజీ మంత్రి ఒకరు పత్రికాభిముఖంగా, బహిరంగంగా, హెచ్చరించడం జరిగింది. ఐతే ఫిర్యాదులపై పోలీసుశాఖ స్పందించి కేసులు నమోదు చేయాల్సిందే. ఒక వేళ టెలిఫోన్ కుంభకోణం జరిగిందని సిట్ విచారణలో తేలినా బిఆర్‌యస్ పార్టీ న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశాలూ లేకపోలేదు. దేశంలో సిబిఐ, ఇడి లాంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ జరిపిన 2G కుంభకోణం, బోఫోర్స్ కుంభకోణం, రఫేల్ కుంభకోణాల లాంటి అనేక కుంభకోణాలు కల్పితాలూ, నిరాధారాలే, అసలు జరగనే లేదంటూ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల అనుభవాల రీత్యా టెలిఫోన్ ట్యాపింగ్ ఇన్వెస్టిగేషన్ రిపోర్టులో ఏం తేలుతుందో? న్యాయస్థానాల గడప తొక్కితే ఆ కేసు ఏ మలుపులు తీసుకుంటుందో? ఇప్పటికిప్పుడే తేలడం కష్టమనే కఠోర సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఏదేమైనప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థలో వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ, వారి జీవించే హక్కును పెను ప్రమాదంలోకి నెట్టివేసే టెలిఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర విచారణ జరిపి, ఒకవేళ అది జరిగిందని రుజువైతే దానికి బాధ్యులైన వ్యక్తులు ఏ స్థాయి అధికారులైనా, రాజకీయ పెద్దలైనా, వారిని చట్టరీత్యా కఠినంగా శిక్షించాల్సిందేననేది ప్రజాస్వామ్య ప్రియుల ఆశ, ఆకాంక్ష కూడా.

ఐతే వారి ఆశ నెరవేరుతుందో లేదా అడియాస గానే మిగిలిపోతుందో రాబోయే కాలమే తేల్చి చెప్పాల్సి వుంది.

— డాక్టర్ నీలం సంపత్
9866767471

# పంచాయతీలు బలపడితేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది



జి.అజయ్‌కుమార్
సామాజిక విశ్లేషకులు

'ప్రజల పాలన— ప్రజల చేతుల్లో ఉండాలి' అన్న మహాత్మాగాంధీ ఆశయం 1993లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా కార్యరూపం దాల్చింది. ఈ మార్గదర్శక నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ హోదా లభించింది. ఆ రోజు నుంచి ప్రజలే పాలకులు అన్న భావన భారత ప్రజాస్వామ్యంలో బలంగా నిలిచింది. గ్రామ అభివృద్ధికి గ్రామస్థులే నిర్ణయాలు తీసుకోవాలి — ఇదే స్వరాజ్యసారం! కానీ నాలుగు దశాబ్దాల ప్రయాణం అనంతరం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ వాస్తవంగా చాలా మారింది. ఇవాళ పంచాయతీ ఎన్నికలు అభివృద్ధి దిశగా నడిపించే నాయకుల ఎంపికకు కాకుండా, 'మా వాడే గెలవాలి' అనే స్వార్థంగా మారాయి. అభ్యర్థి సామర్థ్యం కంటే అతని కుల ప్రాతినిధ్యమే ముఖ్యం. సమస్యల పరిష్కారాల కంటే ప్రత్యర్థులపై ఆధిపత్యమే లక్ష్యం అనే సంధాన సాగుతున్నాయి.

### 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం

ప్రతి 5 ఏళ్లకు పంచాయతీ ఎన్నికలు జరగాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. గ్రామ సభల ఆధారంగా పాలన జరగాలి. కానీ వాస్తవంగా ఏమవుతోంది? చాలా రాష్ట్రాల్లో పంచాయతీ పదవుల గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదు. గ్రామ సభలు చాలా చోట్ల జరగడం లేదు. నిధుల విడుదలలో రాజకీయ జోక్యం ఎక్కువైంది. పథకాలు అందరికీ కాకుండా — గ్రూపు ప్రాధాన్యత ఉన్నవారికే చేరుతున్నాయి.

### వాస్తవ గణాంకాలు

దేశంలో 2.5 లక్షల పంచాయతీలు — 30 లక్షల మంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. 60% పైగా సర్పంచ్ పదవులు కుల ప్రాతిపదికన నిర్ణయించబడుతున్నట్టు అధ్యయనాలు చెపుతున్నాయి. తెలంగాణలో 12,769, ఆంధ్రప్రదేశ్‌లో 13,097 పంచాయతీలు. కొన్ని జిల్లాల్లో 2 సంవత్సరాలుగా ఒక్క గ్రామ సభ కూడా జరగలేదు. అభివృద్ధి వికేంద్రీకరణ కాకుండా వర్గాలు, రాజకీయ పార్టీల ఆధిపత్యానికి పరిమితమవుతోంది. మౌలిక వసతులు సమానంగా అందరికి పంచబడటం లేదు. సామాజిక చీలికలు పెరిగిపోతున్నాయి. నిజాయితీ గల అభ్యర్థులు భయంతో పోటీకి దూరం అవుతున్నారు. ఓ గ్రూపు గెలిస్తే, మిగతా గ్రూపుల లేదా పార్టీల వారిపై కక్ష సాధింపులు కొనసాగుతున్నాయి.



### ఇప్పుడు మారాల్సింది ప్రజలు

ఓటు ఒక అధికారం కాదు — బాధ్యత. ఓటు వేయడం అనేది గ్రామ భవిష్యత్తును నిర్ణయించే చర్య. కులాన్ని చూసి కాకుండా — నాయకుడి నిజాయితీ చూడాలి. ప్రచార ర్యాలీలను కాదు పనితీరు గమనించాలి. కక్ష్యలతో కాదు విచక్షణతో ఓటు వేయాలి

### ఒక్క ఓటుతో ఊరే మారుతుంది

ఒక మంచి నాయకుడు గెలిస్తే— గ్రామ సభలు చురుగ్గా జరుగుతాయి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉంటుంది. ప్రభుత్వ పథకాలు అందరికీ సమానంగా చేరుతాయి. శాంతి, సామరస్యం, అభివృద్ధి సమంగా పెరుగుతాయి. రాజకీయ నాయకుల ఆటలలో కీలుబొమ్మలుగా కాకుండా— బాధ్యతాయుతమైన ఓటర్లుగా నిలవాలి. ఓటు కులానికి కాదు— అభివృద్ధికి వేయాలి. గ్రూపు నాయకుడికి కాదు— నిజాయితీ గల నాయకుడికి ఎన్నుకోవాలి.

# సరైన ప్రణాళికలు ఉంటే జనాభా కూడా వరమే!



ఫిరోజ్ ఖాన్
9640466464

జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. భారతదేశంలోని రాష్ట్రాల పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయి. ఉత్తర భారతానికి చెందిన యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యతనిస్తుండగా.. దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ప్రణాళికలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు సమస్యలకు కారణమని తెలుస్తున్నది. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువ అని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. 143 కోట్ల జనాభాతో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, 142 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జూలైలో నిర్వహించనున్న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని..



### సరైన ప్రణాళికలతో సింగపూర్ ఇలా..


జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. ఇందులో అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. జనసాంద్రత పరంగా సింగపూర్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు మాత్రమే కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అయితే అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా నిలుస్తున్నది. 196070లలో 'స్టాప్ ఎట్ టూ' కార్యక్రమం ద్వారా జనన రేటును తగ్గించిన ఈ దేశం.. 1980ల నుండి ప్రోనాటలిస్ట్ విధానాలతో (బేబీ బోనస్ స్కీమ్) ద్వారా జనన రేటును సమతుల్యం చేసింది. జనాభా విషయంలో సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే ఈ దేశ అభివృద్ధికి కారణమని తెలుస్తున్నది.

### డిసిషన్స్‌పైనే చైనా డెవలప్‌మెంట్..

జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్‌కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. అయితే కఠిన విధానాలు జనాభా నియంత్రణలో విజయవంతమైనప్పటికీ, దీర్ఘకాల సామాజిక పరిణామాలను పరిగణనలోకి తీసుకోకపోవడం సమస్యలను సృష్టించింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది.

### భారతదేశం.. మేల్కొనాల్సిన సమయం..

భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించగా, ఇప్పుడు ఇక్కడ సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో యువ జనాభా 65% (35 ఏళ్ల లోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్‌పోర్ట్ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణ నగర అసమానతలను తగ్గించవచ్చు. సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి సమృద్ధికి మార్గాలను వెతికితే.. కొన్ని దశాబ్దాల్లోనే ఇండియా నంబర్ వన్ ఆర్థిక శక్తిగా మారే అవకాశముంది.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఉక్రేన్‌కు మహిళా ప్రధానమంత్రి

### యులియా స్విరిడెంకో

**కీవ్ :** ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తమ దేశానికి ఒక మహిళను ప్రధానమంత్రిగా నియమించారు. రష్యాతో యుద్ధం పరిష్కారమై, కాల్పులు విరమించే ఆశలు నానాటికీ క్షీణించిపోతున్న పరిస్థితులమధ్య ఇప్పటివరకూ ఉప ప్రధానమంత్రిగా ఉన్న యులియా స్విరిడెంకోను ప్రధానమంత్రిగా నియమించారు. ఈ విషయాన్ని ఆయన పార్లమెంటుకు తెలియజేయాలి. ఆమె నియామకాన్ని ఉక్రేన్ పార్లమెంటు ఇంకా ఆమోదించాల్సి ఉంది. సోమవారంనాడు ఎక్స్ వేదికగా ఆయన ఈ విషయం ప్రకటించారు. ''మేం ఉక్రేన్ కార్యనిర్వాహక వ్యవస్థలో పరివర్తన చర్యలు ప్రారంభించాం, ప్రధానమంత్రిని నియమించాం, యులియా స్విరిడెంకోను ప్రధానమంత్రి బాధ్యతలు తీసుకోవడానికి ఆహ్వానించాం, ఆమె ఇక ఆ కార్యకలాపాలను జోరుగా కొనసాగిస్తారు'' అని పేర్కొన్నారు. ఉక్రేన్ కోశాగారం ప్రస్తుతం వట్టిపోయింది, నిధుల సమస్యలో చిక్కుకుని ఉంది. 39 ఏళ్ళ వయసుగల యులియా స్విరిడెంకో ప్రధానంగా ఒక ఆర్థికవేత్త. 2021 నుండి మొదటి ఉప ప్రధానమంత్రిగా, ఆర్థిక అభివృద్ధి, వాణిజ్యశాఖలమంత్రిగా పనిచేస్తున్నారు.

## భారతీయ నర్సును ఉరిశిక్షనుంచి కాపాడేందుకు సాధ్యమైనంత చేస్తున్నాం


### యెమెన్ విషయంలో ఇంతకంటే ఎక్కువ చేయలేం
### సుప్రీంకోర్టుకు వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ :** యెమెన్‌లో హత్య కేసులో జులై 16న ఉరిశిక్షను ఎదుర్కోనున్న భారతీయ నర్సు నిమిష ప్రియను కాపాడే విషయంలో 'సాధ్యమైనంత వరకు చేస్తున్నాం' అని, అయితే, యెమెన్ స్థితిని దృష్టిలో ఉంచుకుంటే ప్రభుత్వం ఇంతకంటే 'ఎక్కువగా ఏమి చేయలేదు' అని సోమవారం కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. నిమిష ప్రియను ఉరిశిక్షనుంచి కాపాడే విషయంలో 'భారత ప్రభుత్వం ఒక దశకు చేరుకోగలిగింది. మేం ఆ దశ చేరుకున్నాం' అని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహ్‌తాలతో కూడిన ధర్మాసనానికి తెలిపారు. తన పౌరులను కాపాడటానికి ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నదని, తాము ఈ విషయంలో సాధ్యమైనంత వరకు చేస్తున్నదని అత్యున్నత న్యాయ అధికారి చెప్పారు. యెమెన్ సున్నితత్వం, స్థితిని పరిగణనలోనికి తీసుకుంటే భారత ప్రభుత్వం పెద్దగా ఏమీ చేయగలిగేది లేదని అటార్నీ జనరల్ చెప్పారు. యెమెన్‌లోని హౌతీల గురించి కూడా ఆయన ప్రస్తావించారు. దానికి దౌత్యపరంగా కూడా గుర్తింపులేదని చెబుతోంది. ఉరిశిక్షను ప్రస్తుతానికి నిలిపివేయవచ్చో, లేదో తెలుసుకోవడానికి ప్రభుత్వం ఇటీవల సంబంధిత ప్రాంత పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు కూడా లేఖ రాసిందని అటార్నీ జనరల్ వెంకటరమణి చెప్పారు. భారత ప్రభుత్వం తనవంతు 'సాధ్యమైనంత వరకు చేసింది'. అక్కడి ప్రజలను బాగా ప్రభావితం చేసే కొంతమంది షేక్‌లతో కూడా ఒప్పందం కుదుర్చుకుంది' అని అటార్నీజనరల్ వెంకటరమణి తెలిపారు. నిమిష ప్రియ కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్ జిల్లా నుంచి యెమెన్ వెళ్లిన ఒక నర్సు అని, అక్కడ ఒక హత్యకేసులో ఆమెకు 2020లో మరణశిక్ష విధించబడిందని, ఆమె చేసుకున్న తుది అభ్యర్థన 2023 లో తిరస్కరణకు గురైంది. ఆమె ప్రస్తుతం యెమెన్ రాజధాని సనాలోని ఒక జైలులో శిక్షను అనుభవిస్తోంది. కాగా సోమవారం నాటి విచారణకు పిటిషనర్ ఆర్గనైజేషన్ 'సేవ్ నిమిష ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరుపున న్యాయవాది హాజరయ్యా రు. తన న్యాయపరమైన మద్దతును కొనసాగిస్తూ 'అది ఒక దురదృష్టకరమైన పరిస్థితి' అన్నారు. యెమెన్ సుప్రీం జ్యుడీషియల్ కౌన్సిల్ వరకూ మరణశిక్ష నిర్ధారించబడిందని ఆ దేశ షరియా చట్టాన్ని ప్రస్తావిస్తూ ఆయన అన్నారు. ఒక సామాజిక కార్యకర్తతో కలిసివెళ్లి యెమెన్‌లో ఉంటున్న నిమిష ప్రియ తల్లి మృతుడి కుటుంబంతో బ్లడ్‌మనీ ఇచ్చేందుకు సంప్రదిస్తోందని ఆయన చెప్పారు.ఉరిశిక్షను తప్పించేందుకు మృతుడి కుటుంబం బ్లడ్‌మనీ తీసుకునేందుకు అనుమతిస్తే ఉరిశిక్ష నిలిపివేసే పరిస్థితి ఉంటుందని, కానీ పిటిషనర్ కుటుంబ సభ్యులు ప్రభుత్వం నుంచి నిధులను అడగలేదని, వారు స్వ యంగా డబ్బు సమకూర్చుకుంటున్నారని న్యాయవాది చెప్పారు.అయితే బ్లడ్ మనీ అనేది ఒక ప్రైవేట్ సంప్రదింపు మాత్రమేనని వెంకటరమణి చెప్పారు. యెమెన్ ప్రపంచంలోని మరే ఇతర ప్రాంతం లాంటిది కాదని, అక్కడి ప్రభుత్వం దౌత్య ప్రక్రియల ద్వారా లేదా అంతర్‌ప్రభుత్వ చర్చల ద్వారా ఏదైనా పొందవచ్చు అని వెంకటరమణి అన్నారు. 'అది చాలా సంక్లిష్టమైనది' అని ఆయన చెప్పారు. 'మేం ఎక్కువగా బహిరంగంగా వెళ్లి పరిస్థితిని రాజీ చేయాలి అనుకోవడం లేదు' అని అటార్నీ జనరల్ వివరించారు. బహుశా ఉరిశిక్షను నిలిపివేసి ఉండవచ్చని మాకు ఒక రకమైన అనధికారిక సమాచారం అందింది. అనంతరం ధర్మాసనం ఈ పిటిషన్ విచారణను జులై 18కి వాయిదా వేసింది. అక్కడి స్థితి గురించి తెలియజేయాలని కోరింది. యెమెన్ పరిపాలనా యంత్రాం గం జులై 16న నిమిష ప్రియ ఉరిశిక్షను ఖరారు చే సిందని మీడియాలో వచ్చిన వార్తను పిటిషనర్ తెలియజేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

### లడాఖ్ ఎల్‌జిగా కవీందర్ గుప్తా, హర్యానా గవర్నర్‌గా ఆషిమ్ కుమార్
### నియామక ఉత్తర్వులను జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
### ముగిసిన బండారు దత్తాత్రేయ పదవీ కాలం







**న్యూఢిల్లీ :** మూడు రాష్ట్రాలకు నూతన గ వర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. గోవా గ వర్నర్‌గా విమానయాన శాఖ మాజీ మం త్రి అశోక్ గజపతిరాజును నియమించా రు. హర్యానా గవర్నర్‌గా ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితులయ్యారు. లడాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బిడి మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన వెలువడింది. వారు బాధ్యతలు స్వీకరించిన తేదీల నుంచే ఈ నియామకాలు అమలులోకి వస్తాయని ప్రకటనలో పేర్కొంది. కాగా, గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజు ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా విజయం సాధించారు. 1978లో తొలిసారి జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించిన అశోక్, ఆ తర్వాత టిడిపిలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా గెలుపొందారు. 2014లో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. మరోవైపు గవర్నర్‌గా బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. 2019 నుంచి 2025 వరకు ఆయన గవర్నర్‌గా పనిచేశారు. 2019లో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియామకమైన ఆయన, ఏడాదిన్నరపాటు సేవలు అందించారు. అనంతరం హర్యానా గవర్నర్‌గా దత్తాత్రేయ నియామకమయ్యారు. అక్కడ దాదాపు నాలుగేళ్లపాటు సేవలందించించారు. గతంలో ఆయన 2014 నుంచి 2019 వరకు తెలంగాణలోని సికింద్రాబాద్ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు.

**ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ప్రస్థానం**

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ బంగాల్లోని హౌవ్‌డాకు చెందినవారు. ఆయన 1999 నుంచి 2002 వరకు బంగాల్ బిజెపి అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో హౌవ్‌డా లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు.

**కవిందర్ గుప్తా రాజకీయ జీవితం**

కవిందర్ గుప్తా జమ్మూ కశ్మీర్‌లోని బిజెపి అగ్ర నాయకుల్లో ఒకరు. 1993 నుంచి 1998 వరకు భారతీయ యువ మోర్చా జమ్ముకశ్మీర్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2005 నుంచి 2010 వరకు వరుసగా మూడు సార్లు జమ్ము నగర మేయర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం 2014లో జరిగిన జమ్ముకశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గాంధీనగర్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2015 మార్చి 19న జమ్ముకశ్మీర్ శాసనసభ స్పీకర్‌గా నియమితులయ్యారు. 2018 ఏప్రిల్ 30న జమ్ముకశ్మీర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగాను బాధ్యతలు చేపట్టారు. 2018 జూన్ 19న, బిజెపి–పిడిపితో పొత్తును తెంచుకోవడంతో గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన 51 రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

## సీటు కాపాడుకోవడంలో నితీశ్ బిజీ

### బిహార్‌లో శాంతిభద్రతలపై రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ :** బిహార్‌లో శాంతి భద్రతల పరిస్థితిపై ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం 'భారతదేశ నేర రాజధాని'గా మారిందని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన సీటును కాపాడుకోవడంలో బిజీగా ఉన్నారని, బిజెపి మం త్రులు కమిషన్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదని, రాష్ట్రాన్ని కాపాడటానికి వేయాలని రాహుల్ ఉద్ఘాటించారు. 11 రోజుల్లో 31 హత్యలు, రాష్ట్రంలో 'కాంట్రాక్ట్ కిల్లింగ్ పరిశ్రమ' గురించి మీడియాలో వచ్చిన స్క్రీన్‌షాట్‌లను రాహుల్ ఎక్స్‌లో పంచుకున్నారు. బిహార్ భారతదేశ నేర రాజధానిగా మారిందని, ప్రతి వీధిలో భయం, ప్రతి ఇంట్లో అశాంతి నెలకొందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతను గుండా రాజ్ హంతకులుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడంలో బిజీగా ఉన్నారని, బిజెపి మంత్రులు కమిషన్లు వసూలు చేస్తున్నారని, ఈసారి ఓటు ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదు, బిహార్‌ను కాపాడటాని వేయాలని తాను మళ్లీ పునరావృతం చేస్తున్నానన్నారు. ఈ నెల ప్రారంభంలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కాను పాట్నాలోని తన నివాసం వెలుపల కాల్చి చంపిన ఘటన బిజెపి, ముఖ్యమంత్రి కుమార్ కలిసి బిహార్‌ను 'భారతదేశ నేర రాజధాని'గా మార్చారని మరోసారి రుజువు చేసిందని గాంధీ అన్నారు. హాజీపూర్‌లో తన కొడుకును కాల్చి చంపిన ఏడు సంవత్సరాల తర్వాత, ఖేమ్కాను పాట్నాలోని తన నివాసం వెలుపల బైక్‌పై వచ్చిన దుండగుడు కాల్చి చంపాడు.

## కోల్‌కతాలో ఉపాధ్యాయుల ఆందోళన



**కోల్‌కతా :** సుప్రీంకోర్టు తమ ఉద్యోగ నియామకాలను రద్దు చేసిన అర్హులైన, కళంకం లేని పాఠశాల ఉపాధ్యాయుల పెద్ద సంఖ్యలో సోమవారం ఆందోళనకు దిగారు. మధ్యాహ్నం రాష్ట్ర సచివాలయం నబన్నకు ర్యాలీగా బయలుదేరారు. అయితే కొన్ని కిలోమీటర్ల దూరం ముందే వారిని హౌరా మైదాన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు, పోలీసులకు మధ్య ఘర్షణ జరిగింది. 'శిక్షక్ అధికార్ మంచ్' (ఉపాధ్యాయుల హక్కుల వేదిక) బ్యానర్ కింద ఆందోళన చేపట్టగా, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఆందోళనకారులు తోసుకుంటూ ముందుకెళ్లారు. తాము సచివాలయానికి వెళ్లే తీరుతామని భీష్మించుకున్నారు. దీంతో హౌరా మైదాన్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే జిటి రోడ్డులోని ముల్లిక్ ఫటక్ వద్ద ముందుగా ఏర్పాటు చేసిన ఇనుప గోడ బారికేడ్లతో పోలీసులు చివరకు నిరసనకారులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో హింసాత్మక ఘటనలకు పాల్పడవద్దని ప్రజాప్రతినిధులు ఇరు వర్గాలకు విజ్ఞప్తి చేశారు. ర్యాలీకి నాయకత్వం వహిస్తున్న ఉపాధ్యాయులలో ఒక వర్గానికి చెందిన 20 మంది ఉపాధ్యాయుల బృందం నబన్నాలో ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్‌ను కలిసి తమ డిమాండ్లను విన్నవించనున్నట్లు వారు పేర్కొన్నారు. 2016 స్కూల్ సర్వీస్ కమిషన్ పరీక్షల ఓఎంఆర్ షీట్‌లను, కళంకం లేని అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రచురించాలని, షరతులు లేకుండా వారిని ఉద్యోగాలలో తిరిగి నియమించాలని పట్టుబడుతూ నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, అధికారిక ప్రతిస్పందన కోసం ముఖ్యమంత్రిని సంప్రదించాలని కోరారు. కాగా, ఉపాధ్యాయులను సచివాలయానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు జల ఫిరంగులు, ఓవర్ హెడ్ డ్రోన్ నిఘాతో సాయుధులైన పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బందితో కూడిన భారీ బృందం నిరసనకారులను ఆపడానికి మోహరించారు. 10 అడుగుల ఎత్తు వరకు ఉన్న బహుళ ఇనుప బారికేడ్ గోడలు కూడా ఏర్పాటు చేశారు. అయితే తాము పరీక్షకూ హాజరుకామని, తమకు జరిగిందని, తమ ఉద్యోగాలు తిరిగి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని నిరసన తెలుపుతున్న ఒక ఉపాధ్యాయుడు అన్నారు.

## అమరులకు నివాళులు అర్పించకుండా.. నాపై దాడికి యత్నం

### జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆరోపణ

**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్‌లో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. 1931లో డోగ్రా సైన్యం చంపిన 22మంది అమరులకు నివాళులు అర్పించడానికి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం నక్షబంద్ సాహిబ్ స్మశానవాటిక గేట్లు ఎక్కి తనపై, తన అనుచరులపై 'చేయిచేసుకునే' ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. నేషనల్ కాన్ఫరెన్స్, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు జులై 13న అమరులకు నివాళులు అర్పించడానికి వెళ్లకుండా నిరోధించేందుకు గృహ నిర్బంధం చేసిన ఒక రోజు తర్వాత ఈ నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ ఫరూక్ అబ్దుల్లా ఖన్యార్ క్రాసింగ్ నుండి ఒక ఆటోలో అమరుల స్మారకం వద్దకు ప్రయాణించగా, విద్యాశాఖ మంత్రి సకినా ఇట్టూ స్మారకచిహ్నం వద్దకు స్కూటీ సీటుపైకి ఎక్కి ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీనగర్ డౌన్‌టౌన్‌లో కన్యార్, నౌహట్ట రెండు వైపుల నుంచి అమరుల సమాధులకు దారితీసే రహదారులన్నింటినీ భద్రతా బలగాలు మూసివేయించాయి. ఒమర్ అబ్దుల్లా దళం పాత నగరంలోని ఖన్యార్‌కు చేరుకున్నాక ఒక కిలోమీటర్ దూరం నడుచుకుంటూ స్మశాన వాటిక వద్దకు చేరుకున్నారు. అయితే అక్కడ అధికారులు స్మశానవాటిక గేట్లకు తాళంవేసి ఉండటాన్ని గమనించారు. అయితే ముఖ్యమంత్రి ఒమర్‌అబ్దుల్లా మెయిన్ గేట్ ఎక్కి స్మశానవాటిక ప్రాంగణంలోకి ప్రవేశించి 'ఫతేహా' సమర్పించారు. చివరిగేట్ తెరవడానికి ముందే ఆయన భద్రతా సిబ్బంది, పలువురు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు కూడా అలాగే చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడుతూ అమరుల స్మశానవాటిక వద్దకు వెళ్లకుండా తనను, తన అనుచరులను నిలువరించే ప్రయత్నం చేశారని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, పోలీసులపై తీవ్రస్థాయిలో విమర్శల దాడికి దిగారు. భద్రత, చట్టం తమ బాధ్యత అని చెప్పుకునే వ్యక్తుల సూచనల మేరకు మాకు ఇక్కడ 'ఫతేహా' ఇవ్వడానికి అనుమతి ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఆదివారం మమ్ములను గృహనిర్బంధంలోనే ఉంచడం జరిగిందన్నారు. 'వాళ్ల ధైర్యం చూడండి, వాళ్లు ఈరోజు కూడా మమ్ములను ఆపడానికి ప్రయత్నించారు. మాపై దాడికి కూడా ప్రయత్నించారు. పోలీసులు కొన్నిసార్లు చట్టాలను కూడా మర్చిపోతారు. నన్ను ఈరోజు ఎందుకు ఆపారు?. నిన్న ఆ ఆంక్షలు ఎందుకు లేవు?'. అని ముఖ్యమంత్రి ఆగ్రహంతో ఊగిపోయారు. మేం బానిసలం కాదు. మేం ప్రజల సేవకులం. కానీ పోలీసులు యూనిఫారంలోనే ఉండి చట్టాన్ని ఎందుకు నాశనం చేస్తారో నాకు అర్థం కావడం లేదు' అని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు.

## నేడు శుక్లా బృందం భూమికి రాక

### వైద్యుల పర్యవేక్షణలో వారం రోజులు ఏకాంతవాసం



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐ ఎస్ ఎస్)లో అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు భూమికి తిరిగి వస్తారు. శుక్లాతోపాటు మరో మూడు దేశాలకు చెందిన వ్యోమగాములతో డ్రాగన్ అంతరిక్ష నౌక కాలిఫోర్నియా తీరంలో దిగుతుంది. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4.45 గంటలకు అంటే ముందుగా సిద్ధం చేసిన ప్రణాళికకు భిన్నంగా 10 నిమిషాలు ఆలస్యంగా డ్రాగన్ నౌక ఐ ఎస్ ఎస్ నుండి విడివడి తిరుగు ప్రయాణం ప్రారంభించింది. నలుగురు వ్యోమగాములూ మధ్యాహ్నం 2.27 గంటలకు డ్రాగన్ నౌకలోకి ప్రవేశించేముందుగా మిగిలిన ఏడుగురు తోటి వ్యోమగాములను ఆలింగనం చేసుకుని, కరచాలనాలతో వీడ్కోలు తీసుకున్నారు. వారిమధ్య కొత్త స్నేహాలు ఏర్పడ్డాయి. డ్రాగన్ నౌకఉపరితలం భూమి వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు 1600 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో ఉంటుంది. భూమికి 5.7 కి.మీ దూరంలోకి రాగానే మొదటి ప్యారాషూట్ తెరచుకుంటుంది. తర్వాత రెండు కి.మీ దూరంలోకి రాగానే రెండో ప్యారాషూట్ తెరుకుంటుంది. డ్రాగన్ నౌక వేగాన్ని నియంత్రించడానికి ఈ ప్యారాషూట్‌లు ఉపయోగపడతాయి. ఈ బృందం భూమికి చేరుకోవడానికి మొత్తం 22.5 గంటలు ప్రయాణం చేయాలి. దాదాపు 433 గంటలు లేదా 18 రోజుల పాటు ఈ వ్యోమగాముల బృందం ఐ ఎస్ ఎస్‌లో గడిపింది. ఈ స మయంలో 288సార్లు భూమిచుట్టూ పరిభ్రమ ణం చేశారు. అంటే జూన్ 26న డ్రాగన్ నౌక ఐ ఎ స్ ఎస్‌కు అనుసంధానమైన తర్వాత దాదాపు 70.60 లక్షల మైళ్ళు దూరం భూమిచుట్టూ తిరిగారు.

ఇక భవిష్యత్‌లో ఎంతోమంది భారత వ్యోమగాములు రోదసీ యాత్రలు చేసినాగానీ శుక్లా మొట్టమొదటి ఐ ఎస్ ఎస్ పర్యటన దేశ చరిత్రలో శిలాక్షరాలతో లిఖించబడుతుంది. భూమికి చేరుకున్న తర్వాత శుక్లా వారం రోజులపాటు క్వారంటైన్‌లో ఉంటారు. తిరిగి భూమ్యాకర్షణశక్తికి అలవాటుపడి ఆరోగ్యం పుంజుకునేవరకూ అంతరిక్ష వైద్య నిపుణుల పర్యవేక్షణలో వారు చెప్పినట్లు చేస్తారు. కాగా శుక్లా తల్లిదండ్రులు, కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు శుక్లాకు ఘన స్వాగతం ఏర్పాటు చేసేందుకు లక్నోలో బ్ర హ్మాండమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. శుక్లా రోద సీ ప్రయాణం నిమిత్తం భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) రూ.550 కోట్లు ఐ ఎస్ ఎస్‌కు చెల్లించింది. రోదసీలో భవిష్యత్ వ్యోమగాముల మనుగడకు సంబంధించిన అంశాలపై మొత్తం 60కి పైగా వివిధ రకాల ప్రయోగాలు ఈ నలుగురు వ్యోమగాముల బృందం చేసింది. ఈ ఎఎక్స్–4 మిషన్ ద్వారా శుక్లాతోపాటు నాసాకు చెందిన సీనియర్ వ్యోమగామి కమాండర్ పెగ్గీ విట్సన్ (అమెరికా), మిషన్ స్పెషలిస్టులు స్లోవోజ్ ఉజ్నాన్స్కీ–విస్నియెవ్స్కీ (పోలెండ్), టిబోర్ కపు (హంగేరీ)లు అంతరిక్ష కేంద్రంలో 60 కి పైగా ప్రయోగాలు చేశారు. శుక్లా బృందం బయలుదేరేముందురోజు ఆదివారంనాడు ఐ ఎస్ ఎస్‌లో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యోమగాములు ఎంతో భావోద్వేగాలకు గురయ్యారు. నేను ఎంతో ఆనందంగా గడిపారు, అందరితోకలిసి వృత్తి నైపుణ్యంతో పనిచేశాను'' అని వీడ్కోలు కార్యక్రమంలో శుక్లా తన భావోద్వేగాన్ని తోటి వ్యోమగాములతో పంచుకున్నారు. ఇది చరిత్రాత్మకమైన పర్యటన అని శుక్లా అన్నారు. 1984లో మొదటి భారతీయుడు రాకేశ్ శర్మ సోవియట్ యూనియన్ సహాయంతో రోదసీయాత్ర చేశారు.

## భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తే రక్షణ కల్పించలేం

### కార్టూనిస్ట్ హేమంత్ మాలవీయ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** అరెస్టు నుంచి తనకు రక్షణ క ల్పించాలని కార్టూనిస్ట్ హేమంత్ మాలవీ య సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. అతడికి అరెస్టు నుంచి రక్షణ కల్పించడానికి నిరాకరించింది. కొందరు కళాకారులు, కార్టూనిస్టులు, స్టాండప్ కమెడియన్ లు ఈ మధ్య భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆ ర్‌ఎస్‌ఎస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై గతంలో కేసు నమోదయ్యి ంది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలం టూ ఆయన వేసిన పిటిషన్‌ను విచారించి న సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. త దుపరి విచారణ మంగళవారానికి వాయి దా వేస్తున్నట్లు తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూని స్టు హేమంత్ మాలవీయపై కేసు నమోదయ్యింది. మధ్యప్రదేశ్ హైకోర్టులో అతడు ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. ఈనెల 3న పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం కార్టూన్ గీయడంలో ఆ యన విచక్షణ లేకుండా ప్రవర్తించాడని పేర్కొంటూ..దానిని తోసిపుచ్చింది. దీం తో మాలవీయ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దేశంలో కొవిడ్ ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ కార్టూన్ ప్రచురితమయ్యిందని హేమంత్ మాలవీయ సుప్రీం కోర్టుకు తెలిపారు. ఆ సమయంలో వ్యాక్సిన్ భద్రతపై వచ్చిన తప్పుడు సమాచారం, ప్రజల ఆందోళనల నేపథ్యంలో ఒక రాజకీయ నాయకుడు, పౌరుడికి టీకాలు వేస్తున్నట్లు వ్యంగ్య చిత్రాన్ని గీసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎవరినీ కించపరిచే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.


## ఘనంగా ఫ్రాన్స్ జాతీయ వేడుకలు



**పారిస్ :** ఫ్రాన్స్‌లో సోమవారంనాడు ఘనంగా జాతీయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 7000 మంది కవాతులు చేశారు. ఫ్రాన్స్‌లోని అన్ని పట్టణాలలో బ్రహ్మాండంగా ఉత్సవ వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అగ్నిజ్యోతి వెలిగించారు. ఫ్రాన్స్ రక్షణ రంగ వ్యయాన్ని భారీగా పెంచుతామని ఆయన ప్రకటించారు. ఈ ఏడాది ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబొవో సుబియంతో ఈ ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆసియాలో పెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, అతిపెద్ద ముస్లిందేశ ప్రతినిధిగా సుబియంతో ఈ వేడుకల్లో ప్రాతినిధ్యం వహించారు. త్రివిధ దళాలు తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించాయి. డ్రోన్లు, యుద్ధ విమానాలు హడావుడి చేశాయి. ఈఫిల్ టవర్ లైట్‌షో అందరినీ ఎంతగానో ముగ్ధులను చేసింది. 1789 జులై 14వ తేదీన ఫ్రెంచ్ రివల్యూషన్ జరిగింది. బాస్టిల్లే కోటను, బాస్టిల్లా జైలుపైనా భారీ దాడి చేశారు. జైలు గోడలు బద్దలయ్యాయి. ఈ విప్లవంతో రాచరిక వ్యవస్థ అంతమైంది. నెపోలియన్ రాజ్య అభ్యున్నతిని, పతనాన్ని చవిచూసిన ఫ్రాన్స్, ఆ తర్వాత రెండు ప్రపంచ యుద్ధాలను కూడా ఎదుర్కొంది. చివరకు 1958లో ఫిఫ్త్ రిపబ్లిక్ ఆవిర్భవించి ఈనాటికి ఫ్రాన్స్ ప్రస్తుత దశలో స్థిరత్వాన్ని సాధించింది.

## ఫోన్ సీక్రెట్ రికార్డింగ్స్ కూడా సాక్ష్యాలే

### భార్యాభర్తల విడాకుల కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
### దంపతుల మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని
### ఆ రికార్డింగ్స్ స్పష్టం చేస్తాయని వెల్లడి




**న్యూఢిల్లీ :** భార్యాభర్తల విడాకుల కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణించొచ్చని వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్స్ స్పష్టం చేస్తాయని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కోర్టు పక్కనబెట్టింది. కాగా, పంజాబ్‌లోని బతిండాకు చెందిన ఓ వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. తన పట్ల భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపించిన ఆయన.. అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులను సమర్పించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ ఆమె పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. తన సమ్మతి లేకుండా, తనకు తెలియకుండా ఆ సంభాషణలను రికార్డ్ చేశారని.. వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లేనని వాదించారు. ఆమె అభ్యర్థనను అంగీకరించిన హైకోర్టు.. ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణిస్తే.. వైవాహిక బంధాలు ప్రమాదంలో పడుతాయని, భాగస్వాములపై నిఘా పెట్టడాన్ని ప్రోత్సహించినట్లు అవుతుందని కొందరు వాదిస్తున్నారు. కానీ, ఆ వాదన సమర్థనీయమైనదని మేం భావించట్లేదు. ఒకరిపై ఒకరు నిఘా పెట్టే పరిస్థితికి వచ్చారంటే.. వారి మధ్య వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చు. పరస్పరం విశ్వాసం లేదని స్పష్టమవుతోంది. అందుకే ఆ రికార్డింగ్స్‌ను సాక్ష్యాలుగా పరిగణించుకోవచ్చు అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ విడాకుల కేసులో ట్రయల్ కోర్టు తమ విచారణ కొనసాగించొచ్చని తెలిపింది.


IV అదనపు జిల్లా మరియు సెషన్ల న్యాయమూర్తి (మహిళా న్యాయస్థానం) కోర్టులో: నల్గొండ

జ.న. 153 ఆఫ్ 2019

మధ్య:

**ముత్యాల బాబు మరియు ఇతరులు,**
**... పిటిషనర్లు/అప్పీలుదారులు**

మరియు

**ఆవుల లింగయ్య మరియు ఇతరులు**
**... ప్రతివాదులు/ప్రతివాదులు**

TO,

**ప్రతివాది నం. 2 :** ఆవుల మల్లమ్మ, భార్య / భర్త లేట్ ఎ. చిన్న ఇద్దయ్య, వయస్సు: 73 సంవత్సరాలు, పోగకువారిగూడెం, ఇంటి యజమాని రాంపురం గ్రామం, పి.ఎ. పల్లి మండలం మరియు నల్గొండ జిల్లా.

**ప్రతివాది నం. 4 :** ఆవుల చిన్న వెంకటయ్య, భార్య / భర్త లేట్ ఎ. చిన్న ఇద్దయ్య, వయస్సు: మేజర్, ఇంటి యజమాని రాంపురం గ్రామం, పి.ఎ. పల్లి మండలం మరియు నల్గొండ జిల్లా.

పైన పేర్కొన్న వాది సివిల్ అప్పీల్ **జ.న. 153 ఆఫ్ 2019** నల్గొండ కోర్టులో అప్పీల్ దాఖలు చేశారని గమనించండి మరియు ఆ దావాను 15-07-2025న ఉదయం 10-30 గంటలకు కోర్టు ముందు హాజరు కావాలని పోస్ట్ చేయబడింది. లేకుంటే ఈ విషయంపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకోబడుతుంది.

(కోర్టు ఆదేశం ప్రకారం)

సం/-
**మునగాల నారాయణ రావు,**
**న్యాయవాది,**
నల్గొండ.

నల్గొండ
తేదీ: 14-07-2025
సెల్: 9441913371

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 70 ఆర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

**ప్రజాపక్షం/గుండాల :** గుండాల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇసుక సిమెంటు సీకు నాణ్యమైన రేట్లకు లభిస్తున్నాయా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పర్మిషన్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు ఆర్థిక పరిస్థితులలో వెనుకబడినట్లయితే మహిళ సంఘాల ద్వారా లోన్ తీసుకుని కట్టుకోవాలని సూచించారు. భూభారతి రికార్డులను పరిశీలించి భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కాల్వ భూములలో డబల్ కట్ అయిన భూములను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. సిమెంటు, సీకు వ్యాపారులతో మాట్లాడి రేట్ల తగ్గింపు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు.






## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

### రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సాగర్ ఎడమకాలువ ఆయకట్టు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు నీటిని విడుదలను డిమాండ్ చేస్తూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్‌నీటి మట్టం 550 అడుగులకు పైగా ఉన్నదని, గత దశాబ్దకాలంలో ఎన్నడులేని విధంగా జూలై నెలలో 550 అడుగులకు నీరు చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయకట్టు పరిధిలో రైతాంగం వరినారు మళ్లు సిద్ధం చేసుకున్నారని, గత వారం రోజులుగా తీవ్ర ఎండలతో నారుమళ్లు ఎండిపోతున్నాయని, వాటి రక్షణ కోసం తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరారు. చివరి భూములు కూడా నీరు అందాలంటే కనీసం 5000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కత్తి శ్రీనివాసరెడ్డి యల్లబొయిన సింహాద్రి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, నల్లమేకల వెంకన్న, పంగా నర్సింహారావు, మాలోతు మంగ, జక్కుల అంజయ్య, మాతంగి రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులు అడ్డగింత



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల పరిధిలోని శివన్నగూడ బ్యాలెన్స్ సింగ్ పనులు ముంపు గ్రామమైన చర్లగూడెం గ్రామస్తులు సోమవారం తమకు పూర్తి నష్టపరిహారం,ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పనులను అడ్డుకుంటామని తేల్చి చెపారు.తమ భూములు,ఇండ్లు కోల్పోయిన తీవ్రంగా నష్టపోయామని నష్టపరిహారంతోపాటు ర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్యాకేజీలు నష్టపరిహారం కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని డబ్బులు రూపంలో చెల్లించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.ముంపు బాధితులు వల్లపు రామకోటి, కేశవులు, పగిళ్ల సైదులు, సత్యం, ఎల్లయ్య, సుగుణమ్మ, జంగమ్మ, భాస్కర్, పాల్గొన్నారు.

## నకిలీ పట్టాదారులను రికార్డుల నుంచి తొలగించాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం తీసుకవచ్చిన భూభారతి చట్టాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం డిప్యూటి తహసిల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కారణంగా రైతులు చాల నష్టపోయారని పట్టేదారులు పట్టాదారులు కాకుండా పోయారని, భూమిపైన ఉన్న కూడా పట్టా లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఉన్నదని, భూభారతి చట్టం ద్వారా మొత్తం భూములను సర్వే చేసి ఎవరైతే పట్టా లేకుండా ఉన్నారో వారికి పట్టాలను ఇచ్చి, నకిలీ పట్టాదారులను రికార్డుల నుంచి తొలగించి అసలైన పట్టేదారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, పోకల ఆంజనేయులు, ప్రధాని సైదులు, కుందూరు వెంకటరెడ్డి, ఈశ్వరచారి, దర్శన్ ఆచారి పాల్గొన్నారు.

## పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కొలనుపాక గ్రామములోని పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరీ చేసి, వెంటనే పట్టా ఇవ్వాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలేరు నిర్మాణ బాధ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలం, కొలనుపాక గ్రామములోని సర్వేనెంబర్ 8, ప్రభుత్వ ఖాళీ స్థలములో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను గుర్తించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కొలనుపాక గ్రామశాఖ, ఆలేరు మండల సమితి ఆధ్యర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపోరాటం చేసి ఎర్ర జెండాలను పాతినాము కానీ అట్టి జెండాలను రెవెన్యూ అధికారులు తొలగించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని కాలయాపన చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చి ఇంతవరకు ఇండ్ల స్థలాలు పేదలకు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా తమరు ప్రభుత్వ పక్షాన అట్టి స్థలాన్ని అర్హులైన పేదలకు పంపిణీ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, చౌడబోయిన పరుషరాములు, రైతు సం ఘం మండల అధ్యక్షులు తెడ్డు అంజనేయులు, మండల నాయకులు దార ఓదయ్య, ఆలేరు సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, కొలనుపాక గ్రామశాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి పాల్గొన్నారు.



## సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభకు ముస్తాబైన దేవరకొండ

ఉద్యమాల కేంద్రమైన దేవరకొండలో జూలై 15న సిపిఐ నల్లగొండ జిల్లా 23వ మహాసభ జరుగుతున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 64 మండలాలు12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా జిల్లాను విభజించి అదనంగా రెండు జిల్లాలు( సూర్యాపేట, యాదాద్రి భువనగిరి)ఏర్పాటుజరిగినవి. ప్రస్తుతం 34 మండలాలతో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో రాష్ట్రంలోని అతి పెద్ద జిల్లాగా నల్లగొండ ఉన్నది.

నేడు జిల్లా 5 వ మహాసభకు దేవరకొండ ఆతిథ్యమిస్తుంది.

**దేవరకొండ చారిత్రిక నేపథ్యం :** 13వ శతాబ్దంలో రేచర్ల వెలమరాజులు దేవరకొండను రాజధానిగా చేసుకుని దాదాపు 300 సంవత్సరాలు పాలించినట్టు.. వారే దేవరకొండ పట్టణానికి దగ్గరలో మూడు కొండలతో చుట్టబడిన ఒక కొండపై శత్రువులకు దుర్భభేద్యమైన కోటను ఉప్పు వాగు స్వర్ణముఖి వాగుల నడుమ 520 ఎకరాల విస్తీర్ణములో 500 మీటర్ల పై ఎత్తులో నిర్మించారని చారిత్రిక ఆధారాల బట్టి తెలుస్తున్నది. ఈ గుట్టలను (దేవుని గుట్టలు) కలుపుతూ దేవరకొండ ఖిల్లాను(కోటా) నిర్మించారు. కాలక్రమేణా దేవరకొండగా పిలువబడుతుంది.

1948 సెప్టెంబర్ 17న నిజాం ప్రభువు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడంతో యూనియన్ సైన్యాలు, పోలీసులు.. కమ్యూనిస్టుల పైన సాయుధ కమ్యూనిస్టు దళాల పైన నిర్బంధాలు అరెస్టులు, కనిపిస్తే కాల్చివేతలు తీవ్రం కావడంతో హుజూర్‌నగర్, సూర్యాపేట ప్రాంత దళాలు కృష్ణపట్టి ద్వారా అడవి దేవులపల్లి, పెద్ద మునగాల ప్రాంతాలకు షెల్టర్స్ కోసం రహస్యంగా వచ్చాయి. నల్లగొండ ప్రాంతంలో ఉన్న దళాలు మునుగోడు, చింతపల్లి ప్రాంతాల గ్రామాలకు ఘుడియగౌరారం, పడమటిపల్లి, కందుకూరు గ్రామాలకు రావడం వారికి ఈ ప్రాంతంలో షెల్టర్స్ ఇవ్వడం, ఆహారాన్ని అందించడంతో ఈ ప్రాంత యువకులు కమ్యూనిస్టుల పట్ల ఆకర్షింపబడ్డారు. వారు రహస్యంగా ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ శిబిరాల్లో కూడా పాల్గొన్నారు. 1948–50 సం.రాలలో ఈ ప్రాంతములో అనేక గ్రామాలలో దళాలు పర్యటించటం జరిగింది. ఆ విధంగా ఆకర్షింపబడిన వారిలో పల్లా పర్వత రెడ్డి, ఉజ్జిని నారాయణరావు, బొడ్డుపల్లి రామశర్మ, పగిడి మర్రి మల్లప్ప, మాధవరం రాంరావు తదితరులు ఉన్నారు. 1951లో దేవరకొండలో 5 గురితో కమ్యూనిస్టు శాఖ ఏర్పాటయింది. 1952 లో జరిగిన ఎన్నికల్లో అనేకమంది యువకులు పిడిఎఫ్ నుండి పోటీ చేసిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అనంతరామారావును గెలిపించుకున్నారు. అదేవిధంగా పెద్ద మునుగల్ నుండి కె. వెంకట్రామారావును గెలిపించుకున్నారు(వారు రాజీనామా చేశారు). చిన్న కొండూరు నుండి కంచనపల్లి చిన వెంకట్రామారావును గెలిపించుకున్నారు. దానితో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.






1953లో సిపిఐ దేవరకొండ తాలూకా కమిటీ 25 మంది సభ్యులతో ఏర్పాటయింది. 1953లో పానగల్లులో జరిగిన నల్లగొండ జిల్లా నిర్మాణ మహాసభకు ఈ ప్రాంతం నుండి ఐదుగురు సభ్యులు పాల్గొన్నారు. 1959 లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 18 మంది సర్పంచులు చింతపల్లి సమితికి అదేవిధంగా దేవరకొండ సమితికి ఎన్నిక కాబడ్డారు. 1962 లో జరిగిన శాసనసభ ఎన్నికలకు దేవరకొండ నుండి ఎలిమినేటి పెద్దయ్య, పెదవుర నుండి పల్లా పర్వత రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైనారు. 1962–72 మధ్యకాలంలో దేవరకొండ చింతపల్లి సమితి ప్రాంతంలో సిపిఐ రైతు సంఘం పేరుతో విస్తృతంగా పోరాట కార్యక్రమాలు చేపట్టడం మూలంగా దేవరకొండ తాలూకాలో 100కు పైగా గ్రామాల్లో సిపిఐ శాఖలు ఏర్పడినవి. 1971లో దేవరకొండ సమితికి పల్లా పర్వతరెడ్డి, దేవరకొండ భూతనఖా బ్యాంకు వైస్ చైర్మన్ గా ఉజ్జిని నారాయణరావు ఎన్నికయ్యారు. 1964 సిపిఐ లో చీలిక నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమం నిట్ట నిలువునా చీలిపోయింది. కానీ దేవరకొండ ప్రాంతంలో మొత్తం నాయకత్వం సిపిఐ తోనే కొనసాగింది. 1972 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నుండి బొడ్డుపల్లి రామశర్మ గెలుపొందారు. 1978 నుండి దేవరకొండ ఎస్టీ నియోజకవర్గముగా కొనసాగుతుంది. మండల వ్యవస్థ ఏర్పాటుతో 1986 జరిగిన ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో సిపిఐ గెలిచిన నలుగురు మండల అధ్యక్షులలో..3 మండలాలు(దేవరకొండ, డిండి, చందంపేట) నుండి పల్లా వెంకట్ రెడ్డి, ఎలిమినేటి పెద్దయ్య, పల్లా లక్ష్మారెడ్డి దేవరకొండ తాలూకా నుండి గెలుపొందారు. ఆ తదుపరి కాలంలో జరిగిన 11 శాసనసభ ఎన్నికల్లో ఏడుసార్లు సిపిఐ అభ్యర్థులు గెలుపొందారు. ప్రస్తుతము ఈ ప్రాంత పార్టీ సభ్యత్వం 3 వేల వరకు ఉన్నది.

సిపిఐ నిర్వహించిన ఉద్యమాలు: దేవరకొండ తాలూకా తలాపుగా ప్రవహిస్తున్న కృష్ణా జలాలు అందించాలని ఈ తాలూకాలో పెద్ద ఎత్తున 1975 నుండి అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగింది. ఈ ఉద్యమాల ఫలితంగానే 1978 లో తెలంగాణ ఉద్యమ నాయకుడు మర్రి చెన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వెలుకబడ్డ నల్లగొండ జిల్లాలో దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు కృష్ణా జలాలు అందించే విధంగా పథకాన్ని చేపట్టాలని నిపుణుల కమిటీ వేయటం.. కమిటీ ఎస్ఎల్బీసీ సొరంగ పథకం చేపట్టాలని, అదేవిధంగా మహబూబ్‌నగర్ ప్రాంతానికి భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా కృష్ణ నీటిని అందించాలని నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో క్షామ పీడిత ప్రాంతంగా గుర్తించబడిన దేవరకొండ, చింతపల్లి సమితి ప్రాంత గ్రామాలకు కృష్ణా జలాలు అందించాలని సిపిఐ దేవరకొండ తాలూకా సమితి ఆధ్వర్యంలో 1100 ఎడ్ల బండ్లతో 1980 లో దేవరకొండ పట్టణంలో భారీ ప్రదర్శన చేయడం జరిగింది. దీంతో ఆనాటి ముఖ్యమంత్రి టి అంజయ్య ఎస్ఎల్బిసి సొరంగ పథకానికి శంకుస్థాపన చేశారు. 1983లో అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు తిరిగి శంకుస్థాపన చేస్తూ నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని దేవరకొండ బహిరంగ సభలో ప్రకటించారు.

1969–70 భూపోరాటంలో దేవరకొండ తాలూకాలో దాదాపు రెండువేల పైగా ఎకరాలను వివిధ గ్రాలలో పేదలకు పంచడం జరిగింది. 2003 లో ఎస్ ఎల్ బి సి పూర్తి చేసి, నక్కల గండి నుండి లిఫ్ట్ ద్వారా డిండి ప్రాజెక్టును నింపి నీరందించాలని డిండి ప్రాజెక్టు నుండి నల్లగొండకు సిపిఐ రాష్ట్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి నాయకత్వాన 500 మంది కార్యకర్తలతో 160 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టటం జరిగింది. 2009లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని హైదరాబాద్ అసెంబ్లీ వరకు పాదయాత్ర చేపట్టటం జరిగింది.

ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు లభించాలని, ఎస్ ఎల్ బి సి త్వరగా పూర్తిచేయాలని, డిండి ఎత్తిపోతల పథకానికి పూర్తి నిధులు విడుదల చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లోని గ్రామాలకు ..3.2 లక్షల ఎకరాలకు సాగునీరు, 520 గ్రామాలకు త్రాగునీరు అందించాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

## ముదిగొండ అరుణశోభితం

### నేడు ముదిగొండ మందడి నరసింహారెడ్డి ప్రాంగణం (సాయిరాం ఫంక్షన్ హాల్)లో సిపిఐ జిల్లా 23వ మహాసభ

### హాజరు కానున్న జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వం,ప్రతినిధులు



**ప్రజాపక్షం/దేవరకొండ:** సిపిఐ నల్లగొండ జిల్లా 23వ, మహాసభ నేడు మంగళవారం దేవరకొండలో జరుగుతున్నాయని. దేవరకొండ పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి ఎర్ర జెండాలు, తోరణాలు, ఫ్లక్సీలతో ఏరుపు మయంగా మారింది.చాలా సంవత్సరాల తర్వాత దేవరకొండలో జిల్లా మహాసభ జరుగుతున్న సందర్భంగా దేవరకొండ లో ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు.ఏర్పాట్లను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి ఆయన మాట్లాడుతూ సిపిఐ జిల్లా 23వ మహాసభ మందడి నరసింహారెడ్డి ప్రాంగణం (సాయిరాం నా ఫంక్షన్ హాల్)లో జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులు పాల్గొంటున్నారని,జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలలో రూపొందిస్తామని అన్నారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఎన్నో పోరాటాల చరిత్ర గల దేవరకొండ కిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. నల్లగొండ జిల్లా ప్రజల దీర్ఘకాలిక సమస్య అయిన సాగు తాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఎస్ఎల్బీసీ సొరంగం ,డిండి లిఫ్ట్ ఎత్తిపోతలు త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పలుమార్లు ఎమ్మెల్యే గెలిచిన దేవరకొండ నియోజకవర్గం లో మరోసారి ఎర్రజెండా ఎగరవేయడం కోసం కోసం ఈ మహాసభలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,కేశవరెడ్డి,పల్లా రంగారెడ్డి, పట్టణ కార్యదర్శి వలమల ఆంజనేయులు, కే. యాదయ్య,కే.బారేములు, ముడీ రాజు, ఏ.మల్లయ్య. శివకుమార్ వినోద్ మహేష్, వెంకట్ రెడ్డి, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫుడ్ పాయిజన్ ఘటనపై విచారణ

### ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుడిమాండ్

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలంలోని ముదిగొండ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల ఆంజనేయులు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం సంబంధిత వార్డెన్ పట్టించుకోకపోవడం విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం వలనే ఈ సంఘటన జరిగిందని ఆయన అన్నారు వార్డెన్ విధులకు హాజరు కాకపోవడంతో గతంలో కూడా ఇలాంటి సమస్యలు వచ్చాయని మళ్లీ ఇలాంటి ఘటన లేకుండా అమృతం కావడం అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని ఆయన అన్నారు. సోమవారం దేవరకొండ నియోజకవర్గంలో ముదిగొండ లో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాల లో సుమారు 15 మంది గిరిజన బాలికల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటన పైన విచారణ జరిపించాలని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని, సంబంధిత వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామన్నారు.

## ఖాళీ అయిన ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి!

### హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని ఆదేశం!

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ పదవి లేనట్టేనని మార్కెటింగ్ శాఖ అధికారులు తేల్చేశారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో వైస్ చైర్మన్ అభ్యర్థి పచ్చిమట్ల మధర్ గౌడ్ సమర్పించిన ధృపత్రాలలో మార్కెటింగ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ధృవపత్రాలు సమర్పించారని అందుకు ఆయన ఎన్నిక చెల్లదని తుర్కపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులు గంధమల్ల గ్రామ మాజీ సర్పంచ్ సాగర్ల పరమేష్ 2024లో తెలంగాణ హైకోర్టులో వాజ్యం దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న సింగిల్ బెంచ్ ధర్మాసనం డబ్ల్యూ పి నెంబర్ 35311/2025 ద్వారా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొలగిస్తున్నట్లు తేదీ 2/5/2025 న ఉత్తర్వులు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మాదర్ గౌడ్ హైకోర్టు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించాడు. అన్నింటినీ పరిశీలించిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును నిలిపివేస్తూ మరోసారి పరిశీలించి విచారించాలని తిరిగి కింది కోర్టును ఆదేశించింది. వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో సమర్పించిన ధ్రువపత్రాలన్నిటిని పరిశీలించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం మరోసారి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నిక చెల్లదని తీర్పును వెలువరించింది. ఇట్టి ఆదేశాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కు ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ గారి కార్యాలయం నుంచి తేదీ 5/7/2015న యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారికి, ఆలేరు మార్కెట్ శాఖ కార్యదర్శి కి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు జారీ చేసిన విషయమై ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పద్మజను ప్రజాపక్షం వివరణ కొరగా ఉత్తర్వులు అందింది నిజమేనని తెలిపారు.




## బాలెంలలో 'చెత్తపై స్పెషల్ వేస్ట్ ఆడిట్'

### మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** బాలెంలలో చెత్తపై స్పెషల్ వేస్ట్ ఆడిట్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి కోరారు. సోమవారం మున్సిపల్ 100 రోజుల ప్రణాళికలో బాగంగా సూర్యాపేట సమీపంలోని బాలెంల గ్రామంలోని సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో మున్సిపల్ కమిషనర్ స్పెషల్ వెస్ట్ ఆడిట్ చేపట్టారు. వాతావరణ పరిరక్షన, ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మున్సిపాలిటి చెత్త నిర్వహణలో విధానాల్లో పారదర్శకత పెంచే కృషిలో ఈ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెత్తలో మిగులు ఉన్న పదార్థాలు, వాటి వర్గీకరణ, రీసైక్లింగ్ అవకాశాలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇందులో తడిచెత్తను కంపోస్టింగ్‌కు, పోడి చెత్తను పునఃచర్యల కోసం వేరుచేసే పద్ధతులపై కార్యచరణ రూపొందిస్తు న్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు మిషన్ క్లీన్ సిటిస్ లక్ష్య సాధనకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఇలాంటి ఆడిట్లు నియమిత కాల వ్యవధిలో నిర్వహిస్తూ మరింత సమర్థవంతమైన స్మార్ట్ వెస్ట్ మేనేజ్‌మెంట్ వైపు పురపాలక సంస్థ దృష్టిసారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తి కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

### మాజీ మంత్రి దామోదర్ రెడ్డి వర్గీయుల ఫ్లెక్సీలు చించివేత

### ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయుల పనేనని ఆరోపణ

**ప్రజాపక్షం/సూర్యాపేట(తిరుమలగిరి):** తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల మధ్య మరోసారి వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు గత కొంత కాలంగా రెండు వర్గాలుగా విడిపోయి పార్టీ కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి వర్గీయులు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పెద్ద ఎత్తున స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సోమవారం తెల్లవారుజామున వాటిని గుర్తు తెలియని కొందరు వ్యక్తులు చించివేశారు. కాగా ఈ పని చేసింది ఎమ్మెల్యే మందుల సామేల్ వర్గీయులే చేసి ఉంటారని దామోదర్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందిన సామేల్ మొదటి నుండి పార్టీకి అండగా నిలిచిన వారిని కాదని తనతో పాటు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో వలస వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయం పార్టీ అదిష్టానం దృష్టికి తీసుకెళ్లిన పాత, కొత్త నాయకుల మధ్య నెలకొన్న పంచాయతీని మాత్రం పరిష్కరించకపోవడంతో రోడు రోజుకు వర్గవిభేదాలు పెరిగిపోతున్నాయి. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అనుచరులే తనను కావాలని ఇబ్బంది పెడుతున్నారంటూ ఎమ్మెల్యే తాను దళితున్ని కావడంతోనే ఇలా చేస్తున్నారని ఎదురుదాడికి దిగిన పరిస్థితి. గతంలో బహబాహిగా తలపడ్డ ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. నేడు ఫ్లెక్సీల చించివేతతో మరోసారి నాయకుల వర్గవిభేదాలు బయటపడ్డాయి. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో ఇది పార్టీకి నష్టం చేకూర్చేలా ఉందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



## ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం, సైకిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/అశ్వాపురం :** అశ్వాపురం మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలనందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ఐటిసి ద్వారా సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో సైకిళ్ళను విద్యార్థినీలకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనాలు పెంచే ఉద్దేశంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని, మానవుని మనుగడకు అవసరమైన వాటిలో అతి ముఖ్యమైనవి చెట్లు అని, చెట్ల ఆవశ్యతకను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఐటిసి కంపెనీ ద్వారా అశ్వాపురం మండలంలోని అన్ని పాఠశాలల్లో గిరిజన విద్యార్థినీలు ఎవరైతే ఉన్నారో వారికి సైకిళ్ళు బహుకరించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఎంఆర్‌వో మణిధర్, ఎంపివో ముత్యాలరావు, ఎంఇవో వీరస్వామి, ఎఫ్ఆర్‌వో రమేష్, ప్యాక్స్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు యోగిత వేణి, అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపుల్లో జాప్యం తగదు

ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం :** తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మగృహ పథకంలో పనులు పూర్తిచేసుకుంటున్న అబ్ధిదారులు బిల్లులు చెల్లింపుల్లో అధికారుల జాప్యం తగదని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కమలాపురం, ఎర్రబోరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మంజూరైన మొదటి విడుత ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల పనులు పూర్తి చేస్తున్నప్పటికీ బిల్లు విడుదల కావండం లేదని సమస్యను ఆయన దృష్టి తీసుకు వెళ్లారు. ఈ విషయంపై స్పందించి హౌజింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. బిల్లులు విషయయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.

అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార్లు, మండల కాంగ్రేస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

ఐటిడిఏ పిఓ రాహుల్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ పరిధిలోని గిరిజన గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల నుండి ఐటిడిఏ పిఓ రాహుల్ వినతులు స్వీకరించారు. గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం అందించిన దరఖాస్తులను క్షుణ్ణగా పరిశీలంచిన ఆయన ఆయా శాఖల అధికారులకు బట్వాడా చేశారు. అనంతరం పిఓ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలు పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ఏ కారణం చేతైనా సమస్యలు పరిష్కరించడానికి వీలు కాకుంటే వెంటనే దానికి సంబంధించి ఫైల్ సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, ఏఓ సున్నం రాంబాబు, ఎస్ఐ భాస్కర్‌తో పాటు ఇతర అధికారులు భాస్కర్, ఉదయ్, రాంబాబు, లక్ష్మీ నారాయణ, వేణు, అనసూయ, ఆదినారాయణ, హరికృష్ణ, ప్రమీలా బాయ్, నర్సింహారావు, మోహన్, భార్గవ్, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** టూ వీలర్ మెకానిక్ కుటుంబానికి ఖమ్మం జిల్లా టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ తరుపున ఆర్థిక సాయం అందించారు. ఖమ్మం నగరానికి చెందిన టూ వీలర్ మెకానిక్ బుజ్జి నవీన్ గత ఏడేళ్లుగా మండే నర్సింహారావు వద్ద వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా దానవాయిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలై చికిత్స పొందుతూ మృతిచెందాడు. వారి ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని ఖమ్మం నగర మెకానిక్ సోదరులు రూ.30వేలు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాఫర్ రూ.10వేలు మొత్తం రూ.40వేలను సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో నవీన్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ యూనియన్‌లో సభ్యత్వం కలిగిన ప్రతి మెకానిక్ సోదరునికి యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లింగనబోయిన మురళి, కోశాధికారి బల్లి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, మండే శ్రీనివాసరావు, గౌరీప్రసాద్, అన్నదేవర భద్రయ్య, ఉపేందర్, దేవేందర్, కుమార్, రబ్బాన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి రిమాండ్



### కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో హత్యానేరం కేసు

వైరా ఎసిపి రెహమాన్ వెల్లడి

**ప్రజాపక్షం/కొణిజర్ల :** భార్యను హత్యచేసిన కేసులో నిందితుడిని కొణిజర్ల పోలీసులు సోమవారం రిమాండ్ చేశారు. వైరా ఎసిపి రహేన్. సిఐ సాగర్, కొణిజర్ల ఎస్సై సూరజ్ తోకలిసి పత్రికా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామేపల్లి మండలం మండలంకు చెందిన భూక్యా మదన్ ఏన్కూరు మండలానికి చెందిన మహిళను వివాహంచేసుకొని పిల్లలు పుట్టడంలేదన్న కారణంతో పెళ్లయిన నాలుగేళ్లకే ఆమెకు విడాకులు ఇచ్చాడు. టెకుల తండాకు చెందిన భర్తను వదిలేసి ఇద్దరు పిల్లలున్న భూక్యా హస్లీ(40) తో పరిచయం పెంచుకొని ఆమెను తీసుకొని కొణిజర్ల మండలం విక్రమ్‌నగర్ బంధువుల ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఆరు సంవత్సరాలుగా ఆమెతో సహజీవనం కొనసాగిస్తున్నాడు. ఈమెకు కూడా పిల్లలు పుట్టకపోవడంతో మరో మూగమ్మాయిని పెండ్లిచేసుకొని ముగ్గురూ ఒకే ఇంట్లో కాపురం చేస్తున్నారు. మూగమ్మాయికి సహజీవనం చేస్తున్న హస్లీకి తరచు గొడవలు పడుతుండటంతో ఇద్దరిలో ఒకరిని హతమార్చాలని పథకం వేశాడు. దీంతో ఆమెను మట్టుబెట్టేందుకు కొణిజర్లకు చెందిన తమ్మిశెట్టి నరసింహారావు, చల్లా నాగేశ్వరరావులతో లక్ష రూపాయలకు ఒప్పందం చేసుకున్నాడు. ఈక్రమంలోనే సహజీవనం చేస్తున్న హస్లీతో నీకు మూగమ్మాయికి పడటంలేదుగదా ఆమెను ఏదోఒకటి చేద్దామని నమ్మించి ముందుగానే ప్లాన్ చేసుకున్న ప్రకారం ఆటోమాట్లాడుకొని ఆమెను ఆటోలో ఎక్కించుకొని సూర్యపేట జిల్లా చింతలపాలెం పోలీస్‌స్టేషన్ పరిదిలో కిష్టాపురం గ్రామసమీపంలో అడివిలోకి తీసుకెళ్లారు. ఆమెకు విషం ఇచ్చి గొంతునులిమి చంపేశారని తెలిపారు. మృతురాలి కూతురు మృతురాలికి రోజు ఫోన్‌లో మాట్లాడుతుంది. వారం రోజులునుంచి ఫోన్ మాట్లాడకపోవడంతో కూతురుకు అనుమానం వచ్చి విక్రమ్‌నగర్ వెళ్లి మదన్ తల్లిగురించి అడగగా అతను సరిగ్గా స్పందించకపోవడంతో 11వ రోజు కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు మదన్‌ను విచారించగా పోలీసు విచారణలో నేరం ఒప్పుకున్నాడు. ఆమెను చంపిన ప్రదేశానికి చేరుకొని మృతదేహం వద్ద పంచనామా చేసి మృతదేహానికి ఆమె కుటుంబసభ్యులకు అప్పగించాడని తెలిపారు. 24 గంటల్లో కేసును చేధించిన కొణిజర్ల ఎస్సై జి.సూరజ్‌ను ఎసిపి అభినందించారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్

విద్యార్థులకు పుస్తకాల పంపిణి

**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి నాగారం పాఠశాలలో కొల్లి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు సోమవారం నోట్‌బుక్స్ పంపిణి చేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మాట్లాడుతూ,విద్యతోనే ఉజ్వలమైన భవిష్యత్‌ను పొందుతారని తెలిపారు. చదువును ఇష్టపడుతూ కష్టపడి చదవాలన్నారు. మీపై నమ్మకంతో ఉన్న తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాజులు, పద్మావతి, స్వాతి, ఏఏపిసి విఠ చైర్మన్ సత్యవతి, డి. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణలో పుట్టినందుకు గర్వించేలా కార్యాచరణ

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

మంజూరు పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/ఖమ్మం/చింతకాని :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఆత్మగౌరవంతో జీవిస్తూ ఈ గడ్డపై పుట్టినందుకు గర్వపడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. సోమవారం మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో విక్రమార్క పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు అందించడంతో పాటు చింతకాని మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సభలో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉండరాదన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టామని రూ.22వేల కోట్లతో ఈ ఏడాది 4.50లక్షల ఇండ్లు నిర్మించనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర నిర్వహించానని ప్రజలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు చూసి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక పథకాలను తీసుకు రావడం జరిగిందన్నారు. 93లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్నబియ్యాన్ని రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. రూ.500గ్యాస్ సిలెండర్‌పై సబ్సిడీ ఇస్తుండగా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. మహిళల కోసం ప్రత్యేక పథకాలను ఏర్పాటు చేసుకున్నామని రూ.632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని విక్రమార్క తెలిపారు. 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను నిలుపుదల చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే రూ.21,632 కోట్ల వడ్డీ లేని రుణాలను అందించామని, ఐదేండ్లలో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తామని విక్రమార్క స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక చేయూత కోసం సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మధిర నియోజకవర్గంలో రెండు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేశామన్నారు. విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు రైతులు ముందుకు వస్తే ఎకరాకు ప్రతి ఏడాది రూ.35వేల కౌలు చెల్లిస్తామన్నారు. మహిళలను భాగస్వాములను చేసి వ్యాపారాభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని విక్రమార్క తెలిపారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఒకప్పుడు ప్రైవేటు కంపెనీలకు ఇచ్చేవారని, ఇప్పుడు డ్వాక్రా మహిళల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే సమాజం ఆర్థికంగా బలపడుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సెర్ప్ సిఈవో దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయాన్ని అందరికి పంచుదామనే నినాదంతో మహిళ సంఘాల్లో నూతన సభ్యులను చేర్చాలని 60 ఏళ్లు దాటిన వారికి ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పి సిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, డిపివో ఆశాలత తదితరులు పాల్గొన్నారు.



## మేక పాలు ఎంతో శ్రేష్టం

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఆవు, గేదె పాలకంటే మేక పాలే ఎంతో శ్రేష్టమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్టులో మహిళాశక్తి క్యాంటీన్‌లో మేకపాల విక్రయాల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళాశక్తి క్యాంటిన్ సభ్యులతో ముచ్చటించి విక్రయాల వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్‌కు మహిళాశక్తి మేకపాల కేంద్రం వారు ఇచ్చిన మేకపాలను ఆయన సేవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు తాగించాలని, ఇవి ఎంతో శ్రేష్టమైనవన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల మేకలున్నాయని, ప్రస్తుతం మార్కెట్లో ఆవు, గేదె పాలు లీటర్ ధర రూ.80లు ఉందని, అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చన్నారు. జిల్లాలో రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించిప్పటికీ రైతులకు రూ.3వేల నుండి రూ.4వేల వరకు ఆదాయం వస్తుందన్నారు. మేకపాల విక్రయాల ద్వారా జిలాల్లో ఏటా రూ.50 కోట్ల వ్యాపారం సాగుతుందని, జిల్లాలో మేకల పెంపకానికి, పశుగ్రాసానికి అనువైన వాతావరణం ఉందన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని, మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చన్నారు. రైతులు ఈ దిశగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి డా.వెంకటేశ్వర్లు, డా.అనందరావు, బాలకృష్ణ, రామకృష్ణ, సంతోష్, గోపాలమిత్ర సత్యనారాయణ, మహిళాశక్తి క్యాంటిన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి



**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం గుడితండాకు చెందిన కొత్తూరు వీరమ్మ తనకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం నగరం జెడ్పి కాలనీకి చెందిన సరికొండ జానకి రామరాజు తన ఇంటి నెంబర్‌పై వేరే వారి పేరు వస్తుందని తమ పేరు వచ్చేవిధంగా చూడాలని దరఖాస్తు చేశారు. సింగరేణి మండలం చీమలపాడుకు చెందిన తాటి అనంతరాములు సర్వే నెం. 154/2 నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఖమ్మం వైఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన బి. ప్రవళిక డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సి కాలనీవాసి స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేశారు. ఆయ దరఖాస్తులను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కె. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు

## ఉస్మాన్ ఖాన్‌కు 'జీవన సాఫల్య పురస్కారం'

**ప్రజాపక్షం/ములకలపల్లి :** ప్రముఖ కాలమిస్టు, కవి, రచయిత, అనువాదకులు యండి ఉస్మాన్‌ఖాన్‌కు ప్రతిష్టాత్మక గిడుగు వెంకట రామమూర్తి జీవన సాఫల్య జాతీయ సాహితీ సేవా పురస్కారం 2025 ప్రకటించారు. ఈనెల 20వ తేదీన హిందూపురంలోని సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్‌లో భారత సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి గోపాల గౌడ చేతుల మీదుగా ఉస్మాన్ ఖాన్‌కు ఈ అవార్డును అందజేయనున్నారు. తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించుకున్న గిడుగు వెంకట రామమూర్తి స్మరణలో ప్రతి సంవత్సరం ఈ అవార్డు అందజేస్తుంటారు. యండి ఉస్మాన్ ఖాన్ తన రచనల ద్వారా తెలుగు, ఉర్దూ భాషలో అనేక సామాజిక సమస్యలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉస్మాన్ ఖాన్ గత మూడున్నర దశాబ్దాలుగా తెలుగు, ఉర్దూ భాషల్లో సాహిత్యరంగానికి సేవలందిస్తున్నారు. భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ, సత్యసాయి రచయితల సంఘం, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. భారత సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలగౌడ, ప్రముఖ గజల్ దిగ్గజం గజల్ శ్రీనివాస్, ఆచార్య రవిశంకర్ గురూజీ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మెళవాయి గోవింద రెడ్డి, విశ్వవిజ్ఞాన విద్యాపీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా తదితరులు పాల్గొంటారు. జస్టిస్ గోపాల గౌడ చేతుల మీదుగా ఉస్మాన్ ఖాన్‌కు అవార్డు ప్రధానం జరగనుందని నిర్వహకులు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** మండల పరిధిలోని బేతుపల్లి, గంగారం మత్స్యశాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘంలో ఇటీవల కాలంలో మృతి చెందిన పలు కుటుంబాలు రూ.9వేల ఆర్థిక సాయం చొప్పున 6 మందికి రూ. 54 వేలు ఆర్థిక సాయంగా సోమవారం అందజేశారు. సహకార సంఘం సభ్యులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి, మాజీ వైస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు దాసరి మధు మోహన్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సొసైటీ అధ్యక్షులు వూకే కన్నారావు, కాకా రామచంద్రరావు, కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వూకే చలమారావు, మాజీ డైరెక్టర్ సోయం కోటేశ్వరరావు, సోయం వెంకటేశ్వరరావు, సవలం నాగరాజు, వూకే విజయరావు, వూకే.వినయ్, పొట్ట శ్రీను, వూకే సింగరాజు, వూకే సత్యనారాయణపాల్గొన్నారు.

# సిపిఐని మరింత బలోపేతం చేద్దాం

ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్

**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** కొత్తగూడెం పట్టణంలోని 30 డివిజన్ నందు సోమవారం నాడు సిపిఐ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు మాజీ కౌన్సిలర్ కళ్యాణి అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెంలో సిపిఐ అనేక పోరాటాలను నిర్వహించిందని గుర్తుచేశారు. ప్రజా శ్రేయస్సు ముఖ్యమని, పోరాడే జెండా సిపిఐదేనని అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఏ ఎన్నికలల్లోనైనా సిపిఐ సత్తా చాటుతూనే వస్తుందన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కూనమనేని గెలుపులోను కొత్తగూడెం నియోజకవర్గ ఓటర్ల పాత్ర ఘననీయమైనదని కొనియాడారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో సిపిఐ పార్టీ నిరుపేదల పక్షాన నిలబడి వేల మందికి ఇళ్ల స్థలాలను పంచిన ఘనత ఉన్నదన్నారు. కార్మిక హక్కుల చట్టాలను కాపాడుతూ ఎల్లవేళలా కార్మిక శ్రేయస్సు ముఖ్యమని భావిస్తూ పనిచే బలమైన నాయకత్వాన్ని కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన మరోసారి గణస్వరంతో చెప్పారు. నూతనంగా ఎన్నికైన శాఖ సభ్యులకు నాణ్యమైన రాజకీయ సలహాలను అందించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా నూతన శాఖ కమిటీని ఏర్పాటు



చేశారు. శాఖ కార్యదర్శిగా గుమ్మడవెల్లి దుర్గారావు, సహాయ కార్యదర్శులుగా అమన్, స్వర్ణలత, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఓర్సు మల్లయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, పోతు పురుషోత్తం, చారి నేరెళ్ల రమేష్, ఈశ్వర్, పోలిశెట్టి రమేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌తోనే పేద వాడి

## సొంతింటి కల సాకారం

**ప్రజాపక్షం/మధిర రూరల్ :** తెలంగాణ ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసన సభ్యులు మల్లు భట్టివిక్రమార్క సౌజన్యంతో మధిర మండలం రొంపిమళ్ళ గ్రామంలో మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే పేదవాడి సొంతింటి కల సాకారమైందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోట్ల రూపాయల నిధులు మంజూరుచేసి మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఎఇ అక్తర్, ఎఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వరరెడ్డి, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, ఆవుల కిరణ్, గొల్లమందల శ్రీనివాసరావు, షేక్.మదార్‌సాహెబ్, గూడూరు సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంపై పెల్లుబికిన ప్రజల ఆగ్రహం

విద్యుదాఘాతంతో కస్నాతండలో మహిళ మృతి

మృతదేహంతో సబ్‌స్టేషన్ ఎదుట గ్రామస్థుల ధర్నా

అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సబ్‌స్టేషన్‌పై ఆందోళనకారుల దాడి



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో విషాదకరమైన ఘటన చోటు చేసుకుంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం సాక్షిగా.. ఓ నిండు ప్రాణం బలయ్యింది. యమపాశాలాంటి తీగలపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఓ కుటుంబానికి తీరని విశాదాన్ని నింపింది.వివరాల్లోకి వెళితే.. కస్నాతండాకు చెందిన మారుతి ముత్తమ్మ(45) అనే వివాహిత సోమవారం ఉదయం బట్టలను ఇంటిపైన ఆరబెడుతుంది. ఈ క్రమంలో ఇంటిపైనే ప్రమాదకరంగా ఉన్న 11కేవీ విద్యుత్‌లైన్ తీగలకు తడి బట్టలు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటగా..గ్రామస్థుల ఆగ్రహం పెల్లుబీకింది.

**సబ్ స్టేషన్ ఎదుట మృతదేహంతో ధర్నా, దాడి...**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన గ్రామస్థులు, అఖిలపక్షనాయకులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పల్లెగూడెం సబ్‌స్టేషన్ ఎదుట గల ఖమ్మం, మహబూబాద్ జాతీయ రహదారిపై మృతదేహాన్ని ఉంచి ధర్నా చేశారు.

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, తక్షణమే ఏడీ, ఏఈపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఎర్రటి ఎండలో గంటకుపైగా ధర్నా చేస్తున్నప్పటికీ విద్యుత్‌శాఖ పట్టించుకోకపోవడంపై ఆందోళనకారులు రగిలిపోయారు. సబ్‌స్టేషన్‌పై దాడి చేసి తలుపులు ధ్వసం చేశారు. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న పోలీసులు ఆందోళనకారులనుఅడ్డుకున్నారు.

**ఎసిపి తిరుపతిరెడ్డి సూచనలతో కొలిక్కి...** ఎట్టకేలకు ధర్నా ఏసీపీ తిరుపతిరెడ్డి ఆదేశాలతో కొలిక్కి వచ్చింది. అఖిలపక్షం నాయకులు, అధికారులతో ప్రశాంత వాతావరణంలో చర్చించుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఎమ్మాఆర్వో పిల్లి రాంప్రసాద్, ఏడీ రామకృష్ణ, ఏఈ జిల్లా ప్రభాకర్‌రావుతో అఖిలపక్షం నాయకులు చర్చించారు. ఈ నేపథ్యంలో చర్చలు ఫలించడంతో పోలీస్‌స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసున మోదు చేసుకున్న పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో వివాదం ముగిసింది.

**పోలీసుల వైఫల్యంతో సబ్‌స్టేషన్‌పై దాడి...**

విద్యుదాఘాతంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఉదయం చోటు చేసుకుంది. దీనిపై గ్రామస్థుల ఆగ్రహంగా ఉన్నరన్న సంగతి సామాజిక మాద్యమాలలో వచ్చిన వీడియోల ద్వారా కనిపిస్తునే ఉంది. పోలీసులకు ఎస్‌బీ, ఇంటిలిజెన్స్ అక్కడే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తునే ఉన్నారు.

అయినప్పటికీ పోలీసులు అక్కడికి వెళ్లి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయకపోగా...అలానే వదిలేశారు. ఈ క్రమంలో గ్రామస్థులు ట్రాక్టర్ ద్వారా మృతదేహాన్ని సబ్‌స్టేషన్ వద్దకు తీసుకువచ్చి ధర్నాకు దిగారు. అలాగే సబ్‌స్టేషన్‌పై దాడి చేసి ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న కొందరు పోలీసులు పరిస్థితిని చక్కదిద్దకపోగా...మమ అన్నట్టుగా ఉండిపోయారు. ఈ నేపథ్యంలోనే పరిస్థితి తీవ్రరూపం దాల్చినట్టుగా స్పష్టంగా కనిపించింది

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలి

హనుమకొండ ఏసిపి నర్సింహారావు



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హన్మకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు హన్మకొండ ఏసిపి నర్సింహారావు సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఘాతుకాలకు కొట్లాటలు బెదిరింపులకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై పీడీయాక్ట్ నమోదు చేస్తామని, చిన్న పెట్టి కేసులలో కూడా తల దూర్చకుండాసత్ప్రవర్తన తో ఉండాలని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్‌లో హనుమకొండ సిఐ శివ కుమార్, ఎస్ ఐలుశివ్ ర్, సతీష్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం స్త్రీ, శిశు సంక్షేమశాఖ తరుపున చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పసరమడ్ల అంగన్‌వాడీ కేంద్రాలలో మొక్కలను నాటి ప్రారంభించారు. 500మొక్కలను నాటాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటారు. స్త్రీ, శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, సీడీపీవో సత్యవతి, సూపర్‌వైజర్, అంగన్వాడి టీచర్లు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు

ములుగు కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి :** ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్‌పిసిఇఒ రామ్‌రెడ్డి, డిఆర్‌ఒ. కౌసల్యాదేవి, ఆర్‌డిఓలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పిడి గణపతిలు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యూ ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఒ నీరజ, డిడిసిడిఒ పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్, వరంగల్, ఖిలా వరంగల్ తహసీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగల రవీందర్‌ను పరామర్శించిన ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య వ్యక్తిగత సహాయకులు చెంగల రవీందర్ తండ్రి చెంగల మొగిలియ్య గౌడ్ ఇటీవల మరణించడంతో నేడు వారి స్వగృహానికి చేరుకుని మొగిలియ్య గౌడ్ చిత్ర పటానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య డాక్టర్ నజీర్ దంపతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి వెంట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్క పురుగుల నివారణకు ర్యాలీ ధర్నా



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చల్ల గోదాం నిర్వాహకుల నిర్లక్ష్యంతో లక్క పురుగులు గ్రామంలోకి విధులు మించి ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. లక్క పురుగుల విషయమై పలుమార్లు గ్రామసభలో ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. పత్రికల్లో సైతం వార్తలు ప్రచురిత మైనాయి జిల్లా అధికారుల దృష్టికి తెచ్చిన కూడా అధికారుల ప్రజల మాటలను పెడచెవిన పెట్టిన చల్లా గోదాం యాజమాన్యం నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో గ్రామంలోని చిన్నారులతో పాటు అందరికీ నిత్య నరకం కనిపిస్తుందని, సోమవారం అంబేద్కర్ సెంటర్లో పట్టణ ప్రజలు ర్యాలీ, ధర్నా, నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం కు ఒక వినతి పత్రం సమర్పించిన మండల ప్రజలు, ధర్నా కార్యక్రమంలో పలుసం పూర్ణ చందర్, శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, అశోక్, నరేష్, చిదురాల రాజు జిల్లా మొకు దెబ్బ నాయకులు కారింగుల సురేష్, మెరుగు విజయ్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీరంగం శ్రీనివాస్, నేతుల సారంగపాణి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన ప్రజలు 206 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్‌డిఒ మేన శ్రీను, హనుమకొండ పరకాల ఆర్‌డిఒలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కులజనగణన చేపట్టాలి : వెంకట్రాములు



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు విద్యా, ఉద్యోగ అవకాశాలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అసెంబ్లీలో చేసిన బిసి రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వంలో ఆమోదింపచేసుకునే విషయంలో చిత్తశుద్ధి లోపించిందని మోదీ ప్రభుత్వం వెంటనే తెలంగాణ బిసి రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించాని, ఈ సంవత్సరమే దేశవ్యాప్తంగా కులజనగణన చేపట్టాలని వెంకట్రాములు అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ టీచర్స్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సమావేశానికి వెంకట్రాములు చింతక్రింది కుమారస్వామి రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి నర్సయ్య, ఎండి అంజద్ పాషలతో కలిసి వెంకట్రాములు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం గవర్నర్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. చట్టాన్ని చేసిన సందర్భంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే ప్రధానమంత్రి మోదీ అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్రంలోని అన్ని బిసి రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింపచేసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. కానీ ఇప్పటివరకు మోదీని ఈ విషయంలో అపాయింట్‌మెంట అడగలేదని, బిసి సంఘాలను అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్ళలేదన్నారు. ఇప్పటికైనా బిసి రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్రం ఆమోదించే చాలా అందరని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి పెంచాలన్నారు. లేకపోతే తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలోని పక్షాలతో ఇ తర ప్రాంతీయ పార్టీలతో సంప్రదించి ప్రజాస్వామ్య పద్దతిలో బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి రాహుల్ గాంధీ రేవంత్ ప్రభుత్వం సీరియస్‌గా కృషి చే యాలన్నారు. ఈ అంశాలపై బిసి హక్కుల సాధన సమితి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేసి కలెక్టర్ ద్వారా దేశ ప్రధానమంత్రికి మెమోరాండం పంపించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా బిసిలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వర్గ పోరాటాలే కాకుండా సామాజిక ఉద్యమాలకు మద్దతునిస్తూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సిపిఐ, సిపిఎం ఎంఎల్ పార్టీలతో సహాయ మావోయిస్టు పార్టీ కూడా ప్రజాక్షేత్రంలోకి రావాలన్నారు. ఈ సమావేశంలో కోడి సారయ్య, జక్కుల ఐలయ్య, కొక్కుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కివి పబ్లిక్‌హైస్కూల్ విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** ఈ నెల పసుల కిష్టరెడ్డి ఫంక్షన్‌హాల్, మహబూబ్నగర్ జిల్లాలో, తెలంగాణ వాకోకిక్ బాక్సింగ్ వారు రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ (కాడిట్స్, జూనియర్స్) చాంపియన్ షిప్ 2025పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు 25 జిల్లాల నుండి 800 విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. ఇందులో వరంగల్ జిల్లా కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ విద్యార్థిని విద్యార్థులకు పాయింట్ ఫైట్ కటాస్ విభాగంలో బంగారు, వెండి పథకాలు సాధించడం జరిగినది. విరిలో ఎస్.సాత్విక్ బంగారు పథకంజే, లలిత్ వెండి పథకం సాదించినారు. విరిని కివి పబ్లిక్ హైస్కూల్, కరిమాబాద్ ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదెవర ప్రవీణ్ కుమార్, కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ.రణదీప్, జి.వైష్ణవి లు అభినందిచారని కివి పబ్లిక్ హై స్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి తెలియజేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరుతున్న సొంతింటి కల

వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్. నాగరాజు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 160 మందినీ గుర్తించి అందులో భాగంగా సుమారు 40 మందికి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.22వేల 500 కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో రూ.175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి రూ.5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్, గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని,అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని ఖచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పత్రి రాజేష్, సౌరం బుచ్చమ్మ, డి విజన్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని, ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేంద ర్, త్రికోవెల శ్రీను, లింగ స్వామి, గొలుసుల సంతోష్, కడెం కుమార్, యూ త్ నాయకులు పైసా మహేష్, ఖాన్న, భరత్, పిట్ట సుధీర్‌తో పాటు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్పో శ్రీనివాస్, లబ్ధిదారులు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలి

తెలంగాణ రైతు కూలీ సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలని ఎఐకెఎంకెఎస్ జాతీయ నాయకులు ప్రసాదన్న అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు కూలీ సంఘం కార్యాలయంలో పల్లెబోయిన స్వామి అధ్యక్షతన తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా మహాసభలు జరిగాయి. ఈ మహాసభలో ప్రసాదన్న ఎఐకెఎంకెఎస్ జాతీయ నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించాలని, వారికి రైతుబంధు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు రైతు బీమా కార్యక్రమాలు వర్తింపజేయాలని తీర్మానం చేశారు. దేశ పర్యావరణాన్ని ఘోరంగా ప్రభావితం చేసే దేశంలోని ఆదివాసీ హక్కులను, జీవితాలను హరించే రెండు బిల్లులను 26 జులై 2023న లోక్‌సభ ఆమోదించిందని, 1980 అటవీ సంరక్షణ చట్టానికి చేసిన సవరణ చట్టం ఒకటైతే, జీవవైవిధ్య సవరణ చట్టం రెండవదన్నారు. . నూతన కమిటీ అధ్యక్షులుగా బానోతు నరసింహ, పల్లెబోయిన స్వామి, ప్రధాన కార్యదర్శితో పాటు 15మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నా రు. రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, ఈర్ల పైడి, బొర్రా ఆనంద్, బామండ్ల రవీందర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు, నాంపల్లి స్వామి, సందీప్, మొగిలి, పొట్లూరి పద్మ, మొగిలి, యానాల బుచ్చిరెడ్డి, గంగుల రమేష్, కావేరి నాగయ్య, కొమురయ్య, పల్నాటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## జన జీవన స్రవంతిలోకి రండి

### మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పిలుపు

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నలారా ,అక్కలారా జన స్రవంతిలోకి రండి అని గొత్తి కోయ గుడాల్లో ఆదివారం అర్ధరాత్రి మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పేరుతో మా వోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్ట ర్లు అంటించారు. వివరాలలోకి వెళితే వెంకటాపూర్ మండలంలోని బండ్లపహాడ్, ఊ ట్లు, తోరిచింతలపాడు,సాకలిరేవు తదితర గొత్తి కోయ గూడేల్లలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు అంటించారు. వాల్ పోస్టర్లలో మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పిలుపు పేరుతో సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా..! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది..? మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మసంతృప్తిని మిగిల్చిందేంది..?,ఆత్మ సంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్ల నాటి ఉద్యమ బాట ప్రజాధరణ లేక మోడువారిన భీడు భూమిలాగా అయ్యింది..!!,మావోయిస్టు అగ్ర నాయకుల్లారా.. ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి అంటూ పేర్కొన్నారు.అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి! ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దు..ఆయుధాలు వీడండి జనజీవన స్రవంతిలోకి రండి..! మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండి అని పిలుపునిచ్చారు.

## ఐజెల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం




**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతిపేట గ్రామంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కోమ్మాలునాయక్ సోమవారం ఐజెల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస పార్టీ అధికారంలోనికీ వచ్చిన వెంటనే అనేక అభివృద్ధి పనులు చుశారు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరం శ్రీపాల్ రెడ్డి రసూల్ రాంబాబు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి)కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్...62, ఇంజనీరింగ్....29, హెల్త్ సానిటేషన్ 12, ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 14, మంచినీటి సరఫరా 01, హార్టికల్చర్ 01మొత్తం 119ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సిఎంహెచ్ఓ డా॥ రాజారెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం వెటర్నరీ వైద్యులు డా॥ గో పాల్ రావు, పన్నుల అధికారి రామకృష్ణ, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్ లు మ హీందర్ రవీందర్ రాడేకర్ హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఏంహెచ్ఓ డా॥రాజేష్,హెచ్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్‌పిటిసి చాడ సరితకు నివాళి



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండల తొలిమాజీ జడ్‌పిటిసి చాడ సరిత ఆదివారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓహాస్పిటల్‌లో మృతిచెందగా ఆదివారం సాయంత్రం తన స్వగృహమైన మల్లికుదుర్లలో మండల ప్రజలు, వివిధ రాజకీయ నేతల సందర్శనార్థం ఉంచగా సోమవారం స్టేషన్‌ఘన్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు డా,టి రాజయ్య, దాస్యం వి నయ్‌భాస్కర్, ఒడితెల సతీష్‌కుమార్, బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు రాకేష్‌రెడ్డి, మాజీజడ్‌పి చైర్మన్ సుధీర్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ గంద్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు హాజరై పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. అనంతరం డా,టి రాజయ్య,బిఆర్‌ఎస్ నాయకుడు రాకేష్‌రెడ్డి సరిత పార్థీవ దేహాన్ని మోసి అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సమ్మిరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి ఇట్టబోయిన భూపతిరాజు, మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కీర్తి వెంకటేశ్వర్లు, గోదల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు మంచినీటి సదుపాయం ఏర్పాటు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్‌రూమ ఇండ్లకు తాగునీట బోర్‌ను సోమవారం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంచనపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీరు, కరెంటు సరఫరా లేక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గత నెల రోజుల క్రితం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వివరించగా ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డబుల్ బెడ్‌రూమ ఇండ్లకు మంచినీటి సదుపాయం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రజల మంచినీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎంపిడిఒ శ్రీనివాసులకు సిపిఐ పార్టీ తరుపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కార్యవర్గ సభ్యులు యాదిరి, మండల సహాయ కార్యదర్శి మల్లేశం, దానియేలు, వెంకటయ్య, మహేందర్, దయాకర్, సుధాకర్, సుకన్య, కోమలత, శిరీష, ఐలమ్మ, ప్రవీణ్, యోసేబు, ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ

# నితీశ్ రెడ్డి ఔట్.. లార్డ్స్‌లో ఇంగ్లాండ్ పైచేయి




లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. గెలుపు దిశగా వెళ్తోంది. మరో రెండు వికెట్లు తీస్తే ఆ జట్టు తన ఖాతాలో అద్భుత విజయాన్ని వేసుకుంటుంది. మూడవ టెస్టులో సోమవారం అయిదో రోజు టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఉదయం 58 పరుగుల వద్ద ఇన్నింగ్స్ ఆరంభించిన టీమిండియా వరుసగా కీలక వికెట్లను కోల్పోయింది. దీంతో భోజన విరామ సమయానికి 8 వికెట్ల నష్టానికి 112 రన్స్ చేసింది. లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ బౌలర్లు రఫాడించారు. ఆఖరి రోజు పిచ్‌ను అనుకూలంగా వాడుకున్నారు. తొలుత జోఫ్రా ఆర్చర్, బెన్ స్టోక్స్ కట్టుదిట్టమైన బౌలింగ్ చేశారు. లైన్ అండ్ లెన్త్‌తో భారత బ్యాటర్లను ఇబ్బందిపెట్టారు. పంత్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు ఆర్చర్. ఆఫ్ స్టిక్‌పై పడిన బంతిని ఆఫ్ వికెట్‌ను ఎత్తిపడేసింది. ఆ తర్వాత సందర్ ను కూడా స్టన్నింగ్ రీతిలో ఔట్ చేశాడు ఆర్చర్. అద్భుతమైన రీతిలో తన బౌలింగ్‌లోనే క్యాచ్ పట్టేశాడు. కేఎల్ రాహుల్ వికెట్‌ను స్టోక్స్ తీసుకున్నాడు. నిలకడగా ఆడుతున్న కనిపించిన రాహుల్.. ఇన్‌స్వింగర్‌కు ఎల్బీ డబ్ల్యూ అయ్యాడు. విక్టరీ కోసం ఇండియాకు కావాల్సింది 81 రన్స్ మాత్రమే. కానీ, ఆ టార్గెట్ అసాధ్యంగా కనిపిస్తోంది. ప్రస్తుతం క్రీజ్‌లో జడేజా ఉన్నాడు. ఇక మిగిలింది బ్యాటర్లు బుమ్రా, సిరాజ్. నిప్పులు చెరుగుతున్న ఇంగ్లాండ్ బౌలర్లను.. టాయిలెండర్లు ఎలా ఎదుర్కుంటారో చూడాల్సిందే. ప్రధాన బ్యాటర్ జడేజా ఒక్కడే కావడంతో.. దాదాపు భారత్ ఆశలు గల్లంతు అయినట్లే. నితీశ్ రెడ్డి, జడేజా భాగస్వామ్యం.. కొంత వరకు ఇంగ్లాండ్‌ను ఇబ్బంది పెట్టినట్లు అనిపించినా.. సరిగ్గా లంచ్‌కు ముందు రెడ్డి ఔటయ్యాడు.

ఇండియా తన రెండో ఇన్నింగ్స్‌లో 39.3 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 112 రన్స్ చేసింది. రాహుల్ 39, పంత్ 9, సుందర్ 0, నితీశ్ 13 రన్స్ చేసి ఔటయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆర్చర్ మూడు, స్టోక్స్.. కార్సేలు రెండేసి వికెట్లు తీసుకున్నారు. కీలకమైన అయిదో రోజు ఇండియన్ బ్యాటర్లు రాణించలేకపోయారు. కష్టమైన పిచ్‌పై బ్యాటర్లు రన్స్ స్కోర్ చేసేందుకు ఇబ్బందిపడ్డారు. తీవ్ర వత్తిడిలోకి వెళ్లిన బ్యాటర్లు.. ఆ టెన్షన్ తట్టుకోలేకపోయినట్లు తెలుస్తోంది. భారత బ్యాటర్లను స్టోక్స్ సేన వత్తిడిలోకి నెట్టి గెలుపు వాకిట నిలిచింది.

## సిరాజ్ మ్యాచ్ ఫీజులో.. 15 శాతం జరిమానా




లార్డ్స్ టెస్టులో దూకుడుగా వ్యవహరించిన భారత పేసర్ మహ్మద్ సిరాజ్‌పై ఐసిసి చర్యలు తీసుకుంది. మ్యాచు ఫీజులో 15 శాతం జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అతడి ఖాతాలో ఓ డీ మెరిట్ పాయింట్‌ను చేర్చింది. ఐసిసి కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.5 ప్రకారం 'అభ్యంతరకరంగా ప్రవర్తించడం, భాషను వినియోగించడం, బ్యాటర్ ఔటై వెళ్తున్నప్పుడు దూకుడుగా వ్యవహరించడం అపరాధం' అని ఐసిసి పేర్కొంది. బెన్ డకెట్ ఔటైన క్రమంలో సిరాజ్ దూకుడుగా వ్యవహరించాడు. దీంతో అతడికి జరిమానాతోపాటు డీమెరిట్ పాయింట్‌ను విధించింది. గత 24 నెలల వ్యవధిలో సిరాజ్ చేసిన రెండో తప్పిద మిది. దీంతో ప్రస్తుతం అతడి ఖాతాలో రెండు డీ మెరిట్ పాయింట్లు ఉన్నాయి. రెండు సంవత్సరాల్లో ఆటగాడి ఖాతాలో 4 అంతకంటే ఎక్కువ డీ మెరిట్ పాయింట్లు ఉంటే అవి సస్పెన్షన్ పాయింట్లుగా మారతాయి. మ్యాచ్ నిషేధం ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

### అంపైరింగ్‌పై 'కుంబ్లే ఫైర్'

మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. అయితే జో రూట్‌కు కాస్త అదృష్టమే కలిసొచ్చింది. సిరాజ్ వేసిన అద్భుతమైన బంతిని ఆడలేకపోవడంతో రూట్ ప్యాడ్లకు తాకింది. సిరాజ్ అప్పీలు చేసినా ఫీల్డ్ అంపైర్ రీఫెల్ మాత్రం నాటౌట్ ఇచ్చాడు. డీఆర్ఎస్ తీసుకున్నా.. అక్కడ అంపైర్స్ కాల్ రావడంతో భారత శిబిరం తీవ్ర నిరాశకు గురైంది. ఈ సిరీస్‌లో అంపైరింగ్‌పై ఇప్పటికే పలు విమర్శలు రాగా.. తాజాగా కుంబ్లే కూడా అంపైర్ రీఫెల్‌పై అసహనం వ్యక్తంచేశాడు. 'ఆ బంతిని చూస్తే స్టంప్‌ను మిస్ అవుతున్నట్లు అనిపించనేలేదు. చాలా దగ్గరగా ఉంది. అయినా అంపైర్ నాటౌట్ ఇచ్చాడు.' అని వ్యాఖ్యానించాడు.

## ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్




సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వరుణ్ ఆరన్ నియమితుయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అతను ఆ బాధ్యతలు స్వీకరించనున్నాడు. ఇప్పటి వరకు ఎస్ఆర్‌హెచ్ జట్టుకు జేమ్స్ ఫ్రాంక్లిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. కోచింగ్ స్టాఫ్‌లో కొత్త సభ్యుడు వచ్చాడని, వెల్కమ్ ఆరన్ అని ఎస్ఆర్‌హెచ్ జట్టు తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. ఇండియా తరపున 2011 నుంచి 2015 వరకు ఆరన్ 9 టెస్టులు ఆడాడు. స్వదేశీ క్రికెట్‌లో అతను జార్ఖండ్‌కు ఆడేవాడు. ఇటీవలే అతను డొమెస్టిక్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఓ దశలో 150 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసే ఆరన్.. చాలా త్వరగా టెస్టు కెరీర్‌ను ముగించాడు. తరుచూ గాయాలు కావడంతో అతను ఎక్కువగా జాతీయ జట్టుకు ఆడలేకపోయాడు.

# యువతరంగం

## ఫోకస్

# అతని జీవితం.. నేటి యువతకు ఓ పాఠం


**డబ్బు జీవితంలో అత్యవసరం.. ఎవరూ కాదనరు. కానీ, డబ్బు మాత్రమే ప్రధానం కాదు.. కుటుంబ, సామాజిక సంబంధాల నుంచి మానసిక, శారీరక ఆరోగ్యం వరకూ ఇంకా ఎన్నో అంశాలు సమ్మిళితమై ఉంటాయి. డబ్బు సంపాదనలోపడి, జీవితంలో సర్వస్వం కోల్పోయిన, బెంగళూరుకు చెందిన ఒక టెకీ జీవితం నేటి యువతకు ఓ పాఠం అవుతుంది. Redditలో అతను తన జీవితాన్ని ఆవిష్కరించాడు. ఆ కథనాన్ని అనుసరించి, సదరు టెకీ జీవితం సంవత్సరానికి రూ.2.5 కోట్లు. అయితే, ఉద్యోగంలో సాధించే జీతాలే కాదు.. జీవితంలోని ఆర్థిక చైతన్యం, బాధలు, మార్పులు, ఆత్మవిమర్శలతో కూడిన పాఠాల సారాంశంగా అతని జీవితం కొనసాగింది.**




అతను దాదాపు 20 ఏళ్ల క్రితం ఐదు లక్షల రూపాయలత వార్షిక వేతనంతో తన ఉద్యోగ కెరీర్‌ను ప్రారంభించాడు. ఇప్పుడు రూ.2.5 కోట్లు వేతనాన్ని ఏడాదికి సంపాదిస్తున్నాడు. అయితే ఈ ఎదుగుదలలో తాను ఏం కోల్పోయానన్నది అతను వివరించాడు. అతను ఎదుగుతున్న క్రమంలో, బాధలు, కుటుంబ విభేదాలు, ఆరోగ్య సమస్యలు, రుణ భారం వంటి ఎన్నో సమస్యలు చుట్టుముట్టాయి. తండ్రి తీవ్ర అనార్యోగానికి గురయ్యాడు. హృదయ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. రూ.20 రోజుల పాటు ఆస్పత్రి ఐసియులో ఉన్నాడు. ఈ సమయంలో 50 రోజుల ఐసియు బిల్లులు ఆ టెకీని పూర్తిగా అప్పుల్లోకి నెట్టేశాయి. ఆరోగ్య బీమా లేకపోవడంతో డబ్బు మొత్తం మంచినీళ్లలా ఖర్చయిపోయింది. తండ్రి బాగు కోసం అక్కతో కలిసి రూ. 5 లక్షలు పర్సనల్ తీసుకున్నాడు. వాళ్ల అక్క కూడా రూ.5 లక్షలు పర్సనల్ లోన్ తీసుకుంది. ఇక తండ్రి మరణం తర్వాత అతని ఆర్థిక పరిస్థితి చాలా దిగజారింది. ఈ సమయంలో తరతరాల నుంచి వస్తున్న కుటుంబ ఆస్తిని కూడా అమ్ముకోవాల్సి వచ్చింది. తండ్రి మరణంతో ఒంటరైన తల్లిని చూసుకోవడానికి సింగపూర్‌లో పని చేయాలన్న తన కలను కూడా వదులుకున్నాడు. ఇక్కడే కష్టపడి పనిచేసి 2018 నాటికి రూ.50 లక్షల జీతానికి చేరుకున్నాడు. అప్పులేకుండా రెండవ ఇల్లు, స్థిరమైన ఆదాయాన్ని పొందగలిగాడు. కానీ, ఈ వృద్ధిలోని ప్రధాన పాఠం ఏంటంటే.. ఆదాయానికి మించి, ఆర్థిక జ్ఞానం అవసరం ముఖ్యం అని తెలుసుకున్నాడు. తన 30వ దశకంలో తీవ్ర బిపితో ఆసుపత్రిలో చేరిన తర్వాత.. డబ్బు మాయలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం ఎంత పెద్ద తప్పో అతను గ్రహించాడు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ ఒత్తిడి వల్ల ఆరోగ్యం పాడయిపోయింది. ఇది జీవితంలో పెను మార్పులకు ప్రధాన కారణమైంది. ప్రారంభంలో ఇన్వెస్ట్‌మెంట్స్ అన్నీ స్వయంగా నిర్వహించేవారు. అయితే తక్కువ రాబడులు రావడంతో సెబీ రిజిస్టర్ అయిన ఫీజు ఆధారిత ఫైనాన్షియల్ ప్లానర్ సహాయం తీసుకున్నాడు. ప్రస్తుతం అతని ఆదాయం సంవత్సరానికి రూ.2.5 కోట్లు. ఇక అతని రియాల్టీ ఆస్తులు విలువ రూ.4.5 కోట్లు. లిక్విడ్ ఆసెట్లు రూ.10 కోట్లు వరకూ ఉన్నాయి. అప్పులేమి లేవు. ఇది మెరుగైన జీవితానికి కొలమానాలే. అయితే, ఆదాయం ఒక్కటే ఏకైక లక్ష్యం కాదని, సంపదకి మూలం ఆర్థిక ప్రణాళిక.. డబ్బుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోకుంటే ఎంత సంపాదించినా వ్యర్థమని ఆ టెకీ Redditలో రాసిన తన కథలో స్పష్టం చేశాడు. ముందు చూపు, సరైన వ్యూహం, దాని అమలు వంటి పలు అంశాలు కీలకమని అంటున్నాడు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన తాను తిరిగి కోలుకున్నానని, కానీ, చాలా మందికి అలాంటి అవకాశం లేక పోవచ్చని వ్యాఖ్యానించాడు. ప్లానింగ్ అనేది అత్యవసరమని అంటున్న అతని మాటలు అక్షర సత్యాలు. నేటి యువతకు మార్గదర్శకం చేసే విలువైన పాఠాలు.

## బెదిరింపులపై జైలెన్ యుద్ధం

శారీరక లేక మానసిక రుగ్మతలు, వైకల్యాలతో బాధపడుతున్న వారిని హేళన చేయడం, వివిధ రకాలుగా బెదిరించడం తరచు చూస్తునే ఉంటాం. ఈ సామాజిక రుగ్మతకు వ్యతిరేకంగా యుద్ధ ప్రకటించిన జైలెన్ ఆర్నాల్డ్ నిజమైన యూత్ ఐకాన్‌గా నిలుస్తాడు. అతను స్వయంగా జన్యుపరమైన లోపాలు (టూరెట్స్ సిండ్రోమ్) సమస్యను ఎదుర్కొంటున్నాడు. ఈ కారణంగానే ఎనిమిదేళ్ల వయసులో తోటి వారి నుంచి హేళనకు, బెదిరింపులకు గురయ్యాడు. అంతేగాక అతనికి నలుగురిలోకి వెళ్లడానికి, వారితో మాట్లాడడానికి భయం. 'అస్పెర్గర్స్' రుగ్మత కారణంగా మరింతగా అవమానాలను ఎదుర్కొన్నాడు. ఈ సమస్యలకు ఒసిడి (అబ్సెసివ్ కంపల్సివ్ డిసార్డర్) కూడా జత కలిసింది. చిన్న వయసులోనే ఈ మూడు తీవ్రమైన రుగ్మతల వల్ల అతనికి అవమానాలు, బెదిరింపులు తప్పలేదు. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మంది ఇళ్లకే పరిమితమవుతారు. కానీ, తనకే కాదు... తనలాంటి వారికి ఎదురవుతున్న బెదిరింపులపై యుద్ధానికి దిగాడు. బెదిరింపుల ఫలితంగా తనలో ఆందోళన, వైకల్యాల లక్షణాలు మరింత పెరిగుతున్నాయని గమనించి, ఈ విధమైన సమస్య మరెవరికీ ఎదురుకాకూడదన్న లక్ష్యంతో, పదేళ్ల వయసులోనే 'జైలెన్ ఛాలెంజ్ ఫౌండేషన్' నెలకొల్పాడు. బెదిరింపులకు గురవుతున్న ఎంతో మందిలో ఆత్మవిశ్వాసం నింపాడు. లక్షలాది మందికి అవగాహన కల్పిస్తున్నాడు.



తాను ఎదుర్కొంటున్న సమస్యలను, తన అనుభవాలను వివరిస్తూ, వాటి నుంచి ఏ విధంగా బయటపడుతున్నానన్నది వివరిస్తున్నాడు. వర్క్‌షాప్‌లు నిర్వహించి ఇప్పటికే కనీసం మూడు లక్షల మంది వరకూ బెదిరింపుల సమస్య ఎదుర్కొంటున్న వారిలో ధైర్యం నింపాడు. తన ఫౌండేషన్ ద్వారా ప్రతి విద్యార్థికీ బెదిరింపుల వ్యతిరేక హ్యాండ్‌బుక్‌ను పంచడంతోపాటు, బెదిరింపులు, హేళనను ఎలా ఎదుర్కోవాలో వివరించే శిక్షణ ఇప్పిస్తున్నాడు. సోషల్ మీడియా ద్వారా మానసిక సమస్యలతో బాధపడుతున్న వారి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాడు. సమస్యలు ఎదురైనప్పటికీ కుంగిపోకుండా, తాను బయటపడడమేగాక, తన లాంటి లక్షలాది మందికి అండగా నిలుస్తున్న జైలెన్ ఆత్మవిశ్వాసం అభినందనీయం.

### యూత్ ఐకాన్స్

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..

# భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మహాసభలు దోహదం

**సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు**




**ప్రజాపక్షం/ ఖమ్మం:** ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి పోరాటాలు తప్పవని అం దుకుఅనుగుణంగాకార్యక్రమాలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం తోట రామాంజనేయులు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్‌భవన్‌లోజరిగింది.ముఖ్యఅతిథిగాబాగం హేమంతరావు మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలే ఎజెండా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించడం లేదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ల మేలు కోరుతూ మాత్రమే పాలన సాగిస్తుందని, రైతులు, కార్మికులు, దిగువ మధ్యతరగతి పేదలకు సంబంధించి ఏ సానుకూల నిర్ణయం కేంద్ర ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పాట పాడుతున్నా వాస్తవ లబ్ధిదారులను సంతృప్తి పర్చలేకపోతుందని హేమంతరావు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్లుగా ఆరు హామీలను అమలు చేసేందుకు సిద్ధం కావాలని ఆయనకోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమ నేపథ్యంలోనే 100 ఏళ్లు పూర్తి చేసుకుంటుందని ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామన్నారు. మహాసభల సంవత్సరం సందర్భంగా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతున్నాయని ఈ క్రమంలో ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో ఖమ్మంజిల్లా 23వ మహాసభలు జరగనున్నాయన్నారు. జిల్లాలో ఉన్న వనరుల వినియోగం, ప్రజా సమస్యలు, పార్టీ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయాలని అందుకు అనుగుణంగా పోరాటాలు నిర్వహించాలని హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ 600 మంది ప్రతినిధులు జిల్లా మహాసభకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతారని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు. కార్యవర్గ సమావేశంలో మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, ఏపూరి లతాదేవి పాల్గొన్నారు.

## కల్తీ కల్లు దుకాణాలు సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని కల్తీ కల్లు అమ్ముతున్న దుకాణాలను సీజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. సోమవారం జిల్లా ప్రోహిబిషనరీ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ అందుబాటులో లేకపోవటంతో ఇన్‌వార్డులో వినతిపత్రం సమర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ కల్లు ఏరులై పారుతున్న పట్టించుకోవడం లేదన్నారు. కూకట్‌పల్లి, నస్రుల్లాబాద్ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్నారన్నారు. నగరంలోని మూడవ కల్లు డిపో పరిధిలోని కల్లు దుకాణాల్లో రవాణా చేసే కల్లులో ఎక్కడ నుండి చెట్ల కల్లు తీసుకవచ్చి తయారుచేస్తున్నారో తెలుపాలని ఇప్పటికైనా కల్తీ కల్లు తయారుచేస్తున్న దుకాణాలను అనుమతులు లేని దుకాణాలను సీజ్ చేయాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఓమయ్య, జిల్లా నాయకులు రంజిత్, రాధాకుమార్ పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు కమ్యూనిజమే ఏకైక మార్గం

**సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** మానవాళి మనుగడకు కమ్యూనిజమే ఏకైక మార్గమని, అందుకు కమ్యూనిజానికి మించిన సిద్ధాంతం లేదని, ప్రజలకోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ మాత్రమేనని, ప్రజల మేలు కోసం ఈ జిల్లాలో పార్టీ తరుపున పోరాడాలని సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఉండవెల్లి మండలం కాంచుపాడులో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సురవరం సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా దిశా నిర్దేశం చేశారు. కమ్యూనిస్టులు లేకపోతే సమాజంలో జరిగే అన్యాయాలను ప్రశ్నించి పోరాడే వాళ్లుండరని తెలిపారు. సిపిఐలో పనిచేసేవారికి ఓపిక సహనం త్యాగం నిబద్ధత విలువలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. నేడు దేశంలో బ్రిటిషోళ్లకు సాగిల పడి దండం పెట్టి క్షమాభిక్ష కావాలని భారతీయ ఉద్యమకారులకు ద్రోహం చేసిన పాలకులు మనకు నేడు దేశభక్తి గురించి చెప్పడమంటే దెయ్యాలు వేదాలను వల్లించిన చందమేనన్నారు. ఈ దేశంలో 80శాతం హిందువులకు బిజెపీ పాలకులు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఏమి చేయకుండా హిందువుల ఓట్లు అడగటానికి బిజెపికి హక్కులేదు అన్నారు. కేవలం ఓట్లకోసం హిందువులను ఇతర మతల పైన రెచ్చగొట్టడం ఇదొక అవకాశవాదమని దు య్యబట్టారు. కార్మికుల హక్కులు హరి స్తూ సామాన్య ప్రజలపై విపరీత ధరలు పెంచి పన్నులు దండుకోవడం తప్ప బిజెపీ దేశానికి చేసిందేమీ లేదని, ప్రజలు కూడా గమనిస్తున్నారని వివరించారు. సిపిఐ దేశం లో పుట్టి 100సంవత్సరాలు అయిన సందర్భంగా పార్టీ చేసిన పో రాడిన చరిత్రను త్యాగాలను ప్రజలకు వివరించిఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనం తరం నూతనంగానిన్న మహాసభలలో ఎన్నికైన సిపిఐ మండల నాయకులతో పాటు జిల్లా నాయకులను సత్కరించారు. అలాగే సురవరం సుధాకర్‌రెడ్డిని జిల్లా ముఖ్య నాయకులందరూ కలిసి ఆయనకు సత్కారం చేశారు.

### ఉండవెల్లి మండల సిపిఐ కమిటీ ఎన్నిక

మండల కార్యదర్శి ఏ నాగార్జున్ సహాయకార్యదర్శులుగా బి రవి, వి రామకృష్ణాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. అలగే అన్ని ప్రజా సంఘాలకు మండల కన్వీనర్లను ఎన్నిక చేయడం జరిగిందని మండల కార్యదర్శి ఏ నాగార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకురాలు విజయలక్ష్మి, సురవరం కపిల్, జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, తాలుకా ఇన్చార్జీ పెద్దబాబు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్నా, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల కార్యదర్శులు శివ, అశన్నా, మనోపాడు కార్యదర్శి వెంకట్రాముడు ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి ప్రవీణ్ కుమార్, గద్వాల అలంపూర్, మల్దకల్, ఉండవల్లి మండలాల నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టులో భద్రాద్రి జిల్లాకు అన్యాయం

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా**





**ప్రజాపక్షం/ఇల్లందు :** సీతారామ ప్రాజెక్టులో భద్రాది కొత్తగూడెం జిల్లాకు అన్యాయం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా అన్నారు. సోమవారం 21 ఏరియాలోని కొవ్వూరి రాయలింగు సభా ప్రాంగణంలో జరిగిన 19వ సిపిఐ మండల మహాసభలో ఎస్. కె. సాబీర్ పాషా మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టురీడిజైన్ ద్వారా ఇల్లందు, డోర్నకల్ మహబూబాబాద్, పినపాక నియోజకవర్గాలకు అన్యాయం జరిగిందన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు. డిసెంబర్ 26న సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. 21 ఏరియాకి సిపిఐ కి కంచుకోట లాంటిదని, ఎంతోమంది సిపిఐ నాయకులు 21 ఏరియా తయారుచేసిందన్నారు. అఖిలపక్ష నాయకులు జులై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో 25 కోట్లకు పైగా సంఘటిత, అసంఘటిత కార్మికులు రోడ్ల పైకి రావడంతో బిజెపి ప్రభుత్వం భయాందోళనకు గురైందన్నారు. సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికునికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో ప్రజలు వాడే నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు బాగా పెరిగాయి అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టి ప్రైవేటుపరం చేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. దేశంలో 37% ఓట్లతో గెలిచిన బిజెపి ప్రభుత్వం, కార్మిక సంఘాలకు 51%మద్దతు ఉంటేనే కొనసాగుతాయని చెప్పడం విడ్డూరంగాఉందన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులు, ఆదివాసి ప్రజలు రెండు వేల మందికిపైగాబిజెపి దహనకాండకు మృతి చెందారన్నారు. 2026 మార్చి లోపు మావోయిస్టులను అంతం చేయడం కాదు, 2026 లోపు దేశంలో విద్య, వైద్యం, రైతుల గిట్టుబాటు ధర అందించాలన్నారు. మణుగూరు ఏరియాలో ఓసి నిర్వాసితులకు ప్యాకేజీ ఇచ్చిన విధంగానే పూసపల్లి ఓసిలో నిర్వాసిత ప్రాంతాలైన 21 ఏరియా, పూసపెల్లి,తిలక్‌నగర్,విజయలక్ష్మి నగర్, 24 ఏరియా వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని, 2019 సింగరేణి చట్టం అమలు చేయాలని కోరారు. లేదంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో సింగరేణి నిర్వాసిత ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఇల్లందును రెవెన్యూ డివిజన్ గా, బోడు, కొమరారం మండలాలను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ అధికార పార్టీతో కలిసి ఉన్న ప్రజలు ఎదుర్కొనే ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య,సిపిఐరాష్ట్రసమితిసభ్యులుకే సారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బంధం నాగయ్య, ఇల్లందు పట్టణ మహిళ కార్యదర్శి కమటం చంద్రకళ, ఇల్లందు మండల మహిళా కార్యదర్శి తడికల శ్రీలక్ష్మి, ఉడుత ఐలయ్య, వడ్ల శీను, సుందర్, మంచాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### సిపిఐ మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణ

సిపిఐ ఇల్లందు మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం 21 ఏరియాలోని కొవ్వూరి రాయలింగు సభలో సిపిఐ 19వ మండల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శిగా బొప్పిశెట్టి సత్యనారాయణను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష తెలిపారు. సహాయ కార్యదర్శులుగా బసిపాక రవి, ఆకుల చంద్రావును ఎన్నుకున్నారు. మండలకార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిత్యం పోరాటం చేస్తామని, సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందన్నారు.

# ఏరియా ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు ఉంచాలి

**ఎఐటియుసి గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**సింగరేణిలో గత నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ కొత్తగూడెం లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తో మాట్లాడ్డం జరిగిందని గుర్తింపు సంఘం ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సింగరేణి లో వివిధ రకాల వ్యాధులతో చాలా మంది కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని, తీవ్ర అనారోగ్యంతో వారు విధులు నిర్వహించడం లేదని, వివిధ కారణాల వల్ల గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వివిధ కారణాల వల్ల హయ్యర్ రెఫరల్ మెడికల్ కు పంపిన కార్మికుల కు కూడా మెడికల్ బోర్డు కు పిలవాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా అన్ని రకాల మెడిసిన్స్ హాస్పిటల్ లో ఉంచి పేషేంట్లకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్ లను భర్తీ చేయాలని సి.ఎం.ఓ ను కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సి.ఎం.ఓ స్పందించి ఈ నెల లో మెడికల్ బోర్డు ను ఏర్పాటు చేస్తామని, మిగతా సమస్యల ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు సలేంద్ర సత్యనారాయణ, బి.సుదర్శన్,రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## రేషన్‌కార్డు దరఖాస్తుదారుల నుంచి మీ సేవ సెంటర్లు డబ్బు వసూలు



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఉచితంగా రేషన్ కార్డులు అందజేయాలని లక్ష్యంతో పని చేస్తుంటే మరోవైపు సిరికొండ మండల కేంద్రంలోని మీ సేవ సెంటర్లలో మాత్రం అమాయకులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేయటం జరుగుతుందని ఈ విషయం మా దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ యువ నాయకులు ఉమ్మాజీ నరేష్ అన్నారు. అలాంటి మీ సేవ సెంటర్ల యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మీసేవ సెంటర్లలో ఉచిత రేషన్ కార్డు దరఖాస్తు చేసుకుంటున్న లబ్దిదారుల నుంచి 3 నుంచి 5 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కంప్యూటర్ ఆపరేటర్‌కు ఇవ్వాలి, ఎమ్మార్వోకు ఇవ్వాలని వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్నారని, ప్రభుత్వం అర్హులకు ఉచితంగా ఇస్తుందని ఎవరు ఇలాంటి వారిని నమ్మి మోసపోవద్దన్నారు. రూరల్ నియోజకవర్గంలో ఎవరైనా ఇటువంటి దోపిడీకి పాల్పడితే మీసేవ నడిపించే ఓనర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రజావాణికి 94 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :**ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీడీ రాజేందర్,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల బాధ్యత

మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోగల ముస్లాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం మెదక్ డిఎస్పిప్రసన్నకుమార్, సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 మంది ఎస్ఐలు,110 మంది సిబ్బంది నార్కోటిక్ జాగిలాలతో ఇంటింటా తనిఖీలు చేశారు. సరియైన పత్రాలు లేని 60 బైకులు 4 ఆటోలు రెండు బులెరో వాహనాలను సీజ్ చేశామన్నారు. అనంతరం శాంతిభద్రతల రక్షణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు సరియైన పత్రాలు దగ్గర పెట్టుకొని హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని రాంగ్ రూట్లో వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో హాస్టల్ తనిఖీ



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :**బెల్లంపల్లి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ముఖేష్, బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా, పోర్షన్లు సరిగ్గా బోధిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పాఠశాల ఆవరణలోని పరిశుభ్రతను తనిఖీ చేసి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు పలు సూచనలు చేశారు. తనిఖీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభివృద్ధితోనే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, సూచించారు. ఈ కార్యక్రమంలో వెంట బెల్లంపల్లి సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పలువురుఅధికారులు,ఉపాధ్యాయులుతదితరులుఉన్నారు.

## ఆదివాసీల మనుగడకు 'జిఒ 49' ముప్పు

తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంత్ రావు




**ప్రజాపక్షం / తిర్యాణి :**జిఒ 49 అమలుతో ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెడ్మ భగవంత్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం తిర్యాణి మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసులు కలిసి తిర్యాణి తహసీల్దార్ శ్రీనివాస్‌కు, తిర్యాణి రేంజ్ అటవీ శాఖ అధికారి శ్రీనివాస్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వెడ్మ భగవంత్ రావు మాట్లాడుతూ, జిల్లాలోని 339 గ్రామాలను టైగర్ కారిడార్‌గా మార్చే కుట్ర జరుగుతోందని, దీనివల్ల తిర్యాణి మండలంలోని 29 గ్రామపంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ముఖ్యంగా మండలంలోని గుండాల, మంగి, కౌటగాం, ఎర్రబండ, గిన్నెధరి, పంగిడి మాధర గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిఒ 49ని రద్దు చేయాలని లేని పక్షంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ కోటపల్లి/ మంచిర్యాల ప్రతినిధి:**మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రానికి చెందిన బొమ్మన సంపత్ (30) అనే యువకుడు మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ నెల 11వ తేదీ రాత్రి సంపత్ మద్యం మత్తులో ఉండగా పురుగుల మందు సేవించాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చెన్నూరులోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సంపత్ మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడికి భార్య స్వప్న, సోదరుడు రాజేందర్ ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు

## నందిపేట్ బస్టాండ్‌లో విషాదం



**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ ఆర్‌టిసి బస్టాండ్‌లో తీవ్ర విషాదం సోమవారం చోటుచేసకుంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని మహిళ తన నాలుగు నెలల బాబుతో కలిసి నిద్రపోయింది. పొరపాటున నిద్రలో ఆమె చిన్న బాలుడిపై చేయి వేసింది. ఊపిరాడక పసికందు మృతి చెందాడు. సోమవారం తెల్లవారు లేచేసరికి పసికందు చప్పుడు చేయకపోవడంతో గుండె లు బాదుకుంది. ఈ విషయం నందిపేట్ పోలీసులకు తెలియడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్
# సాహసోపేత నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి * ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం * అర్హులైన పేదలందరికీ ప్రజా సంక్షేమ పథకాలు* గజ్వేల్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజాపక్షం/గజ్వేల్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాంత రిజర్వేషన్ కల్పిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తూ ఇందు కోసం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం జరిగిన గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ప్రజా సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుండగా, ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. అయితే పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, అంతేకాకుండా గ్రూపులు, వర్గాలు, తగాదాలు పక్కనపెట్టి పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాగా నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరిన్ని ఇండ్లు మంజూరీ చేస్తామని, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, ఆనందం వ్యక్తమవుతున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా కింద రూ 9 వేల కోట్లు రైతుల ఖా ఖుతాలలో జమ చేయగా, ఏకకాలంలో రూ.2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచగా, సిఎం రిలీఫ్ ఫండ్ కింద జిల్లాకు రూ. 900 కోట్లను అందజేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుండగా ఇది సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయమని అన్నారు. మంచి చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ను, సిఎం రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోడిసిసిఅధ్యక్షుడు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ,వైస్ చైర్మన్లు ,ఆయా మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే





**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రెవెన్యూ మండలాధికారి లోకేశ్వరరావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జైనూర్ మండలం జంగం గ్రామానికి చెందిన కోవ దాదారావు తన తండ్రి కౌలుకు ఇచ్చిన భూమిని తిరిగి ఇవ్వమ ంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కో రుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజావాణి కార్యక్రమ ంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలి ంచి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీకృత జి ల్లా కలెక్టరేట్ భ వన సముదాయంలో గ్రీవెన్స్ సెల్ ప్రారంభించామని, ఇతర రోజులలో కూడా గ్రీవెన్స్ సెల్‌లో అ ర్జీలు సమర్పించవచ్చని, నిర్ణీత గడువులో గా ద రఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకు ంటామని ఆయన హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, దరఖాస్తుదారులుపాల్గొన్నారు.

**క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి**

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్, దోత్రే అన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థినిలు హిమబిందు, బిక్కుబాయి ఇటీవల ఎవరెస్టు శిఖరం బేస్ పాయింట్ చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని చాంబర్‌లో ఎవరెస్ట్ ఎక్కిన విద్యార్థినిలను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలసి జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు తమకు ఆసక్తి ఉన్న రంగంలో రాణించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఒ ఆడెపు భాస్కర్, డిఆర్‌డిఓ దత్త రావు, పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** దివ్యాంగుల ఆర్థిక స్వాలంబన పొందడం ద్వారా సాదారణ జీవనం గడపడానికి వ్యవసాయ, అనుబ,ధ పరిశ్రమలు, సేవ, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాధి పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దివ్యాంగులు ఉపాధి పునరావాస పథకం అమలు చేస్తుదని మంచిర్యాల జిల్లా మహిళా పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా 50 వేల రూపాయలు, 202526 ఆర్థిక సంవత్సరమునకు 25 యూనిట్లు ద్వారా 50 వేల రూపాయలతో పాటు బ్యాంకు లింకేజీ లోన్ లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు, మూడు లక్షల రూపాయల రుణాలు మొత్తం 28 యూనిట్లు మంజూరు చేయడం జరిగింధని తెలిపారు. 202526 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ధి పొందడానికి ఆన్‌లైన్‌లో www.tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి 31వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు కనీస దివ్యాంగత్వం 40 శాతం పైన ఉండాలని 21 నుండి 55 సంవత్సరాల వయస్సులోబడి ఉండాలని, ఆదాయ పరిమితి లక్షా50 వేల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో , రెండు లక్షల రూపాయలు పట్టణ ప్రాంతాలలో ఉండాలని, గత ఐదు సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ధి పొందకుండా ఉండాలని తెలిపారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటారని సాంకేతిక పరిపక్వత కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ధరఖాస్తు సమయంలో సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం వయస్సు నిర్ధారణ పత్రం, కుల ధృవీకరణపత్రం, విద్యార్హతలు, పాస్‌పోర్టు సైజు ఫోటో జత పరచవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ట్రాన్స్‌జెండర్ల నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వి విధ రంగాలలో నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్, ఫోటో వీడియోగ్రఫి, బ్యూటీషియన్, జ్యూట్బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్ రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అసక్తి అర్హత గల ట్రాన్స్‌జెండర్లు ఈ నెల 23వ తేదీలోగా w ww .w dsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని మరిన్ని వివరాలకు04024553050నంబర్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.


## మహిళా సాధికారత సాధనే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ప్రతినిధి:**మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్‌బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాదబీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతిపై ఆయా సంఘాల మహిళా సభ్యులు వివరిస్తూ తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే రూరల్ నియోజకవర్గంలోని 5781 మహిళా సంఘాలకు రూ.5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాదబీమా అమలుతో బాధిత కుటుంబానికి 10 లక్షల బీమా పరిహారం వర్తించటంతో పాటు మహిళా సంఘం యథావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, డిఆర్‌డిఓసాయగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతీ దరఖాస్తుకూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :**.జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,మాధురి డిఆర్ఒ పద్మజరాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు సంబందిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని వారి సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ యాంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసిఇఒ జానకి రెడ్డి, డిపిఒ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్‌లో 35 మంది బాల కార్మికులకు విముక్తి



**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న ఆపరేషన్ ముస్కాన్‌లో ఇప్పటివరకు 35 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు మంచిర్యాల డిసిపి భాస్కర్ తెలిపారు. సోమవారం డిసిపి కార్యాలయంలో ఆపరేషన్ ముస్కాన్‌పై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా మంచిర్యాల డివిజన్‌లో 8 మంది, జైపూర్ డివిజన్‌లో 11 మంది, బెల్లంపల్లి డివిజన్‌లో 16 మంది సహా మొత్తం 35 మంది బాల బాలికలను బాల కార్మిక వ్యవస్థ నుండి రక్షించడం జరిగిందన్నారు. రక్షించిన పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. బాలలను పనిలో పెట్టుకున్నందుకు మంచిర్యాలలో ఒక కేసు, బెల్లంపల్లిలో రెండు కేసులు నమోదు చేశామని, ఈ నెల మొత్తం పట్టణాల్లో తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేస్తూ, వాణిజ్య సముదాయాలు, ఇటుక బట్టీలు, హోటళ్ళు, బట్టల షాపులు, మెకానిక్ షాపులలో ఎ వరూ చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవద్దని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా, బాల కార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే ముస్కాన్ సభ్యులకు సమాచారం అందించాలని ప్రజల కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్ ఎసిపిలు రవి ప్రసాద్, వెంకటేశ్వర్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు: కలెక్టర్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ప్రజావాణి ద్వారా వ చ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నా రు.సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వా రా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీ సుకోవాలని సూచించారు.భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని ,దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నా రు.వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నా రు.ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు..సీజనల్ వ్యాధు ల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అ వసరమైన మందులు,పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూ రు చేయడం జరిగిందని,ఎంపిడిఒలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శా ఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని,వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వై ద్యం అందనున్నట్టు కలెక్టర్ వెలడించారు.జిల్లా ఉ ద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మం డలం తాండ్రా జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు,మల్బరీ ఆకుల సాగుకు షెడ్ ని ర్మాణానికి సిల్క్ సమగ్ర2 పథకం కింద రూ.4 .50 లక్షల వ్యయంతో,తొలి విడతగా రూ. 93.775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ,రైతుల వినూత్నంగా ఆలోచించి కొత్త పం టల సాగు చేసి,అధిక లాభాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్‌డిఒ ,వివిధశాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో కార్మికుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం /నస్పూర్:**మంచిర్యాల జి ల్లా నస్పూర్‌కు చెందిన సింగరేణి కా ర్మికుడు తగరం సంతోష్ (37) కారు ప్రమాదంలో మృతి చెందాడు. ఇతని స్నేహితుడు బందిపడుగు మహేశ్వర రెడ్డి అలియాస్ మహేష్ తీవ్రంగా గా యపడాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం ఇద్దరూ పని నిమిత్తం కారులో బయలుదేరి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని, (టిజి 19 1308) నంబరు గల కారును మహేష్ వేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్ల సాయంత్ర 7 గంటల ప్రాంతంలో ఆర్‌కె 5 కాలనీ రైల్వే బ్రిడ్జి సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టాడని అన్నారు. ప్రమాదంలో సంతోష్, మహేష్ ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న వాహనదారులు వెంటనే స్పందించి వారిని కారులోనుంచి బయటకు తీసి, రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతుండగానే సంతోష్ మృతి చెందాడు. మహేష్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. మృతుడు సంతోష్‌కు భార్య రవీణ, పిల్లలు హన్సిత్ (10), త్రిశూల్ (5) ఉన్నారు. భర్తను కోల్పోయిన రవీణ కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై మృతుడి భార్య తగరం రవీణ ఫిర్యాదు మేరకు సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్థానికం
REGIONAL NEWS
కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజామాబాద్

## 16న సిపిఐ జిల్లా మహాసభలు

పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** ఈ నెల 16 వతేదీ బుధవారం హుస్నాబాద్ పట్టణంలో జరుగు భారత కమ్యూనిష్టు పార్టీ జిల్లా మహా సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్ పిలుపు నిచ్చారు. సోమవారం అయన ఒక పత్రిక ప్రటన విడుదల చేస్తు ఈ విధంగా మాట్లాడారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఉదయం 9 గంటలకు ప్రదర్శన ప్రారంభమై కె జి అర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ ఉంటుందని అన్నారు. ఈ మహా సభకు ముఖ్య అతిథిలుగా సిపి ఐ తెలంగాన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేణి శంకర్ హాజరు అవుతారని కావున జిల్లాలోలని పార్టీ మరియు ప్రజాసంఘాలు, నాయకులు మరియు ప్రజాప్రతినిధుల హాజరై ఈ మహా సభకు విజయవంతం చేయాలని మంద పవన్ పిలుపు నిచ్చారు. ఈ మహా సభకు వచ్చె ప్రతి కార్యకర్త విధిగా ఎర్ర దుస్తులు ధరించి పార్టీ నియమావళిని పాటించాలని కొరారు.

## జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో గందరగోళం



**ప్రజాపక్షం/జమ్మికుంట:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గందరగోళం జరగింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన తాళ్లపల్లి కావ్య గర్భిణీ కావడంతో వైద్యపరీక్షల నిమిత్తం జులై 10న ఆసుపత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుని ఇంటికి వెళ్లి వైద్యులు సూచించి హాస్పిటల్‌లో ఇచ్చిన మందులు వేసుకుని శనివారం రాత్రి పడుకున్నారు. తెల్లవారుజామున లేచి చూసేసరికి మొహంపై దద్దుర్లు రావడంతో గమనించిన తన భర్త తాళ్లపెల్లి హరీష్ తన భార్యకు ఏదో అయ్యిందని కంగారుపడి ఆమె వేసుకున్న మందులను గమనించారు. ఆసుపత్రిలో తన బార్యకు ఇచ్చిన మందులు జూన్ 25వరకు చివరి తేదీ ఉండడం చూసిన భర్త హరీష్ దాని వల్లనే తన బార్యకు అస్వస్తకు గురయ్యిందని గుర్తించి ఆసుపత్రికి వచ్చి వైద్య సిబ్బందిని నిలదీశాడు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీకాంత్‌రెడ్డికి ఫోన్ చేసి తన బాధను వ్యక్త పరిచాడు. వెంటనే ఆయన స్పందించి తాళ్లపల్లి హరీష్‌ను పిలిపించి మీడియా ముందు మాట్లాడి ఆ మందులు ఆస్పత్రికి కావని నిరూపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ శ్రీకాంత్‌రెడ్డి విచారణ జరపాల్సిందేనని, తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని బీష్మించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నాడు.

## అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో సందర్శించాలి

ఎంపిడిఒలకు కలెక్టర్ ఆదేశం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లాలో పలు ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులపై ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులతో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో మౌలిక వసతుల కల్పన, కిచెన్ షెడ్, టాయిలెట్, ప్రహరీ గోడ వంటివి పూర్తి చేయాలన్నారు. ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో సందర్శించి ప్రతి పనిని పర్యవేక్షించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ భవనాలు కమ్యూనిటీ హాళ్లలో మరమ్మత్తులు చేపడుతున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, జిల్లా సంక్షేమాధికారి ఈ పనులను పర్యవేక్షిస్తూ త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పెండింగ్ కోర్టు కేసులై దృష్టి సారించి ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం వచ్చిన ధరఖాస్తులను పరిగణలోకి తీసుకుని అర్హులైన లబ్దిదారులు ఉంటే తదుపరి జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులకు విస్తృత అవగాహన కలల్పించాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ప్రైవేట్ అంబులెన్స్‌లను ప్రభుత్వ ఆసుపత్రులకు అతి సమీపంలో నిలుపుతున్నారని, ఈ విదానాన్ని కట్టడి చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ , ఏవో సుధాకర్‌లున్నారు.

**ప్రజావాణికి 339 ధరఖాస్తులు**

ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ధరఖాస్తులు స్వీకరించారు. 339 అర్జీలు రాగా పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజావాణి ధరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సిపిఐ

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్ గార్డెన్ లో జరిగే నాలుగో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు, కార్మికులకు, కర్షకులకు పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణు శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీతారామయ్యలు హాజరవుతారని, ఈ మహాసభను పెద్దపల్లి జిల్లాలోని కార్మిక, కర్షకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, కె.కనకరాజు సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కళ్లెపెల్లి నవీన్ , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మార్కాపూరి సూర్య, పెరక రాయమల్లు, బొంకురి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ఆర్ఎఫ్‌సిఎల్'లో ఏం జరుగుతుంది..?

కార్మికుల సమస్యలు పట్టించుకోని మజ్దూర్ యూనియన్ నాయకులు

కార్మికులకు అండగా ఎఐటియుసి పోరాటం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులు మరియు లోడింగ్/ అన్లోడింగ్ క్యాజువల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం పై మజ్దూర్ సంఘం పేరుతో ఏ యూనియన్ తో సంబంధం లేకుండా పోరాటం చేస్తామని పోరాటాలు నిర్వహిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ ఎఫ్ సి ఎల్ లో కార్మికుల సమస్యలు కుప్పలు తెప్పలుగా పెండింగ్లో ఉంటున్నాయని వారి సమస్యల పరిష్కారం కై మజ్దూర్ యూనియన్ నాయకులు పోరాటాలు నిర్వహిస్తున్న సమస్యలు ఎందుకు పరిష్కారం కావట్లేదు అని కార్మికులు అర్థం చేసుకోవాలని, కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ పోరాటాలు నిర్వహిస్తుందని కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని కడారి సునీల్ కార్మికులకు పిలుపునిచ్చారు.

## ప్రజావాణి ధరఖాస్తులకు అధిక ప్రాధాన్యం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయా ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివజనల్ అధికారి మధుసూధన్, కోరుట్ల , మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్‌రెడ్డి, శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలోని మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. ఉత్తర తెలంగాణ జిల్లా కరీంనగర్ కేంద్రంగా మందు బిళ్లల దందా జోరుగా సాగుతోందన్నారు. నకిలీ మందు బిళ్లల తయారీ ఫార్మసీ కంపెనీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌తో సన్నిహిత సంబందాలు ఉండడం మూలంగానే ఫార్మసీ ఏజెన్సీ నిర్వాహకుల మేంటేన్ చేయడం మూలంగానే సంబంధితన అధికారులు చూసీ చూడనట్ల వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రతిఫలంగా నెలకో సారి ముడుపులు ముట్టాయని, ఇదే అదనుగా భావించిన ఫార్మసీ ఏజెన్సీ నిర్వాహకులు నకిలీ మందు బిళ్లల దందా కొనసాగించారన్నారు. మందు బిళ్లల ఉత్పత్తులలో నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే షెడ్యూల్ హెచ్, హెచ్1 మందు బిళ్లలను అమ్మటానికి వీలు లేదన్నారు. దేశంలో ఫార్మా రంగానికి ఉత్తర తెలంగాణ జిల్లా అయిన కీలక కేంద్రంగా గుర్తింపు కరీంనగర్‌కు ఉందన్నారు. సంబంధిత మందుబిళ్లల తయారీకి ముడిసరుకు రాష్ట్రంలో ఎక్కువ మొత్తంలో ఉండటాన్ని అదునుగా భావించిన ఫార్మసీ కంపెనీలు తెలంగాణ రాష్ట్రంలో కన్నెసారని పేర్కొన్నారు. మందుబిళ్లలు నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణ లోపించడం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే నకిలీ మందుల తయారీ జరుగుతుందన్నారు. ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలను వైద్యానికి దూరం చేస్తుందన్నారు. ఇప్పటికైనా మందు బిళ్లల తయారీపై అధికార యంత్రాంగం పర్యవేక్షణ జరపాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సురేష్, సురేందర్, తదితరులున్నారు.

## యువకుడి ప్రాణం తీసిన చేపల వేట సరదా

**ప్రజాపక్షం/గంగాధర:** చేపల వేట సరదా యువకుడి ప్రాణాలను బలిగొంది. వివరాల్లోకి వెళితే రామడుగు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్(28) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం సమయంలో గంగాధర మండలంలోని కొండన్నపల్లి గ్రామశివారులో ఉన్న వరద కాలువలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి వరద కాలువలో పడగా ఈత రాకపోవడంతో నీటిలో మునిగి చచిపోయాడు. మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టంకు పంపినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. మృతుని సోదరుడు ఇమ్రాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## గంగాధర పోలీస్ స్టేషన్ తనిఖీ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర పోలీస్ స్టేషన్‌ను అడిషనల్ డిసిపి భీమ్ రావు తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వాహనాలు. ప్రమాదానికి గురైన వివరాలు, 5ఎస్ విధానం, స్టేషన్ రికార్డ్స్‌పై ఆరా తీశారు. స్టేషన్‌లోని క్వార్టర్స్ ఉపయోగంలో ఉన్నాయా లేదా?, నీరు, కరెంటు సరఫరా, సిసి టివిల పనితీరు, మొక్కల పెంపకంపై అడిగి తెలుసుకున్నారు. గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ, ఆర్ఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐ మల్లేశం, భగవాన్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంట ఆక్రమణపై చర్యలు...



కలెక్టరేట్ ఎదుట పలువురి ధర్నా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** కమాన్ పూర్ మండలం సర్వే నెంబరు 247 లో గల ఇబ్రహీం కుంట అలియాస్ పోచమ్మ చెరువు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారుల నుండి కాపాడాలని ఎస్సీలు వివిధ సంఘాల నాయకులతో కలిసి సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇనగంటి భాస్కర్ రావు కుంట భూమిని ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. మంథని రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు ఆరోపించారు. ఆకర్మణలపై తక్షణమే విచారణ జరిపించి ఆక్రమణకు గురైన కుంట భూమిని కాపాడాలని కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు కొమురయ్య, కనకయ్య, సంపత్, ఎమ్మార్పీఎస్ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు కుక్క రవి, జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, వివిధ సంఘాల నాయకులు సీపెల్లి రవీందర్, చిప్పకుర్తి చంద్రయ్య, ఆర్ల సందీప్, కట్కూరి సందీప్, ఆర్ల శ్రీనివాస్, ఈదునూరి ఎల్లయ్య, లింగయ్య, ఈదునూరి సంపత్, యాదగిరి, రమేష్, పాల్గొన్నారు.

## గాయపడిన యువకుడిని పరామర్శించిన ఎంపి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని అడవి సోమన్పల్లి గ్రామంలో పది రోజుల క్రితం జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాగే శ్రీనివాస్ ను సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఇసుక లారీలు ఇష్టం వచ్చినట్లు రోడ్డుపై పార్కింగ్ చేయడం, డ్రైవర్ల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా అతివేగంగా నడుపుతున్న లారీల వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి:** గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షి నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్‌లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాళిందిని, రాజేశ్వర్ రావు, నరేందర్, బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ కార్యాలయం లేకపోవడం వలన క్షేత్రస్థాయిలో గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ ఎల్లంతో కలిసి సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హైమావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఏర్పడి ఎనమిది గడిచినా నేటి వరకు జిల్లా కేంద్రంలో గిరిజన సంక్షేమ కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదని ఆవేధన చెందారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రతి గ్రామంలో ఎరుకల సమాజం ఉన్నప్పటికీ రాజకీయంగా ఎలాంటి అవకాశాలు అందడంలేదని వారిని గుర్తించాలని కోరినట్లు తెలిపారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓ కు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11,;ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి కి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** ఆలయాలకు వచ్చే భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ దేవదాయశాఖ అధికారులకు సూచించారు. సోమవారం దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పటోళ్ల విజయలక్ష్మితో పాటు కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం., నాచారం లక్ష్మి నర్సింహస్వామి ఆలయ అర్చకులు అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసి ప్రసాదాన్ని అందచేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మాట్లాడుతూ దేవాలయాల్లో కావాల్సిన అవసరాలను సమకూర్చుకోవాలన్నారు. భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈకార్యక్రమంలో కొమురవెల్లి ఆలయం ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున చార్యులు, మల్లయ్య స్వామి, అర్చకులు మనోహర్‌బసవేశ్వర్, నాచారం లక్ష్మి నర్సింహస్వామి ఆలయం అర్చకులు తిగుళ్ల గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రబృందానికి అధికారులు అందుబాటులో ఉండాలి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్రబృందానికి అందుబాటులో వివరాలను క్షేత్ర స్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులకు సూచించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జోసెఫ్, వినోద్ నేతృత్వంలో జిల్లాకు వచ్చిన బృందం సభ్యులు సోమవారం సమీకృత కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ హైమావతితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రగ్రామీణాభివృద్ది శాఖ పంపించిన బృందం నేటి నుండి ఈనెల 24వ తేదీవరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట, కొముర‌వెల్లి మండలాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎంఎస్ఆర్ఈజిఎస్ పించన్లు, వాటర్‌షెడ్, గ్రామీణ సడక్ యోజన, సిఎం ఆవాస్ యోజన, గ్రామపంచాయతీలు, ఆర్సీటి తదితర 12 రకాల ఫథకాల అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించి లబ్దిదారులకు మాట్లాడి కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖకు అందచేస్తారన్నారు. అయా మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎపిఎంలు, సంబధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి జిల్లాలో అమలవుతున్న సంబధిత పథకాలను క్షేత్ర స్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు. ఈసమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్. డిఆర్‌డిఓ జయదేవ్, హౌజింగ్ పిడి హరిబాబు, పంచాయత్‌రాజ్ ఈఈ చిరంజీవి, డిపిఓ అధికారులు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లీల

సావిత్రికి కూడా సాధ్యం కాని రికార్డ్ సరోజా దేవి సొంతం...



## అలనాటి అందాల తార బి.సరోజాదేవి ఇక లేరు

తెలుగు చిత్రసీమను వరుసగా విషాద ఛాయలు అలుముకుంటు న్నాయి. విలక్షణ నటుడు కోట శ్రీనివాస రావు మరణించి ఇరవై నాలుగు గంటలు గడవక ముందే అలనాటి సీని యర్ నటి బి.సరోజాదేవి కన్నుమూశారు. 87 ఏళ్ల వయ స్సులో వయోభారంతో బాధపడుతూ బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1938 జనవరి 7, బెంగళూరులో జన్మించిన సరోజా దేవి తొలి సారి కన్నడ భాషలో మహాకవి కాళిదాస అనే చిత్రం చేసింది. ఈ చిత్రానికి జాతీయ అవార్డ్ కూడా అందుకుంది. సుమారు మూడు దశాబ్దాల పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో 200కుపైగా చిత్రాల్లో నటించిన సరోజా దేవి నటించారు. భారత ప్రభుత్వం 1969లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్, 2008లో లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ పురస్కారాలతో సత్క రించింది. బెంగళూరులోనే పుట్టి అక్కడే స్థిరపడిన సరోజాదేవి 13 ఏళ్ల వయస్సులోనే రంగుల ప్రపంచంలో తెరంగ్రేటం చేశారు. 1955లో 'మహాకవి కాళిదాస' చిత్రంతో కన్నడ చిత్ర సీమకు పరిచయమైన సరోజాదేవి ఈ చిత్రానికి జాతీయ అవార్డు అందుకున్నారు. తెలు గులో 'పెళ్లిసందడి' చిత్రంతో తొలి అవకాశాన్ని అందుకున్నప్పటికీ ఈ చిత్రం కంటే ముందే 'పాండు రంగ మహత్యం', 'భూకైలాస్' విడుదల కావడం సరోజాదేవికి మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్, బాలీవుడ్‌లో దిలీప్ కుమార్‌తో అనేక చిత్రాల్లో నటించారు సరోజాదేవి. నటించారు. తెలు గులో సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, శ్రీకృష్ణార్జున యుద్ధం, దాగుడు మూతలు, ఆత్మబలం, శకుంతల, దానవీర శూర కర్ణ, అల్లుడు దిద్దిన కాపురం వంటి చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు అభి మానాన్ని చూరగొన్నారు. 29 ఏళ్లపాటు వరుసగా 161 చిత్రాల్లో లీడ్ రోల్‌లో నటించిన ఏకైక నటిగా సరో జాదేవి చరిత్ర సృష్టించారు. తమిళంలో సరోజాదేవి నటించిన 'ఇరంబుతిరై' చిత్రాన్ని హిందీలో 'పైగా' పేరుతో రీమేక్ చేశారు. అప్పుడే సరోజాదేవికి దిలీప్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. తర్వాత అనేక హిందీ చిత్రాల్లో కూడా నటించే అవకాశం ఆమెకు దొరికింది. ఎల్వీ ప్రసాద్ తీసిన 'ససురాల్' చిత్రం సరోజాదేవికి ఉత్తరాదిన మరింత పేరు తీసుకొచ్చింది. అక్కడి వారంతా సరోజాదేవిని మద్రాకా సుందర్ తారా అని అభివర్ణించేవారు. కథానాయికగా మంచి స్థాయిలో ఉండగానే బెంగళూరుకు చెందిన ఇంజనీర్ శ్రీహర్షను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు భువనేశ్వరి, ఇందిర, కుమారుడు గౌతం రామచంద్ర ఉన్నారు. 1986లో భర్త మరణం తర్వాత అంతకు ముందు అంగీకరించిన చిత్రాలను పూర్తి చేసిన సరోజాదేవి ఆ తర్వాత సిని మాల సంఖ్యను తగ్గించారు. బెంగళూరులోని తమ వ్యాపార వ్యవహారాలు, సేవ కార్యక్రమాలు చేస్తూ సేద తీరేవారు. తల్లి పేరుతో వైద్య శిబిరాలు నిర్వ హించి పేదలకు ఉచిత వైద్యాన్ని అందించేవారు. కన్నడ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా కూడా సరోజాదేవి సేవలందించారు.



## అగ్రహారంలో అంబేద్కర్ టైటిల్ సాంగ్ ఆవిష్కరణ




భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం 'అగ్రహా రంలో అంబేద్కర్'. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ లక్ష్మ నోజీ ఫిలమ్స్ పతా కంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శక త్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. 'అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయ డమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం టైటిల్ సాంగ్ రిలీజ్ చేసిన మందా కృష్ణకి ధన్యవాదాలు అని దర్శకుడు క్రిష్ణ చైతన్య చెప్పారు. చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడు దల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కుల మత ప్రాంత వర్గ వైషమ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ కు గొప్ప నివాళిగా ఈ సినిమాను రూపొం దించామని తెలి పారు.

## దీపావళికి 'కె-ర్యాంప్'




సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కే–ర్యాంప్'. ఈ సినిమాను మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న విడుదల చేయడా నికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు.

## మహావతార్ నరసింహ విడుదల




హోంబలే ఫిలమ్స్ సమర్పణలో క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మిం చిన విజువల్ వండర్ 'మ హావతార్ నరసింహ' సినిమాను గీత ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సంస్థ విడుదల చేయనుంది. ఈనెల 25వ తేదీన తెలం గాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గీత్ ఆర్ట్స్ డిస్ట్రి బ్యూషన్ ద్వారా థియేటర్ల లోకి విడుదల అవుతున్ది గీత ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ తెలిపారు. యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథను జీవం పోస్తుంది. ఇది అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బేస్డ్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ ప్రయత్నించని సినిమాటిక్ స్కేల్‌తో అలరించబోతోంది. మహావతార్ నర్సిం హకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. మహావతార్ నరసింహ చిత్రం త్రిడీలో ఐదు భారతీయ భాషలలో 2025 జూలై 25న విడుదలవుతోంది

## 'హరి హర వీరమల్లు'కు యు/ఎ సర్టిఫికెట్

### 20న వైజాగ్‌లో ప్రీ రిలీజ్ వేడుక




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరి హర వీరమల్లు: పార్ట్ 1 సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు యు/ఎ సర్టిఫికెట్ లభించింది. 20న విశాఖపట్నంలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేప థ్యంలో తెరకెక్కిన చిత్రానికి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. నిరం కుశత్వానికి వ్యతిరేకంగా.. న్యాయం, ధర్మం కోసం పోరాడిన వీరుడి ప్రయా ణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా కనిపించ నున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, నర్గీస్ ఫఖ్రీ, నోరా ఫతేహి వంటి తారాగణం నటించింది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం సమకూర్చారు. 'హరి హర వీరమల్లు'పై అంచనాలను మరింత పెంచుతూ.. వైజాగ్‌లో ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారని భావిస్తున్నారు. 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నా హాలు చేస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళ భాషలలో విడుదలవుతున్న 'హరి హర వీర మల్లు' సినిమా అమెరికాలోలో ఇప్పటికే ఈ చిత్రం అడ్వాన్స్ సేల్స్‌కి అద్భుతమైన స్పందన లభి స్తోంది.

## 'పోలీస్ వారి హెచ్చరిక' తొలి టికెట్ లాంచ్




తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్ పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్‌గా పని చేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రా నికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రా నికి ఎడిటింగ్ వర్క్ చేశారు. సోమవారం ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నటుడు సన్నీ అఖిల్ మాట్లాడుతూ... 'నాకు చిన్నప్పటి నుండి సినిమాలపైన ఉన్న ఆసక్తితో ఈ సినిమాలో మంచి పాత్రను పోషించాను. చిన్న వయసులోనే సినిమాను దగ్గర నుండి చూస్తూ ప్రతి విష యంలో దగ్గర ఉంది చూసుకోవడం వల్ల ఎంతో జ్ఞానం లభిం చింది. దానిని నేను అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.

## 18న 'సంత్ తుకారాం' విడుదల




లాహిరి లాహిరి లాహిరిలో సినిమాతో తెలుగు తెరకు హీరోగా పరిచయమైన ఆదిత్య ఓం ఇప్పుడు దర్శకుడిగా కూడా మారిపోయారు. ఆదిత్య ఓం స్వీయ దర్శక త్వంలో 'సంత్ తుకారాం' జీవిత కథ ఆధారంగా సినిమా రూపొందించారు. ఈ దేశంలో సంత్ తుకారాం ఒక ఆధ్యాత్మిక విప్లవాన్ని సృష్టించారు. ముఖ్యంగా మహారాష్ట్రలో ఆయనను చాలా ప్రము ఖంగా పూజిస్తారు. ఆయన సిద్ధాంతాలను ప్రజలు ఆచరిస్తారు. ఇదే కథను తీసుకుని ఆదిత్య ఓం సినిమాగా తెరకెక్కించారు. సంత్ తుకారాం పాత్రను ఆదిత్య ఓం పోషించారు. షూటింగ్‌తో పాటు అన్ని పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఈనెల 18న థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి గౌతమ్ నిర్మాతగా వ్యవహరించారు.

## 'జూనియర్' ప్రీ రిలీజ్



ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి 'జూనియర్' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రాధా కృష్ణ ఈ జూనియర్ సరసన హీరోయిన్‌గా శ్రీలీల హీరో యిన్ నటిస్తోంది. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్ర పాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ బెంగళూ రులో ఘనంగా జరిగింది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ జూనియర్ టీజర్, ట్రైలర్,పాటలు చూశాను. కిరీటి చాలా అద్భుతంగా డాన్స్ చేశాడు. తన పెర్ఫార్మన్స్ చాలా బాగుంది. కిరిటి రూపంలో మరో ప్రామిసింగ్ స్టార్ ఇండస్ట్రీకి వస్తున్నాడు. తను డాన్స్‌లో సూపర్ సీని యర్ అనిపి స్తున్నారు. అలాగే శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్. వారి కెమిస్ట్రీ చాలా బాగుంది. జెనీలియా గుడ్ హ్యూమన్ బీయింగ్. తను ఈ సినిమాలో చాలా చక్కని పాత్ర పోషించారు. రవిచంద్రన్ అన్నతో నాకు ఎప్పటినుంచో స్నేహం ఉంది. ఆయన ఈ సిని మాలో అద్భుతమైన క్యారెక్టర్ చేస్తున్నారు. జూలై 18న రిలీజ్ అవుతున్న సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరు కుంటున్నాను అన్నారు.




## కమ్యూనిస్టు లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమని ప్రశ్నించారు. అసలు దొంగలు మోడీ నుండి ముఖ్యమంత్రి వరకు ఉన్నారని దోపిడీ చేసిన వారిని చంపుతున్నారని చట్టాలు ఉన్నాయి కదా అని సూటిగా ప్రశ్నించారు. ఒక కమ్యూనిస్టు చనిపోతే 100 మంది కమ్యూనిస్టులు పుడతారని కమ్యూనిస్టు లకు మరణం లేదని దోపిడి ఉన్నంతవరకు మానవ సమాజం ఉన్నంత వరకు కమ్యూనిజం ఉంటుందని అన్నారు. ఎప్పటి కైనా సమన్యాయం రావాలని, కాలం కలిసి వస్తే ఎప్పటి కైనా సమ సమాజం వస్తుందని, ప్రశ్నించే వారికి కష్టాలు రావచ్చు కానీ అంతిమంగా గెలిచేది కమ్యూనిస్టులేనని దీమా వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న అనేక సమస్యలు పరి ష్కారం కావాలంటే పోరాటాల ద్వారానే సాధ్యమవుతుం దని అన్నారు. జిల్లాలో అనేక సింగరేణి కార్మికుల సమ స్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న గుడిసె వాసులకు పట్టా లి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరా రు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రాష్ట్ర సహాయ కార్య దర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో సిపిఐ పార్టీ అనేక సమ స్యలపై పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాల, బొగ్గు ఆధారిత పరిశ్రమలు రావాలన్నారు. కాళేశ్వరం నీళ్లు గత ప్రభుత్వాలు తరలించుకు వెళ్లారని వాటిపై ఉద్యమిం చామన్నారు. భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధికి మహాస భలో అనేక తీర్మానాలు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో జిల్లా అభివృద్ధికి ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, పైళ్ళ శాంతి కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు క్యాథ రాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామ్ చందర్, మామిడాల సమ్మిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, నేరెళ్ల జోసెఫ్, కుడుదుల వెంకటేష్, పెంట రవి సుమారు 1000 మంది పాల్గొన్నారు.

### సిపిఐ జిల్లా కార్యదర్శిగా కొరిమి రాజ్ కుమార్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన జిల్లా కమిటీని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో జరిగిన మహాస భలు నిర్వహించారు. ఈ సభ లకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివా సరావు ముఖ్యఅతిథిగా హాజరైన మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కొరిమి రాజ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలుగా గురుజ పెల్లి సుధాకర్ రెడ్డి, పైళ్ల శాంతి కుమారులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. 29 మంది కౌన్సిల్ మెంబర్స్, 11మంది జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తిరిగి కొరిమి రాజ్ కుమార్ 5వ సారి జిల్లా కార్యద ర్శిగా ఎన్నిక కావడం జరిగింది.

## ఘర్షణలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాణిజ్యచర్యలను తొలగించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పదే పదే ఉద్ఘాటించారు. నిర్మాణాత్మకమైన, స్థిరమైన సంబం ధాలు రెండు దేశాలకే కాకుండా యావత్ ప్రపంచానికీ ప్రయో జనం కలిగిస్తాయన్నారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజ నాలు, సునితత్వాల ప్రాతిపదికపై సంబంధాలను ఈ విధంగా మనం ముందుకు తీసుకువెళ్ళగలుగుతామన్నారు. మంగళవా రం తియాన్‌జిన్‌లో ప్రారంభం కానున్న ఎస్‌సిఓ (షాంఘై సహ కార సంస్థ) సభ్యదేశాల విదేశాంగ మంత్రుల మండలి సమావే శంలో పాల్గొనేందుకు ఒకరోజు ముందుగానే జైశంకర్ బీజిం గ్‌కు చేరుకున్నారు. రెండుదేశాల పర్యటనలో భాగంగా సింగ పూర్ పర్యటన పూర్తిచేసుకుని బీజింగ్ వెళ్ళి చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో సమావేశమయ్యారు. రెండు దేశాలూ దూరదృష్టితో ఆలోచించి అందుకు అనుకూలంగా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని జైశంకర్ ఆయనకు చెప్పారు. '2024 అక్టోబరులో మన నాయ కులు కజన్‌లో సమావేశమైన తర్వాత రెండు దేశాలమధ్యా సంబంధాలు క్రమ క్రమంగా సానుకూల మార్గంలో ముందు కు వెళుతున్నాయి. ఈ సానుకూల మార్గాన్ని బాధ్యతాయు తంగా మనం మరింత ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు. గత ఏడాది అక్టోబరు 23వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఇద్దరూ కజన్‌లో జరిపిన సమావేశాన్ని ఈ సందర్భంగా జైశం కర్ గుర్తుచేశారు. గాల్వాన్ లోయలో రెండు దేశాల సైనికుల మధ్య హింసాత్మకమైన ఘర్షణలు జరిగిన తర్వాత ఆ పరిస్థి తిని చక్కదిద్దేందుకు, సాధారణ ద్వైపాక్షిక సంబంధాలను నెల కొల్పేందుకు అన్ని స్థాయిలలోనూ సంప్రదింపుల యంత్రాంగా లను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆనాడు నాయకులు ఇద్దరూ అంగీకరించారని గుర్తుచేశారు. 'గడచిన తొమ్మిది నెల లుగా రెండు దేశాలు ద్వైపాక్షిక సంబంధాలను సాధారణీకరిం చుకోవడంలో మంచి ప్రగతి సాధించాయి, సరిహద్దుల వెంబడి జరిగిన ఘర్షణ పరిష్కరించుకున్న ఫలితంగా ఈ పురోగతి సాధించగలిగాం, శాంతి–సుస్థిరతలను కొనసాగించేందుకు మనకున్న సామర్థ్యఫలితంగా ఈ పురోగతి సాధించాం'' అని చెప్పారు. ఇక సరిహద్దులలో వివిధ పాయింట్ల వద్ద సైన్యాలను వెనక్కు మళ్ళించడంతోపాటు సంబంధిత సమస్యలు కూడా అనివార్యంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇరు గుపొరుగున ఉన్న అతిపెద్ద ఆర్థికవ్యవస్థలున్న దేశాలుగా భార త్–చైనా సంబంధాల్లో అనేక కోణాలు ఉన్నాయన్నారు. ''రెం డు దేశాల్లో పర్యటనల ద్వారా పరస్పర ప్రజా సంబంధాల పున రుద్ధరణ వల్ల ఖచ్చితంగా చైనా–భారత్‌లకు ప్రయోజనం చేకూ రుతుంది. నిర్బంధాలతో కూడిన వాణిజ్య చర్యలను, ఆటంకా లను తొలగించేందుకు అనివార్యంగా ఇలాంటి చర్యలు తీసుకో వాలి, ఈ విషయాలకు సంబంధించిన వివరాలను తదుపరి చర్చల్లో మనం చర్చించగలమని ఆశిస్తున్నాను'' అని వాంగ్ యీకి జైశంకర్ చెప్పారు.

### దాపరికం లేకుండా మాట్లాడుకోవడమే ముఖ్యం

భారత విదేశాంగమంత్రి జైశంకర్ చైనా పర్యటనలో సోమవా రంనాడు ఆ దేశ ఉపాధ్యక్షుడు హాన్ ఝెంగ్‌ను సమావేశమ య్యారు. రెండు దేశాలమధ్యా సంబంధాల సాధారణీకరణ పరస్పర ప్రయోజనాలకు దారితీసే ఫలితాలను ఇవ్వగలవన్న సందేశాన్ని తెలియజేశారు. ప్రస్తుతం సంక్లిష్టంగా ఉన్న ప్రపం చ పరిస్థితుల నేపథ్యంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన భారత్–చై నాలు ఎలాంటి దాపరికాలూ లేకుండా మాట్లాడుకోవాలని, అదే చాలా ముఖ్యమైన విషయమని, ఈ పర్యటనలో తాను అదే కోరుకుంటున్నాననీ జైశంకర్ అన్నారు. భారత్–చైనా దేశాలమధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 సంవత్సరాలు పూర్తవుతాయన్న విషయాన్ని కూడా ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల తర్వాత తిరిగి కైలాస మానస సరోవర్ యాత్ర పునఃప్రారంభం కావడంపట్ల హర్షం ప్రకటించారు. ఈ యాత్ర పునఃప్రారంభం కావడంతో భారత్‌లో విస్తారంగా ప్రశంసలు కురిశాయన్నారు. సింగపూర్ నుండి బీజింగ్ చేరుకున్న వెంటనే ఆయన చైనా ఉపాధ్యక్షుడితో సమావేశమయ్యారు. 2020లో చైనాతో ఘర్ష ణ తర్వాత ఆ దేశంలో జైశంకర్ పర్యటించడం ఇదే మొదటి సారి. కొద్ది నెలల కాలంలోనే రెండు దేశాలు పరిస్థితులను చక్క దిద్దుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నాయని, ప్రగతి సాధిం చాయని చెప్పారు. సోషల్ మీడియాలో ఆయన పోస్టింగ్ పెడు తూ ఎస్ సి ఓ అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు చైనాకు భారత్ మద్దతు ఇస్తుందని ఆ దేశ ఉపాధ్యక్షుడు హాన్‌కు తెలియజేసి నట్లు పేర్కొన్నారు. ఎస్ సి ఓ అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న చైనా ఆ హోదాలోనే ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది.

## విలువ తెలుసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియాపై ఈ విభజన ధోరణిని అరికట్టాలి' అని జడ్జి అన్నారు. అంటే దాని అర్థం సెన్సార్‌షిప్ కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. 'పౌరుల మధ్య సోదరభావం ఉండాలి' అని బెంచ్ చెప్పింది.వాక్ స్వేచ్ఛ, పౌరుల వ్యక్తీకరణపై మార్గద ర్శకాలను రూపొందించడాన్ని పరిశీలించింది. రాజ్యాంగంలోని 19(2) ఆర్టికల్ కింద వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛపై ఉన్న సహేతుకమైన పరిమితులను ధర్మాసనం నొక్కిచె ప్పింది. వాటిని సరిగ్గానే ఉంచారని చెప్పింది. ఈ లోపు తదుపరి విచారణ వరకూ వజహత్ ఖాన్ అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణను పొడిగిస్తూ, పౌరుల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన వ్యక్తీకరణకు సంబంధించిన స్వీయనియంత్రణ అనే పెద్ద సమస్యను పరిష్కరిచం డంలో సహాయపడాలని న్యాయవాదికి సూచించింది. వజహత్‌ఖాన్‌ను జూన్ 9న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. తాను చేసిన పాత ట్వీట్‌లకు సంబంధించి అసోం సహా పశ్చిమబెం గాల్, మహారాష్ట్ర, హర్యానా తదితర రాష్ట్రాలలో తనపై ఎఫ్ఐఆర్‌లు, ఫిర్యాదులు నమోదు కావ డాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పనోలీపై తాను దాఖలు చేసిన ఫిర్యాదుకు ప్రతీకారంగా అనేక రాష్ట్రాలలో తనపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, ఆ తర్వాత పనోలీని బెయిల్‌పై విడుదల చేశారని ఆయన వాదించారు.'నేను వాటి అన్నింటినీ తొలంగించి క్షమాప ణలు కోరుతున్నాను'అని అతని న్యాయవాది చెప్పారు. పిటిషనర్ ప్రకారం..మొదటి ఎఫ్ఐఆర్ జూన్ 2నాటిదని పిటిషనర్ వజహత్‌ఖాన్ తరుపు న్యాయవాది వాదించారు.

## ఆగస్టులో అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులను రోడ్లు,భవనాల శాఖ అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో కలిసి గుత్తా సుఖేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం గుత్తా సుఖేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, సిఎం కార్యదర్శి కె ఎస్ శ్రీనివాస రాజు, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహ చార్యులు, ఇఎన్‌సి రాజేశ్వర్ రావు, తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు నెలలో శాసన సభ, శాసన మండలి సమావేశాలు నిర్వహించే అవ కాశం ఉందని, అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలో శాసనమండలి సమావే శాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారని అన్నారు. ఆగస్టు నెలలో శాసన మండలి సమావేశాలు పాత భవనంలోనే నిర్వహించాలని, ఇందులో ఎటువంటి జాప్యం చేయకుండా, పనులను వేగ వంతం చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.

## మహిళా డాక్టర్ ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇంట్లో భార్యకు తెలియడంతో తరుచూ గొడవలు జరుగుతు న్నాయి. అమ్మాయి ప్రేమలో మునిగిపోయిన యువ డాక్టర్ పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం..ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం బార్య డాక్టర్ ప్రత్యూష తో గొడవ జరిగినట్లు దీంతో హాసన్ పర్తిలో వారు నివాసం ఉంటున్న ఇంట్లోనే ప్రత్యూష ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీనిపై ఆమె కుటుంబ సభ్యులు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ కు చెందిన మృతురాలి తల్లి తంజావూరు పద్మావతి మాట్లాడుతూ అల్లాడి సృజన్ కార్డియాలజిస్ట్ గా మెడికవర్ హాస్పిటల్‌లో పని చేస్తు న్నాడని,ఏడెనిమిది నెలల క్రితం రీల్స్ చేసే అమ్మాయి పరిచయం అయిన తరువాత తన కూతురును నిత్యం కొడుతున్నాడని తెలి పింది. ఆయన తండ్రి అల్లాడి మధుసూదన్, తల్లి అల్లాడి పుణ్యవతికి చెప్పినా వారు పట్టించుకోలేదని, వారితో పాటు రీల్స్ చేసే అమ్మాయి బానోతు శృతి లపై కేసు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కాగా మృతురాలు డాక్టర్ ప్రత్యూష డెంటిస్ట్ గా ఎన్ఎస్ఆర్ హాస్పి టల్లో పనిచేస్తూ ఉండగా 2017 సంవత్సరంలో అల్లాడి సుజన్ కార్డి యాలజిస్ట్ తో వివాహం అయిందని, పెళ్లి సమయంలో 30 తులాల బంగారం, ఒక కారు, 30 లక్షల రూపాయల నగదు కానుకలుగా ఇచ్చి పెళ్లి చేయగా వారికి ఇద్దరు పాపలు ఒక పాప పేరు జానుషా సృజన్, 07 సంవత్సరాలు, చిన్న పాప పేరు జెస్వికాస్ సృజన్, 07 నెలలు, ఇద్దరు పాపలు జన్మించారని, గత 8,9 నెలల నుండి డాక్టర్ సృజన్ సోషల్ మీడియా ద్వారా పరిచయమైన బానోత్ శృతి తో చనువుగా ఉంటూ ఇల్లీగల్ అఫైర్ పెట్టుకొని తన కూతురును శారీ రకంగా మానసికంగా వేధించినాడని, ఇల్లీగల్ అఫైర్ గురించి డాక్టర్ ప్రత్యూష అడిగినప్పుడల్లా కొట్టడం హింసించడం చేయడం జరిగిందని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com